BALA NEETHI.

A PROSE WORK ON MORALS

BY

Chivikula Appiah Sastry

SECUNDERABAD

OFFICE OF THE REGISTRAR OF BOOKS
27 APR 1914
MADRAS.

24
1914

1000 Copies.

Printed at the Soudamini Press,
TANUKU.

1914

All Rights Reserved.

Price { H. S. 0-9-6.
{ B. G. 0-8-0.

శ్రీ

బాలనీతి.

ఇది

చిప్రకుల అప్పయ్యశాస్త్రి

రచింపఁబడినది.

(మొదటికూర్పు 1000 ప్రతులు)

తణుకు

సౌదామినీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1914

కాపీరైటురిజిష్టర్డ్.

పోస్టేజీ కాక వెల. { కంపెని ౦-౮-౦ / హాలి ౦-౯-౪ }

శ్రీశారదాంబాయైనమః.

ఉపోద్ఘాతము.

కోవిదులారా!

ప్రస్తుతకాలమున వచనగ్రంథ నికరము కించిజ్జ్ఞుల కెక్కువ యుపయోగకారియని ప్రాజ్ఞులు పలుకుచున్నారు కదా. తత్కారణముననె హైదరాబాదు గవర్నమెంటు హైస్కూలుసహాయాంధ్రోపాధ్యాయులగు మ॥ య॥ నరసింహశాస్త్రిగారు విద్యార్థులకు నీతియుతములగు పూర్వకథలను దృష్టాంతీకరించుచు భాషాభివృద్ధిఁ గలుగఁ జేసెడి చిన్నకబ్బముకదానిని రచించుడని నాకుఁ బ్రోత్సాహముఁ జేసిరి. దాని నేనంగీకరించి భారత భాగవత రామాయణాదులనుండి కథలను గైకొని సంగ్రహముగా వ్రాయుచుఁ బ్రస్తుతమున ముప్పదివిషయములను వ్రాసితిని. కాన విచక్షణులగు మీరీగ్రంథమును దయతోఁ బరిశీలించి విద్యార్థులకు, మఱియు సామాన్యుల కుపయోగ పడునట్లుఁ జేయవలయునని ప్రార్థించెద.

నేను ముద్రాక్షరశాలకు మిక్కిలి దూరగుఁడనగుటచేత దీనిని ముద్రించుటయందుఁ జాలతప్పులు దొరలినవి. వానిలో ముఖ్యములైనతప్పులను దిద్ది యింకొకచో ముద్రించి యున్నాను. ఇంకను రేఫశకటరేఫస్థాను స్వరాదివ్యత్యయము

లు మెండుగాఁ గలవు. వానినన్నిటిని దిద్దుకొనవలసిన భారము మీయందె యుంచితిని. ఇందుమన సంస్కృతాంధ్రారోగ్యవిషయముల గుఱించి వ్రాయుచుఁ గవికోలాదులఁ దెలియఁ బఱచియున్నారు. అవియె సిద్ధాంతములని వ్రాయలేదు. నాకీగ్రంథమును రచింపుఁడని ప్రోత్సహించిన వారికి, నాకబ్బమునకుఁ దోడ్పడిన పూర్వాధునిక గ్రంథకర్తలకు, సచ్ఛ్రేయోభిలాషులగు మిత్త్రవరులకుఁ గృతజ్ఞతాపూర్వక వందనము లాచరించుచు నాయుపోద్ఘాతమును ముగించుచున్నాను.

క॥ తప్పుల నొప్పుల నెఱుఁగక
యెప్పగిడినొ చెప్పినాడ నిందలితప్పుల్ ।
దప్పక మన్నించుచు మీ
రొప్పులె గ్రహియించవిూకు నొరిగల్ జేతుఁ॥

8—1—1911
సికిందరాబాదు

బుధజన విధేయుఁడు
చివుకుల అప్పయ్యశాస్త్రి.

శ్రీ

విషయసూచిక.

విషయసంఖ్య.		పుటసంఖ్య.
1	భగవద్భక్తి	1
2	మాతృభక్తి	5
3	పితృభక్తి	9
4	గురుభక్తి	13
5	రాజభక్తి	17
6	విద్య	23
7	సత్యము	29
8	శాంతము	35
9	వినయము	38
10	సహవాసము	43
11	భూతదయ	49
12	ధైర్యము	56
13	పరోపకారము	60
14	కృతజ్ఞత	66
15	దానము.	70
16	ముఖస్తుతి	77
17	అసూయ	82
18	ఆశ	88
19	అహంకారము	92
20	కోపము	97
21	విమర్శనము	102
22	వివేకము	106
23	ధనము	111
24	ఐకమత్యము	116
25	శ్రద్ధ	119
26	దుర్జనులు వారి గుణములు.	122
27	సత్ప్రవర్తనము	129
28	ఆరోగ్యము	135
29	సంస్కృతభాష	139
30	ఆంధ్రభాష	140

—:o:—

తప్పొప్పుల పట్టి

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
1	1	భగద్భ	భగవద్భ
3	18	విధవివిధ	వివిధవిధ
11	19	రాజ	రాజ్య
17	10	ఎత్రి	ప్రతి
19	22	బితా	బ్రితా
30	21	చుంటి	చుండి
34	8	నంత్యా	సత్యాం
36	4	యేమియు	మేమియు
38	5	తాను	దాము
38	5	లును	లను
58	18	తెల	తెలి
58	19	సురలు	సురులు
59	15	రో్యము	రోగ్యము
63	8	ఏకశిలానగరము	ఏకచక్రపురము
64	16	పాటి	పాడి
64	18	మాటుని	మాటు
77	1	కపు	వపు
78	6	లైవ	లైన

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
90	1	ఆమూ	అమూ
91	4	వాత్తో	వానితో
96	17	బరసు	బరశు
99	7	తారతా	తారత
101	15	శాధిం	బాధిం
112	22	ఇవియు	దీనిని విడువవలెను
113	6	యంత్రి	యంతి
123	1	బ్రితిజ్ఞలు	బ్రతిజ్ఞల
123	11	జిక్కించుటకై	జిక్కించుకొనుటకై
128	5	గర్హ్వా	గర్హ్వాంశ్య
135	19	మంబోస	మంబోసరించు
137	16	త్రమిడి	త్రమమిది
139	15	రో్భి	భ్రో
146	22	మూలము	మూలము
154	10	హుళక్కి	హాళక్కి
158	16	(పణీత	ప్రణీత

మరియు 6 పుట 13 వ పంక్తిలో "మొదలు" అయిన తరువాత వానిని తొలగించవలెను. తొలగించిన అనుదానిని చేర్చుకొనవలెను. 8వ పుట 6వ పంక్తిలోనుండు "సంభవించుటయు" అను పదమైనతరువాత "గలిగినవి. ఇవియు" అను దానిని చేర్చుకొనవలెను.

ముఖ్యములగు తప్పులుమాత్రము దిద్దబడినవి. కావున పాఠకులు మిగిలిన తప్పుల సవరించుకొనుచు జదువ ప్రార్థితులు.

శ్రీ

ఇచట నీగ్రంథప్రాశస్త్యమునుగురించి యొకరి యభిప్రాయము మాత్రము ముద్రింపించుచున్నాను.

కింకవి ఘటాపంచాననేత్యాద్య బిరుదాంచితులును, ఆధునికాంధ్రలోకైకవిద్వత్కవీశ్వరులును, సద్విమర్శకులును, నిరుపమానశతావధాన చతురులునగు బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిల వారీక్రిందవిధమున మచిలీపట్టణమునుండి వ్రాయుచున్నారు.

అయ్యా!

“మీపుస్తకము నామూలాగ్రముగా జూచితిని. ఇప్పుడు స్కూళ్లలో “కంపోజిషన్” వ్రాయనలవాటు చేసికొను బాలురకిది కల్పలతవంటిదని నాయభిప్రాయము. మరియు నిందున నీతులు ధర్మములులోనగునవికూడ నున్నవి. గనుక నితరులగు చదువరులుకూడ నెక్కుడుగ నాదరింతురని నానిశ్చయము.

—:o:—

శ్రీ శారదాంబాయైనమః.

బాలనీతి.

భగవద్భక్తి.

భగవద్భక్తియన భగవంతునిసేవించుట, లేక, యాతని నమ్మియుండుటయే. భగవంతుఁడన శ్రీ వీర్యము, ఇచ్ఛ, జ్ఞానము, వైరాగ్యము, కీర్తి, యను నీమహాసుగుణములతోఁ గూడికొనినవాఁడు. ఆతనిని నమ్మియుండుటయే భగవద్భక్తి యనఁబడు.

ఈభగవద్భక్తికలిగినవారలు భాగవతులనఁదగుదురు. వీరికిఁ గ్రమముగా నాశనములేనిపదవి లభింపఁగలదు. ముముక్షులకు భక్తిమార్గము మొదటిసాధనము. ఈభాగవతులకు సర్వకార్యములుసిద్ధియగుచుండును. కీడులుపూఁడవు, మేలుఁ బొసఁగును. సద్బుద్ధిసంభవించును. దుర్బుద్ధి యడుగంటును. మనము నిశ్చలమగుచుండును. మనమెందుల కాభగవంతునియందు భక్తికలవారముగానుండవలెనన? ఆదయామయుఁడు సర్వభూతములందును దయగలవాఁడై వానికిఁదగినటుల నాహారాదులనొసంగి సర్వకాలములందును వానిని బాధలఁ బొందకుండఁ జేయుటవలనను, మనకుఁగష్టములు సంభవించిన సమయంబునం దామహామహుని ధ్యానించినయెడలఁ దత్కా-

లమందను భవించెడి సిలుగులఁ బాపి సుకముఁ జేకూర్చుటను, మఱియు నాయన, మన నాయనవలెఁ దినుటకన్నమును, గట్టుటకు బట్టలును నిచ్చి యల్లాముద్దుగాఁ గాపాడుటను, మన మే పనిని బ్రారంభించినను దానికి నేకవిధముల సాయముఁ జేసి సఫలముగా నొనరించుటచేతను, మనకు జగమున నుండు వస్తువుల నెల్లఁ జూచుటకుఁ గన్నులును, నడచుటకుఁ గాళ్ళును, గర్మములనారంభించుటకుఁ గరములును, విమర్శన మొనరించుటకు బుద్ధియును, గీర్తించుటకు వాక్కును, మఱియు బహువిధోపయోగంబులగు బహ్వావయవముల నిచ్చుటవలనను, నా పరమదయాళుని దప్పక సేవించవలెను.

మన మా భగవంతుని సేవించుటయెట్లన? మనము ప్రతిదినముఁ దెల్లవాఱుజామున నాలుగుగంటలకు మేల్కాంచి దంతధావనాది కృత్యంబుల నిర్వర్తించుకొని విమలజలమున స్నానమాచరించి మురికిలేని బట్టలఁ గట్టి శుచికలవారమై "చిత్తము శివునిమీఁద భక్తిమఱియెచ్చటనో" యన్నట్లుండక మన మనస్సును వాక్కును, శరీరమును, గర్మమును, నీనాలుగు నొకచోఁ జేర్చి సంభవస్థితిలయ హేతుభూతుఁడగు నప్పరమేశుని, "నేఁ దెలియక చేసినపాపపుఁబనులను, దెలిసియుఁ జేసినపాపపుఁబనులను నామొఱనాలకించి నన్ను మన్ననతో మన్నించవలయు" నని కోరి ధ్యానించవలెను. మఱియుఁ బూజాదుల నా పరమాత్ముని సేవింపవలెను. మనము భక్తిలేక యెంతగొప్పగాఁ బూజఁ జేసినను బ్రయోజనము లేదు. "భక్తి

లేనిపూజ షట్రిచేఁటను సామెత వినలేదా? కాఁబట్టి మనము చేయుపూజను నిశ్చలభక్తితోఁ జేయవలెను.

అంతట దుష్టులను శిక్షించువాఁడును, శిష్టులరక్షించు వాఁడును నగు నాపరమేశ్వరుఁడు మన మొఱ తెలుఁగునెఱింగి మనము సేయుసేవకు మెచ్చి మన మనోభీష్టముల నెఱవేర్చి మన సుఖదుఃఖముల నారసి మొగ్గులున్నఁ దగ్గించి లగ్గులున్న నెక్కుడఁజేసి మనకుఁదోడునీడై సదా తిరుగుచుఁ గాపాడుచుండును. మనము భగవద్భక్తిఁ గలిగియున్నయెడల మనశత్రువులు మనలఁ జిక్కులఁబెట్టఁ దలఁచిన నవి యెంతమాత్రమును మనలను బాధింపఁ జాలవు.

ఈభక్తివిషయమునఁ బ్రసిద్ధికెక్కినవారలు పూర్వులలోఁ జాలమంది కలరు. వారిలో నొకనినిఁజెప్పెదను.

హిరణ్యకశిపునకుఁ గుమారుఁడగు ప్రహ్లాదుఁడు, తన తండ్రికి మిక్కిలిశత్రువును, భగవదవతారమునగు విష్ణునందు భక్తికలవాఁడై యుండెను.ఇట్లుండుట యతనితండ్రిచూచి వింతనంది తనకొమరునకనేకవిధంబుల"నాతనియందు భక్తి మాను"మని చాలసారులు చెప్పెను. కాని యాపిల్లవాఁడు వినకపోయెను. అంతటఁ దండ్రి తనకొమరుని విధవిధహింసలఁ బెట్టెను. ఇతరులచేఁ బెట్టించెను. కాని యాప్రహ్లాదుఁడు మాత్రమించుకయైన బాధనుబొందలేదు. అత్తఱి నాప్రహ్లాదుతండ్రి "ఏమిదిచోద్యము ఎన్నివిధముల వేధించినను నీతనయుఁ డాబాధలఁబొందక యున్నాఁడె వాని నెక్కడగాస్తుతించు

చున్నాఁ" డని యిదివఱకుండుకోపమును రెండు రెట్లధికముఁ జేసికొనియుఁ జేయునదేమియులేక విసివి యాబాలునిఁ జీరి "కొడుకా! నీవెప్పుడు కనులకుఁ గనుపడనివానినిఁ గొనియాడుచుందువు. వాఁడెక్కడనున్నాఁ" డని యడిగెను. అంత నాభక్తశిరోమణి "సర్వశక్తిసంపన్నుఁడగు నాదానవవైరి ప్రతిపదార్థమునందును, బ్రతిమనుజునందును గలఁ" డని పలికెను. అంత నా హిరణ్యకశిపుఁ "డట్లైన నాచక్రిని గ్రక్కున నీకంబమునందుఁ జూపుము లేదా నీశిరంబిప్పుడే భూతబలిం జేసెద" నని వాక్రుచ్చెను. అంతట భాగవతశిఖామణియగు బ్రహ్లాదుఁ డా పరమాత్మను నిశ్చలభక్తితో ధ్యానింప నాపరమేశ్వరుఁడు తనభక్తుని కోరికఁదీర్చుటకై తనశరీరముయొక్క క్రింది సగమున మనుజాకారమును, పైసగమున సింహాకారమును, దాల్చి "నృసింహమూర్తి" యను పేరునఁ గంబమునుండి బయలువెడలి జగదేకవీరుఁడై తనభక్తునిఁ బలుతెఱఁగుల బాములఁ బెట్టినవాఁడును, లోకకంటకుఁడునునగు నాహిరణ్యకశిపుని సంహరించి దేవాదులచే సన్నుతిఁగొని భక్తునిఁగాపాడి యంతర్ధానమయ్యెను.

చూచితిరా! ఆప్రహ్లాదుఁడు భక్తివలనఁగాదె తనజనకుఁడు పెట్టినబాధలఁ బొందకపోవుటయు కాక దుర్లభంబగు పరమాత్ముని దివ్యరూపముఁ గాంచఁగలిగెను. కాఁబట్టియె యిప్పటికాప్రహ్లాదుఁ డవిచ్ఛిన్నమగు కీర్తిఁ బడయుచున్నాఁడుకదా!. కాన మనమందఱము భగవద్భక్తి కలిగియుండుట

కైక్కవగాఁ బ్రియత్నముఁజేసి భాగవతులని వ్రాసిఁగాంచవలెను.

ఆ. వె. ఎన్ని యెన్ని పూజ • లెన్ని జేసిన నేమి
భక్తి లేనిపూజ • ఫలము లేదు
భక్తిగలుగుపూజ • బహుళకారణము రా
విశ్వదాభిరామ • వినర వేమ!

మాతృభక్తి.

తల్లియందు భక్తిగానుండుటయే మాతృభక్తి యనఁబడు.

మనతల్లి మనలను బదిమాసములు మోసి పలుబాధల కోర్చి వచింపరానికష్టములఁబడి కనును. కనినది మొదలు మనయొక్క మూత్రపురీషాదులను గడిగి బహుజాగ్రతతో మనలఁ గాపాడుచుండును. మనప్రాణములను దమయరచేతిలో నిడుకొని పోషించుచుండును. మనలను గ్రిందుగ విడిచినఁ బిల్లిమ్రింగునని యుఁ, బైనిఁబెట్టినఁ బక్షి తన్నుకొనిపోవునని యు బెంగపడుచుఁ బ్రీతితోఁ బెంచుచుండును. మనలను మనకన్నతండ్రి యసహ్యించుకొనినను గన్నతల్లి మాత్ర మటు లసహ్యించుకొనక దగ్గఱకుఁదీసికొని తనయొడిలోఁ గూర్చుండఁబెట్టికొని బుజ్జగించుచు ముద్దులాడుచుండును. మనవలన నెంతపడితిప్పలువచ్చినను భరించునది తల్లియే

కాని వేఱొకరుగానరారు. మనకెట్టియిక్కట్టులు వచ్చినను నవితొలఁగు నుపాయమాలోచించి చేతనయినంతవఱకు వానినిఁదొలఁగించుచుండును. "పిల్లి తనపిల్లల నెక్కడ నెప్పుడు గండుపిల్లివచ్చి చంపునో" యనుభయముచే సందులగొందుల వానిని దాచిపెట్టుట మనము చూచుటలేదా? కాఁబట్టి తల్లికున్నప్రేమ యితరులకు లేదని చెప్పవచ్చును. అట్టితల్లుల యందు భక్తిగానుండుట మనకు విధ్యుక్తధర్మము కాదా. అదిగాక "మాతృదేవోభవ" అనఁగాఁ "దల్లియేదైవముకలవాఁడవై కమ్ము" యని యుపనిషత్తులు చాటుచున్నవి. మఱియు "నమాతుః పరదైవతం" మ్మనఁగాఁ "దల్లికంటె నితరదైవములే"దని శాస్త్రము నుడువుచున్నది. కాన మనలను వృద్ధికిఁదీసికొనివచ్చిన తల్లులయందు భక్తిగానుండవలెను. వారికేవిధమైన బాధలుండినయెడల ననుకొనని ప్రయోజనములను హఠాత్తుగాఁ బొందఁగలము.

అటుల మాతృభక్తికలిగి యాకస్మికముగా లాభములఁబొందినవారును బూర్వులలోఁ గలరు. వారిలోనొకనిఁ జెప్పెద.

మున్ను కశ్యపబ్రహ్మవరమున "వినత" యను తరుణీరత్నమునకు గరుడుఁడనువాఁడొకఁడు జనించెను. అతఁడు మహాజవ సత్త్వసంపన్నుఁడు. అట్టియా నాగరుత్మంతుఁడు తనతల్లియనుమతిని, దనసవతితల్లియగు కద్రువయొక్క కుమారులగు పాములను మోయుచుండెను. ఇట్లుండ నాతని

వీపుననుండి యొకపరి యవి క్రిందఁబడుట కద్రువకాంచె.
అంత నామె యత్యంతముగా నాగరుఁడుని దూఱెను. అంత
నాతఁడు తనతల్లిని "అమ్మా! మీసవతియొక్కయు, నామె
కుమారులయొక్కయుఁ బనులనెందులకుఁ జేయవలె" నని యడి
గెను. అంతనావినత నాయనా! నాసవతియునేను నుచ్చైశ్శ్ర
వంబుఁ బరీక్షించునపుడు దానిపుచ్ఛంబున నలుపులేదని నే
నును, గలదనియామెయును వాదమొనరించితిమి. ఈవాద
మున నెవరోటువడుదురో వారవతలివారికి దాసిగానుండవలె
నని యొక పంతమేర్పఱచుకొంటిమి. మఱునాఁడు దానిఁబరి
శీలింప నేనోటువడితిని. దాన నామెకు దాసిగా నింతవఱకు
నుంటిని. దీనికిఁ గారణము మీయన్నగారగునసూరునిశాపమే
ఇఁక నీబానిసపని నీవలనఁబాయఁదగు" నని పలికెను. అంత
నతఁడు తనతల్లియొక్క నీచపుదశఁగనుఁగొని వంతనంది
యా వరవుడముం బాపుటకై యాసవతితల్లికొమరులదరిఁ జే
రెను. తరువాత, వారిని "నాతల్లిదాస్యము మీరుబాపినయెడ
ల మీకిష్టమైనది యేదైనను దెచ్చియిచ్చెద" నని యడిగెను.
అంత వారు "మాకమృతంబుఁ దెచ్చియిచ్చిన నీతల్లిదాస్యము
పాయఁగల" దని యనిరి. దానికి గరుడుఁడు సమ్మతించి తన
తల్లియనుమతిఁ గైకొని మార్గమధ్యమున ననేకదుష్కర
కార్యములఁ జేయుచు నాకలోకంబుఁ జేరెను. అచట నమృ
తమునుగాచుచుఁ గావలియున్నవారితో యుద్ధమొనరించి
యాయమృతమును గైకొని తానుద్రాగకుండ నత్యుతదు

వేగముతో వచ్చుచుండెను. ఇంతలో విష్ణుమూర్తి కనుఁగొని "నీవేగసమృద్ధులకును, నీబలమునకును, నీమాతృభక్తికిని మెచ్చితిఁ గాన నీకుఁ గావలయువరములెవ్వియో కోరు" మని పలికె. అంత నావైనతేయుఁడు "భక్తవత్సలా! నేనమృతం బుఁద్రాగకపోయినను ముసలితనములేని దేవత్వమును, నీభువనములకెల్లను నాయకుఁడవైన నిన్ను నెల్లప్పుడుఁ గొలిచి యుండుటను నాకుదయచేసి యనుగ్రహించుఁ"డని ప్రార్థించెను. అంత నామహామహుఁ"డటులనె నీకోరికలిచ్చితి. మఱియు నీదినమునుండి నాకుధ్వజమును వాహనంబును, నీవె కావలయు"నని చెప్పెను. దానికాగరుత్మంతుఁ డంగీకరించి సంతసించెను. ఇంతలో దేవేంద్రుఁడు "అమృతమును వీఁడు హరించెఁగా" యని కినిసి యాగరుడునిపై వజ్రాయుధమును బ్రయోగించెను. అంత నాయాయుధము క్రమముగా నాగరుడునిఱెక్కలను భేదించరాఁగా నాతఁ డాయాయుధముం గాంచి "వజ్రాయుధమా! గొప్పవాఁడగు దేవేంద్రునికరమునందుండుదానవు. కాన నిన్నవమానింపఁగూడ" దని పలికి తనఱెక్కయందున నొకయీఁకమాత్రము దానికాహారముగాఁ జూపి నీపనినిఁ జేసికొనుము పొమ్మనిపలికెను. ఇవ్విధమున నీగరుత్మంతుఁ డొనర్పుట సురేశ్వరుఁడు చూచి మెచ్చి యాతనితో స్నేహముఁ జేసికొనెను. అటుపిమ్మట నావిహంగపతి కాద్రవేయుల సమీపమునకువచ్చి "ఇదిగో మీరుకోరినటుల నమృతమును దెచ్చినాను. గొనుఁడు. నాతల్లిని దాస్యంబునుండి

విడిపింపుఁ" డని పలికెను. అవ్విధముననే వారొనరించిరి.

చూచితిరా! ఆవిహంగేంద్రుఁడు మహాబలజవోపేతుఁ డయ్యుఁదల్లిమాటనిరాకరించలేక పాములమోసెనుగదా. మఱియుఁ దనతల్లి దాసిపనిఁ బాపుటకై యెంతపనిఁ జేసెనో తెలిసినదిగదా. ఈసమయమున నేకదావిష్ణుమూర్తివలన వరములఁబొందుటయు నింద్రునితో సఖ్యంబు సంభవించుటయు మాతృభక్తివలన నాకస్మికముగా వచ్చినలాభము లేకదా. కాఁబట్టి మాతృభక్తిగలిగినవారలు మహాసంపన్నులు కాఁగలరు కాన మనము మాతృభక్తికలిగియుందము.

ఆ. వె. వచ్చిపోయి చూచు • వాఁడుగాకిడుమలఁ
బడునె? తల్లిపోలె • బట్టిపోడఁ
దండ్రి చెప్పునిట్లు • ధర్మశాస్త్రంబుల
నంబ గౌరవమున • నధికయగుట.

(భారతము)

పితృభక్తి

తండ్రియందు భక్తిగానుండుట పితృభక్తి యనఁబడు.

కన్నతండ్రి మనలఁ బెంచి పెద్దఁజేయును. మనకుఁ గావలసినయాహారవిహారపదార్థముల యథాశక్తిఁదెచ్చియిచ్చును. మనతోఁగూడ నాడుచు మాటలాడుచు మనకానందముఁ గూర్చుచుండును. మనతోడనే సంతోషముగాఁగాల

ముఁగడపుచుండును. మనకుఁ దండ్రియే, తపమును, విద్య
యును, ధర్మమును, బరమాత్మయునుగాన కొమరులమగు
మనము వారిని వివిధముల సంతోషింపఁజేయుచుండవలెను.

మనము మనతండ్రియందంతగా నెందులకుండవలెనని
న? మనజనకుఁ డెల్లప్పుడు మనయభివృద్ధికై యనేకరీతులఁ
బాటుపడుచుండును. విశేషలాభకారియగువిద్యనుబోధించు
చుండును. "సర్వత్రజయమన్విచ్ఛేత్పుత్రాదిచ్ఛేత్పరాజయం"
అనగా "దండ్రి యంతట జయముఁగోరవలయును. తనకుమా
రునివలనఁ బరాజయమొందఁగోరవలయు"నను నీతివాక్యాను
సారముగా మనతండ్రియుండుటను, మఱియు "కొమరులుపు
ట్టి తమకేమో యబ్బైత్రివ్వ తలకెత్తెద"రను నాశతోనుండు
టను వారియందెక్కువభక్తిగా నుండవలెను.

"పితృదేవోభవ" అనఁగా "దండ్రియే దైవముకలవాఁ
డనైకమూర్తి"యని యుపనిషత్తులు వచించుచున్నవి. ఎవఁడు
తనతండ్రిని మంచిమాటలచేతను, మంచిపనులచేతను, సం
తోషింపఁజేయుచున్నాఁడో వాఁడే సుపుత్రుఁడు. ఇటువంటి స
ద్గుణగణఖనియగునొకపుత్రుఁడున్నఁజాలును. దుర్మార్గులు ప
దిమందియున్నను నిష్ప్రయోజనము. మఱియుఁ గులనాశకు
లనిచెప్పవచ్చు. వియత్పథమును బ్రకాశింపఁజేయుటకుసకల
కళాపరిపూర్ణుఁడగు నొకచంద్రుఁడున్నఁజాలఁడా? కాంతివి
హీనములగు పెక్కుచుక్కలేల? కాబట్టి కులమునుద్ధరించుట
కొకసుపుత్రుఁడున్నఁ జాలు. ఈసుపుత్రునివలనఁదండ్రియుమిత్త

ముగా సంతోషమందుచుందును. తండ్రియందు భక్తికలవాఁ
డై యాతనిని సంతసమందించినవాఁడే కుమారుఁడు. తక్కినకు
మారులు జనకమారకులని చెప్పవచ్చు. జనకహర్షప్రదాతయ
గుకుమారుఁడనేకలాభములఁబొందఁగలఁడు.

అటుల పితృభక్తిగలిగి లాభములఁ బొందినవారలలో
నొకనిని జూపెద.

భారతవీర శ్రేష్ఠుఁడని వాసిఁగాంచిన గాంగేయుఁడు
తనతండ్రియందు భక్తిగలవాఁడై యుండెను. ఇట్లుండ నొక
పరి తనతండ్రియగు శంతన మహారాజునకు దాశరాజ పుత్రి
కయగు యోజనగంధిపై మోహముజనించెను. అతఁ డామె
ను వివాహమాడుటకు దాని తండ్రి కడకుఁ జని తన మనో
రథముఁ దెలియఁబఱచెను. అంత నాదాశరా "జీపిల్లకు జనిం
చిన పిల్లనికి నీరాష్ట్రమంతయుఁ బట్టముఁగట్టి నట్లొడం బడితి
వేని నొసఁగెద"నని పలికెను. అంతనామహారాజు తన పెద్ద
కుమారుఁడలఁచి మిన్నకుండి యింటికిఁజేరి డెందమునఁ గుందు
చుండెను. ఇవ్విధమునఁ దనతండ్రి యుండుట నొకనయమునఁ
గాంచి యతని యాంతరంగికమిత్రులను విచారించి కారణము
దెలిసికొనెను. అంతఁ దానాదాశరాజుదరి కరిగి "నీకోరినయ
ట్లె యీపలికి జనించిన కుమారుఁడు రాజధురంధరుఁడు కాఁ
గలఁడు. ఇందుకుసందియమంద నవసరములేదు. వైశమె నా
తండ్రికి నీకొమరితె నిచ్చి వివాహంబొనర్పుము. నాతండ్రి
చింతవిడనాడి సుఖముగానుండుటయే నాకుఁ బ్రధానముకాన

నిమగో బ్రహ్మచర్యంబుఁ బూనితి" యనిదృఢ ప్రతిజ్ఞఁ జేయ నా తనిపై నాకసమున నుండి దేవతలు పుష్ప వృష్టిఁ గురిపించిరి. అంతట దాశరాజు నాతని పితృభక్తికి మెచ్చుచుఁ దన కూఁ తును శంతనునకిచ్చి వివాహం బొనర్చెను. అంత నా శంతన మహారాజు తనకుమారుని ప్రతిజ్ఞకును, సద్బుద్ధికిని, భక్తికిని, ననంతముగానద్భుతమంది మదిసిమెచ్చి యాతనికి స్వచ్ఛంద మరణమును బ్రసాదించెను.

చూచితిరా! ఆ భీష్మాచార్యులు పితృభక్తి కలవాఁడ గుటచేతనే కదా బాణములవలనఁగాని కత్తులవలనఁగానిమఱి యొకదానిచేఁగాని మృతిఁజెందక తనయిష్టమువచ్చినపుడు విధి వశమగు పదమును బొందఁగలిగెను. అట్టివరముల నితరులు పొందఁగలరా? పొందలేరు. కాఁబట్టి పితృభక్తి గలిగినవార లు పెక్కుఫలములఁ బొందఁగలరు. కాన మనము మనతండ్రి మొదలగు పూజ్యులయందు భక్తిగా నుందుదము.

క. జనకుఁడు దపమును ధర్మం
బును విద్యయుఁ బరమదైవమును గావున నా
తనికిఁ బ్రియంబగుపని సే
సిన దేవతలెల్లఁ బ్రీతిఁ జెందుట గలుగున్.

(భారతము.)

గురుభక్తి.

అజ్ఞానమునరికట్టువాఁడు. శ్రేష్ఠుఁడు, తనకువిద్యఁ జెప్పినవాఁడు, వీరలయందుభక్తిగానుండుటయే గురుభక్తియనఁబడు.

మనల ముందభివృద్ధికిఁదీసికొనివచ్చునదియు,భక్తి భుక్తి శక్తి ముక్తులనొసంగునదియు,గౌరవార్హమునునగువిద్యను. నిష్కపటముగాఁ జెప్పినవారలు గురువులు.కాన వారియందు మనముభక్తిగానుండవలెను. ఆవిద్యాదాతలను మనజీవితాంతమువఱకు గౌరవించుచుండవలెను. గురువుకూడ మనతలిదండ్రులతోసమానుఁడని చెప్పనొప్పు. ఏలయన? మనజననీజనకులు శరీరపోషణాదులయందెక్కువశ్రద్ధవహించుచుందురు. ఇఁక గురువులన్ననో మనల నితరులచే గౌరవింపఁజేయువిద్య నలసటలేక యతిమతిగా నొసంగుచుందురు.అటులనుండుటవలన వారు మనకు గౌరవస్థానమేకదా. వారు మనము విద్వాంసులమగుటకుఁ గోరుచుందురు. మనకుశలమును వారభిలషించుచుందురు.కాఁబట్టి మనమారంభదశనుండి గురుశిక్షఁ బొందవలెను. దానివలన మనము విద్య లెస్సగానేర్చి విద్వాంసులమై లోకమున నెసఁదెగనికీర్తిఁగడింపఁగలుగుదుము.ఈ యవనియందుద్భవించిన ప్రతిమనుజుఁడునుజిన్నతనముననే గురుశిక్షఁబొందినయెడల వాఁడనేకలాభములఁ బొందఁగలఁడు.

సద్గురుశిక్షఁ బొందక చిన్నతనమును వ్యర్థముగాఁ గడపినయెడల వానికి లెక్కలేని చెడుగుణము లలవడును. పొట్లతీఁగలయందుఁ దగులుకొనియున్న చిన్నకాయలతుదను రాలను గట్టినయెడల నవి వంకరలు పోక యెటులుండును. కాఁపరిసుంచక గొట్టియలనుంచిన నవి వంకరత్రోవలఁబడక యెటులఁ జక్కఁగాఁబోవును? కాఁబట్టి గురుశిక్షఁ బొందనివారలు విశేషవక్రమార్గములఁ జొరఁబడుదురు. కానఁ బ్రతివాఁడును గురుశిక్షఁ బొందవలెను. విద్యనెక్కువగా గడించవలెను.

తాము బాల్యమున నొకగురువువద్ద విద్యనభ్యసించి క్రమక్రమముగా నతనియెడ ద్వేషమువహించి "నీకు మేము శిష్యులముకాము. నీవు మాకుఁ జెప్పినదేదియును లేదు" అనియా గురువుతో గ్రుద్దులాడి యాయనకుఁ బంగనామమిడి యతనిఁ దిరస్కరించుట నరకహేతువు. ఇటులొనర్చువార లవినీతులు కానఁ బ్రతివాఁడును గురువునందెక్కువభక్తి కలిగియుండవలెను. గురువే బ్రహ్మ, గురువే విష్ణువు, గురువే మహేశ్వరుఁడని మన పెద్దలు చెప్పుదురు. అటులనే "ఆచార్యదేవోభవ" అనఁగా "గురువే దైవముకలవాఁడవై కమ్ము" యని యుపనిషత్తులనుచున్నవి. కాన మనము గురుభక్తికలిగియుండినయెడల ననేక ప్రయోజనముల నందఁగలము.

అటులఁ బ్రయోజనములందినవారలలో నొకనినిఁ

ద్రోణాచార్యులను నొకసుప్రసిద్ధ ధనురాచార్యుఁడు ధృతరాష్ట్రపాండు నందనులకుఁ జక్కఁగా ధనుర్విద్యాదులను జెప్పెను. అంత నాధార్తరాష్ట్ర పాండవేయులు, గురువుదగ్గఱకు వచ్చి "స్వామీ! మేము మీకు గురుదక్షిణ నీఁదలఁచితిమి. కానఁ దమకేది యిష్టమో తెలియఁగోరెదము,, అని పల్కిరి అంతట నాగురువు "ఛాత్రచూడామణులారా! మీబుద్ధికి మెచ్చితి. ఇదిగో నాకోరిక వినుఁడు. పాంచాలదేశాధీశుఁడును, మిత్రపరాభవకారియు నగు నాద్రుపదునిఁ బట్టుకొని పాశములచేఁ గట్టి మీయరదమునఁ బెట్టికొనివచ్చి నాముందఱఁ బెట్టుటయే నాకు గురుదక్షిణ. ఇటులఁజేసినవాఁడే గురుభక్తి కలవాఁ,,డని పలికెను. దానికి వారందఱు వల్లెయని మహోత్సాహంబుతో నాద్రుపదుపురంబునకుఁ జనిరి. అందున మొదట దుర్యోధనాదు లహమహమికచే నట్టిప్రయత్నముఁజేసిరి కాని వారాపాంచాలపతితనయాదులచే నోటువడి స్వగృహాభిముఖులైరి. అంతటఁ బాండవమధ్యముండగు నర్జునుండు ధైర్యస్థైర్యములు కలవాఁడై తాఁజేయుప్రయత్నమున కడ్డువచ్చినవారందఱినిఁ దుక్కుదూళిగఁగొట్టి యాద్రుపదుని గట్టిగఁగట్టి తనరథమున నిడుకొని వాయువేగమునఁ దన యొజ్జయెదుటికిఁ దీసికొనివచ్చి "ఇదిగో యితఁడే ద్రుపదుఁ,, డని ముందట నునిచెను. అంత నాగురు వానవ్యసాచియొక్క బాహుబలమునకును, దనయందుండు భక్తికిని మెచ్చి మెక్కుడ

గా నాశీర్వదించెను. ఈకవ్వడి, గురుభక్తిఁ జూపుట యీసమ
యమునందే కాక యుత్తర గోగ్రహణమందుఁ గూడఁ జూపె
ను. ఆయర్జునుఁ డుత్తరకుమారునికి “బృహన్నల” యనునా
మపేరితో సారథ్యంబు సల్పుచుఁ గారణాంతరమునఁ గ్రమ
ముగాఁ దాను రథికుఁడై గాండీవాదుల ధరించి యదివఱకుఁ
బ్రచ్ఛన్న వేషంబుతో విరటుని కొలువునందుండుటంబట్టి ప్ర
తి పక్షకోటిలోనున్న గురువరునకు నమస్కారంబుఁ జేయుట
కు వీలు లేక నమస్కార సూచక బాణంబుల నాగురు వరుని
పాదారవిందములవంకఁ బ్రయోగించెను. అందులకా గురుఁ డమి
తముగా సంతోషించెను. దాన నీకిరీటి యాయుత్తరగోగ్రహ
ణమందు జయంబత్యద్భుతంబుగా నందెను. మఱియు నీగురు
భక్తివలనఁ గలిగిన నీధనంజయుని మహిమ మఱియొండు కల
దు. అది వినుఁడు. భారతయుద్ధావసానంబునఁ బుత్త్రఘాతి
యు, ద్రోణాచార్యతనూభవుండును నగు నశ్వత్థామకు నీ
యర్జునునకుఁ గలహము సంభవించెను. క్రమక్రమముగ నాక
లహముప్రబలి యొక్కరిపైనొకరు బ్రహ్మశిరోనామ కాస్త్రం
బులఁ బ్రయోగించుకొనిరి. అంత నక్కడనుండు మహామును
లెల్ల నీకల్లోలమునుగాంచి వీరిఁజేరి “మీయస్త్రంబులు బ్ర
హ్మశిరోనామకంబులు లోకంబుల దహింపఁగలవు. కాన మీ
మీయస్త్రంబుల నుపసంహరింపుఁ” డని పలికిరి. అంత వారియ
నుమతిని నర్జునుఁడు [illegible] తనయస్త్రము నుపసంహరించెను.
అట్లైన నశ్వత్థామ తనయస్త్రము నుపసంహరింపలేక తన మాన

మున ''నాకన్నను యెక్కువ గురు భక్తి కలవాఁడగుటవలన వాయస్త్రము నుపహరింపఁగలిగెను. నేనాధనురాచార్యుని పుత్త్రుఁడనయ్యు నంతగురుభక్తి లేకపోవుటవలనఁగదా యుపసంహరింపఁ జాలనైతి,, నని కుందెను.

తిలకించితిరా! ఆయర్జునుఁడు గురువువద్దవిద్యాభ్యాసించి క్రమముగా నతనికన్న నెక్కుడు బలవంతుఁడయ్యు నాతనియందు భక్తికలవాఁడగుటవలనఁగదా తాను లోకవిఖ్యాతుఁడైనది. మఱియు నతనిగురుపుత్త్రుఁడుకూడ నుపసంహరింపలేని యస్త్రమును గురుభక్తి కలవాఁడగుట వలనఁగదా యాయర్జునుఁడుపసంహరింపఁగలిగెను. కాఁబట్టి యట్టులనె ప్రతివారును గురుభక్తి కలిగియుండినయెడల వారికి మేలుకలుగును. కాన మున్నెట్లైనను మనమీదినమునసుండి యీవిధముననుందుదము,

క. సద్గురుకృప జ్ఞానంబున
సద్గతిదీపించుచున్న•చాలగఁజనవుల్
సద్గతిఁగలుగంజేసెడి
సద్గురువేదైవమనుచుఁ•జాటర వేమా!

రాజభక్తి.

మనలను సుఖముగాఁ బరిపాలించు రాజులయందు భక్తిగానుండుట రాజభక్తియనఁబడు.

రాజన నెవరన? మంచికులమునందుఁబుట్టినవాఁడును, శౌర్యముగలవాఁడును, నీతిశాస్త్రవిశారదుఁడును, ప్రభుమంత్రోత్సాహశక్తిసంపన్నుఁడును, ధీరులును, సకలశాస్త్రసంపన్నులును, ధర్మశాస్త్రతత్వజ్ఞులునగుపండితులును, ప్రభుహితాభిలాషులును, సదసద్విమర్శనజ్ఞానముకలవారును, రాజనీతిచతురులునునగుమంత్రివర్యులను నిరుపమానంబగు పరాక్రమమును, నిశ్చలమగుపట్టుదలయుఁగలిగినభటవర్యులను గలిగినవాఁడు రాజని పల్కనగు.

ఈరాజు, తనరాష్ట్రములో, గురువైనను దుర్మార్గుఁడై ముందువెనుకలువిచారించక యితరులకపకారములఁ జేయుచుండినయెడల వానినిఁబ్రకటనముగాఁ జక్కఁగాశిక్షించును. దూరాలోచనగలిగినమంచిమంత్రులతోడ నేకాంతమున మంతనంబాచరించి పనులనారంభించి యడ్డుపాట్లురాకుండఁ దనపనులఁగొనసాగించుకొనుచుండును. జనులకు, మంచికులమును, మంచిబుద్ధియును, మొదలగుసద్గుణములకెల్ల నీరాజేకారణము. రాజు దైవముతోసమానుఁడు. కావున నే "నావిష్ణుః పృథివీపతిః" అనఁగా "రాజైనమనుజుఁడు విష్ణు"వని మనయుద్గ్రంథములన్నియు నొక్కిపెట్టునఁబల్కుచున్నవి. మన మారాజుసాహాయ్యము లేనిదే యేపనినిఁ జేయఁజాలము. మనధనముగాని ధాన్యముగాని దేనినైన నారాజుయొక్క తోడుపాటు లేనిదే నిలుపుకొనఁ జాలము. చూడుఁడు. మనము భూమిని దున్ని విత్తనములఁజల్లనవి మొలకలెత్తి క్రమక్రమముగా

వృద్ధిఁజెంది పంటపండినతరువాత నింటికాధాన్యమును తెచ్చు కొందమనియాసచేసుండ నింతలో నాభూమినిఁ జోరులు సొచ్చి భయమువిడనాడి యాధాన్యమును హరించుచుండఁగా వారికనులకు మనమగుపడితిమేని మనలఁదన్ని యథేచ్ఛము గా నాపంటనుగోసి తీసికొనిపోవుదురు. ఇటువంటియన్యాయ ము సంభవించున దేసమయమునందు? రాజు లేనిసమయము నందుఁగదా. కాఁబట్టి రాజులయొక్క సహాయము ముఖ్యము గాఁగావలయును. ఇంతయేల? ఆ రాజసాహాయ్యమువలననే మన ము బ్రతుకుచున్నామని చెప్పనొప్పు.

రాజు, విద్యలు నాశనములగుచున్నటులఁ గానుపించిన తత్క్షణమే యవి యభివృద్ధికివచ్చుమార్గము లాలోచించి యభి వృద్ధికిఁదీసికొనివచ్చును. జనులసుఖదుఃఖముల నారయుచుం డును. "వర్ణాశ్రమాచారధర్మంబుల నడువుఁ"డనిబోధించును. బీదలను, సాదలను బోషించుచుండును. దిక్కులేనివారి కెల్ల దిక్కై పోషణఁజేయుచుండును. "దుర్బలస్య బలంరాజా" యన వినవే? ప్రజలను రక్షించుటవలనను, శిక్షించి సన్మార్గమునఁ జొన్పుటవలనను, దనకొమరులవలె భరించుటవలనను బ్రసిద్ధిఁ జెందిన రాజులే రాజులు. తక్కినరాజులు తరాజులని వచింప వచ్చును.

మున్ను శ్రీరాముఁడు బాల్యముననే విశ్వామిత్రాజ్ఞాను సారముగాఁ జెడ్డవారలగుతాటకామారీచుల దర్పమడఁగించె ను. యావనమునఁ గారణాంతరమునఁ బితాజ్ఞాపరిపాలననిమి

త్తమై యుఁడవులకుఁజని ఖరదూషణ రావణాద్యసురులఁ జేత్తె ను. తదుపరి మగుడ నయోధ్యకువచ్చి యనుజాదులు పరివేష్టించియుండ రాజ్యమభిషించి జనులకుఁ దగినస్వతంత్ర మొసంగి రాజ్యముఁబరిపాలించి వాసిఁగాంచెను. కాబట్టియే యిప్పటికి మనవారలు "రామరాజ్యము సుగ్రీవాజ్ఞ వానికేమి రా" యనిపలుకుచుందురు.

ఇటులఁ దగినస్వతంత్రమునొసంగి సుఖముగాఁబరిపాలించినరాజులయందు మనము భక్తిగానుండక పోతిమేని దైవమునకు ద్రోహముఁజేసినవారమగుదుము. మఱియు నిహలోకమునఁగష్టములఁ బొందఁగలము. కావునఁ బ్రతివారును రాజభక్తి కలిగియుండవలెను. రాజభక్తి కలిగినవారలు రాజానుగ్రహపాత్రులుకాఁగలరు. దాన విశేషఫలములఁ బొందఁగలరు.

పైనఁదెలిపినవిధమున రాజభక్తిగలిగి ఫలములఁబొందినవారిత:పూర్వమే చాలమందికలరు. వారిలో నొకనిని జెప్పెద.

ధృతరాష్ట్రమహారాజపుత్రుండగుదుర్యోధనుఁడు కర్ణుఁడనునొకనినిఁజేరఁదీసి సంభావించుచుండెను. ఆకర్ణుఁడా రాజునందతిశయభక్తికలవాఁడై యుండెను. దానినారాజరాజు కాంచి సంతుష్టిఁజెంది యంగరాజ్యమునకు రాజుగా నధిష్ఠింపఁజేసెను. తదుపరి తనపినతండ్రికొమరులగుపాండవులకుఁదమకుఁగయ్యము రాజ్యవిషయమునఁగలిగెను. అప్పుడి నానా

జీకర్ణునే నమ్ముకొని యుండెను. ఇటులుండఁ గలహముమాని పాండవులకు వీరికి సంధిఁజేయుటకై శ్రీకృష్ణమూర్తి దౌత్యమువహించి వచ్చి ధృతరాష్ట్రాదులతో సంభాషించెను. కాని యాయనవచ్చినదానికి వీరువిముఖముగా మాటలాడ మొదలిడిరి. అంత దీనినిఁ గృష్ణుఁడు కాంచి సంధికుదురక పోయెఁగదా యని డెందమున విచారించుచు మరలుసమయమునఁ గర్ణుని మాత్రముఁబిలిచి రహస్యముగా నిటులఁబలికెను. "కర్ణా! నీవు గురువరాదులందెక్కువ భక్తి కలవాఁడవు. ధర్మజ్ఞుఁడవు. కాన నామాటవినుము. కొంతి కన్యాత్వమున నదీసమీపమున దుర్వాసదత్తమంత్రపరీక్షార్థమై భాస్కరునిఁగోరి యాతనియనుగ్రహమున నిన్నుఁగనినది. కాఁబట్టి పాండురాజాగ్రసూతివైన నిన్ను, నావలన ధర్మరాజాదులు తెలిసికొని సేవించఁగలరు. నిన్నే ప్రాజ్యంబగు రాజ్యంబునకు నాయకునిగాఁ జేయఁగలరు. నీకుఁ బురవీధుల నుత్సవంబొనర్తురు. నీకు ధర్మరాజు యువరాజై నీపక్కనుండి ధవళచామరంబుల విసరఁగలఁడు. భీముఁడు తెల్లనిగొడుగును బట్టఁగలఁడు. అర్జునుఁడు సారథ్యంబుసేయఁగలఁడు. పాంచాలాది సేనా సమన్వితంబుగా నకులసహదేవులు నిన్నుఁగొలువఁగలరు. మఱియుఁ ద్రిలోకసుందరి యగుద్రౌపదికూడ నిన్నువరించఁగలదు. కాన పాండవులఁ గలసి పైలాభములఁబొందు"మని బోధఁజేసెను. అంతట రాజభక్తిరతుఁడగుకర్ణుఁడా కృష్ణుఁడు సల్పినస్తుతికిని, వచించిన లాభములకు నుబ్బక యిట్లు ప్రత్యుత్తరమొసఁగెను. "స్వామీ! మీరు

చెప్పినదంతయు సత్యమేకాని నన్ను "సూతపుత్రుఁ"డని నిర్లక్ష్యముచేయక చేరఁదీసి తనయనుజులకన్న నెక్కుడుప్రేమతో గారవించి నేఁగోరినవానినన్నిఁటినిఁదెచ్చియిచ్చి, మనఃప్రమోదంబొనరించుచు నన్నుఁ దనయంతవానినిగాఁ జేసినయా రాజరాజును విడిచివచ్చుట నీతిబాహ్యమని నీవెఱుఁగనిదే? నే నాలాభములకై యాసపడను.తుదకు నాప్రాణములనైనఁగోల్పోవుదుఁగాని రాజద్రోహినిమాత్రము కాఁజాల"నని చెప్పి యారాయబారినిఁ బంపివేసెను. అటుతరువాతఁ గుంతి, "రాధాపుత్రుఁ"డనియనుపించుకొనుచున్నతనపుత్రుఁడేకాంతముగా భాగీరథీతీరముననుండుటఁగనుగొని యించుకంతభేదముగాఁ ద్వైవిధముననే బోధఁజేసెను.అంతటఁగర్ణుఁడు "అమ్మా! నీకొమరుఁడనైనను జిన్ననాఁటనుండి వారియన్నముఁదిని వృద్ధికివచ్చిననేను వారినివిడువఁజాలను.మిమ్ములచేర"నని దృఢముగాఁ జెప్పెను. అంతఁ గుంతీదేవి కొన్నివిషయములాకర్ణునడిగెను. వానికిఁ గర్ణుఁడుత్తరములనొసఁగి యామెనువీడ్కొలిపెను.

కనుగొంటిరా? పాండవులఁగలసిన ననేకలాభములఁబొందఁగలనని యాకర్ణుఁడు తెలిసికొనియు రాజభక్తిరతుఁడై యాలాభములఁ దృణములుగా భావించి కలియక యుండెను.అది యెంతనిశ్చలమైనరాజభక్తియోకంటిరికదా. కావుననే యాకర్ణుఁడు రాజరాజుచే ననేకఫలముల నందఁగలిగెను.కానఁబ్ర

స్తుతము మనలను సుఖముగాఁ బరిపాలించెడి రాజులయందు భక్తిగానుండి ఫలములఁబొందుటకుఁబ్రయత్నముచేయుచదము.

క. జనులకునెల్లనుబూజ్యుఁడు
జననాయకుఁడతనిమహిత శాసనమున స
జ్జనులును మునులును సద్విధి
జనువారలుకాని కడవఁ జనఁగాదెప్పుడుఁన్.

(భారతము.)

విద్య.

విద్యయనలోకములోనిసమస్తవస్తుగుణస్వభావాదులఁ దెలిసికొనుట.

ఈవిద్యయనునది లేనిదే మనుజుఁ డభివృద్ధికి రానేరఁడు. ఇది కాఱు క్రమ్ముకొన్న చీఁకటుల ధ్వంసముఁ జేయు సూర్యునివగిది ప్రకాశిల్లుచుండును. విజ్ఞానమొదవించుచుండును. అపకీర్తి హరించుచుండును. సత్కీర్తి వృద్ధిఁజెందించుచుండును. ఇది మంచి, యిది చెడ్డ, యిదిన్యాయ, మిదియన్యాయమను సంగతుల నీవిద్యవలనఁ దెలిసికొనవచ్చును. పరోపకారాది బుద్ధులలవడును. నిరామయసౌఖ్యములు చేకూచుచుండును. ఇంకను నీవిద్యను ధనముతోఁ బోల్పఁదగును. కొన్నికొన్నికారణములచే సాధనముకన్న నీవిద్యాధనమే యధికమని చెప్ప

వచ్చును. ఏలయన? అధనమువలె నీవిద్యాధనము దొంగల చేతులc జిక్కదు. భోగాదులచే హరించదు. అన్నలు,దమ్ములుమొదలగుబంధుగులు మోసపురీతినైనను హరించనేరరు. దిక్కులేనిధనము రాజుస్వీకరించినటుల నీవిద్యాధనము స్వీకరింపనేరcడు. మఱియు నీవిద్యాధన మితరుల కెంతయెక్కువగా దానముcజేయుచుండిన నదితఱుగక యంతయెక్కువ వృద్ధిc జెందుచుండును. కాబట్టి యాధనముకన్న నీవిద్యాధనమే మిగుల గొప్పదియని చెప్పనగు.

ఈవిద్యయే, మనుజునకు ననువగునందము. స్వదేశము నందుమిత్రము. పరదేశమునందుcజుట్టము. ఇదియే సకల సుఖదాయిని.ఇదియే రాజవశ్యముcగలిగించును.ఇదియే దైవము.ఇదియేతల్లివలెc దన్నురక్షించుచున్నది.

తండ్రివలె శిక్షించి సన్మార్గమునc జొన్పుచున్నది. అనుకూలవతియగుభార్యవలె మనమునురంజింపcజేయుచున్నది. వేయేల? సర్వకాలమందుc గల్పతరువుమాడ్కి నన్నికోరికల నిచ్చుచుండెడి దీవిద్యయే!దీనినివర్ణించుటకు నలువకైనను దరముగాదు. కాబట్టి యిట్టి విద్యను మనమభ్యసించిన గౌరవించుటకుcదగినవారలము కాcగలము.

ఈవిద్య యఱువదినాలుగు తెఱcగులై భాసిల్లుచున్నది.వానినామధేయము లెవ్వియనిన?.

(1) ఋగ్వేదము (2) యజుర్వేదము (3) సామవేదము (అథర్వ4) ణవేదము (5) శిక్ష (6) వ్యాకరణము (7) ఛంద

ము (8) నిరు క్తము (9) జ్యోతిషము (10) కల్పము (11) పూర్వమీమాంసము (12) ఉత్తరమీమాంసము (13)పురాణము (14) ధర్మశాస్త్రము (15) గానము (16) కవిత్వము (17) దేవభాష (18) వ్రాఁతవ్రాయుట (19) చేతనాచేతనవిభాగము (20) జూదము (21) కళాశాస్త్రములేకకోకశాస్త్రము (22) ధనుర్విద్య (23) శకునము (24)సాముద్రికము (25) రత్నములఁ బరిశీలించుట (26) తేరునడపుట (27) నేర్పుగావండుట (28)గుఱ్ఱములనెక్కుట (29) మల్లశాస్త్రము (30) ధాతుగంధరసవాదములు (31) కాలముకానికాలమునందుఁబువ్వులు మొదలగువానినిఁబుట్టించుట (32) మొనకట్టు (పెట్టుదుమంద) (33)వాక్కట్టు(వాక్కనుమాటలాడకుండఁజేయుట) (34) ఉదకాగ్నులశక్తినిశమింగఁజేయుట (35) ప్రవాహమునాగించుట (36) రహస్యపుఁబనులందుఁ జమత్కారము(37)మహేంద్రజాలము(38)ఇతరులనుస్వాధీనముఁజేసికొనుటకై మూర్ఛఁబొందించుట. (39) ఘుటికలచేఁగోరికఁబొందుట (40) మోసములు (41)ఉండికము పడకుండ నుండుట (42) దొంగతనము (43) దూతకృత్యము (44) వేటాడుట (45) విహంగగమనభేదజ్ఞానము (46) చిత్రరువులవ్రాయుట (47) మణిమంత్రౌషధ్యములు (48) లోహకారకత్వము (49)సాలెపని (50) రథకారకర్మము (51) చర్మకారకత్వము (52) బొమ్మనుబగులగొట్టుట (53)కుటకారకర్మము (54) చేరము (55) జ్ఞానసామర్థ్యములు (56) అంజనభేదములు. (57) మేనరిపని (58) వ్యవసాయము (59) రాజమో

గాములతో వాదమునల్పుట. (60) లావుకకూర్మకుక్కుటమే షము మొదలగు పక్షిమృగములకుఁ దగవులాటఁ బెట్టుట. (61) వాక్యములచే సిద్ధిఁ బొందుట. (62) విరోధముచేఁజేయునుచ్చా టనోపసంహారంబులు. (63) పాశుపల్యము (64) స్వరముచేత వంచనముఁ జేయుట. అనునివి.

ఈవిద్యలనన్నిఁటినిఁ దెలిసికొని యుండవలెను. ఈయ ఱువదినాలుగువిద్దియలలో జూదము, దొంగతనము, మోస ము, మొదలగు చెడుగుల నాచరణమందువిడిచి మిగిలిన మం చి పనులను నాచరించుచుండవలెను.

మన మీ యఱువది నాలుగింటిని నభ్యసించుటకు వీలులేకపోయినను దుదకొకసర్వజనసమ్మతమైన మంచివిద్య నైన నభ్యసించి యందున విద్వాంసులముకావలయు. మనమ టులయినమొదల గురువరాదిజనులామోదమునుఁ బొందెదరు. మనతలిదండ్రులు మొదలగుచుట్టములానందించుదురు. విద్యా విశారదుఁడు దరిద్రుఁడైనను గౌరవమునకర్హుఁడు. విద్వాం సుఁడు కుంటివాఁడైనను గ్రుడ్డివాఁడైనను సుందరరూపవిహీ నుఁడైనను బూజ్యుఁడు. ఎటులనఁ? చెఱుకు, ఎన్నివంకలఁబో యినను మాధుర్యముండుటంబట్టి దానినిగ్రహించుచున్నా ముకదా. విద్యను నేర్వనివాఁడు సరసుఁడు కానేరఁడు. సరసుఁ డుకానివాఁడు మనుష్యుఁడే కాఁడుకదా. చక్కఁగా విద్య నే ర్చినవానివచనమొక్కటియైనను వినుటకు జనులుత్సహింతురు. కాని విద్యావిహీనునివచనమొకటిగాని పదిగాని వినుటకు

జనులుత్సహించరు. కారణమేమన? లోకమునఁ గాకులవాకులవినుటకుజనులుత్సహించెదరా? ఉత్సహించరు.కతమేమన? కాకరవములు కర్ణకఠోరము లగుటయే. మఱియుఁ గోకిలస్వనములనాలకించుటకు జనులిష్టపడుచున్నారా? ఇష్టపడుచున్నారు. కారణమేమన? పరభృతనినాదములు కమ్మనినాదములగుటయే! కాఁబట్టి వివేకులగుపండితులవచనములుసమాదరణీయములు.కుపండితాపండితవచనములు త్యాజ్యములు. కొన్నివేళలయందపండితులు మంచిమాటల వచించిన నవి గ్రహింపఁదగినవని తెలిసికొనుఁడు. భార్యయు, భర్తయుఁజక్కఁగా విద్యనేర్చి నీతియుతులై కలిసిమెలసి కాఁపురముఁజేయుచుండినపుడు వారికిఁగలయానందము మఱియొకరికిఁగలుగనేరదు.

ఇఁక విద్యనేర్వనివారికి, నాలుగుకాళ్ళులేని కొఱంత యొకటితక్క మృగములకును వీరికిని నంతరంబింతయును గాన్పింపదు. ఈవిద్యావిహీనులు మంచిచెడ్డలెఱుంగరు. లాభాలాభముల గుర్తెఱుంగరు. పెద్దలు చెప్పినబుద్ధినివిని తమతప్పులను దిద్దుకొనరు. విద్యావిహీనుఁడు మదనసమానసౌందర్యముకలవాఁడైనను యౌవనమధ్యస్థుఁడైనను మంచివంశమునందుఁ బుట్టినవాఁడైనను విద్యలేనికతన గుడ్డిగవ్వకైనను గొఱగాక యుండును. మోదుగపువ్వు, ఎంతసుందరముగానున్నను సువాసనలేనికతనఁగదా జనులు దానినిఁగనులఁగనుఁగొనరు. ధనమానయౌవనాదులీవిద్యాతిశయమువలననే

భాసిల్లుచున్నవి. కాని వేఱొకదానిచేఁ బ్రకాశించుటలేదు. చీఁకటిలోఁ గనఁబడనిపదార్థములు దీపమువలనఁగదా కనఁబడుచున్నవి. అటులనే యీవిద్యవలన మనకుఁదెలియనిసంగతులఁ గ్రమముగాఁ దెలిసికొనవచ్చును. సర్వవిధములను సద్యశమొసంగు నీవిద్యను జదివికాదె శంకరాచార్యులు ప్రసిద్ధికెక్కినది. ఆయన చరిత్రమించుకఁ దెలియఁబఱచెద.

శ్రీశంకరాచార్యులు చిఱుతప్రాయముకలవారైనను మంచిబుద్ధి నలవరించుకొని తల్లియందు భక్తికలవారై గోవిందపాదాచార్యులకడ విద్యాభ్యాసమొనరించి గొప్పపండితుఁడాయెను. అంతట వ్యాసరచితబ్రహ్మసూత్రములకు భాష్యమొనరించి 'భాష్యకారు"లని వాసిఁ గాంచెను. అంతట లోకమున వక్తృశిఖామణియై కవివరుఁడై యోగీశ్వరుఁడై యిప్పటికిని జగద్గురువని వన్నెకెక్కుచుండెను. వారిగ్రంథములు నీతిదాయకములు. వారివేదాంతమార్గ మనన్యసామాన్యము. వారెన్నఁడో విధివశులైనను నేఁటివఱకు వారిపావనజీవితము జనులకుఁదెలియుటయెటుల? విద్యవలననేకదా. కాఁబట్టి ప్రతివారును విద్యనేర్చి ధనముసంపాదించి వివేకముకలిగి సుఖముగా నుండవలెను. ఈవిద్యనేర్పుటకనువగునదేసమయమందనిన? ఐదేడులువచ్చినదిమొదలు పదునాఱు సంవత్సరములవఱకు విద్యనభ్యసించవలెను. కాఁబట్టి పైవిధముగ సకలజనసమ్మతమగు మంచివిద్యనునేర్చి విద్వాంసులై మనము గౌరవభాజనులముగుదము. [illegible]

తే. గీ. "విద్యయొసంగును వినయంబు వినయమునను
బడయుఁ బాత్రత పాత్రతవలన ధనము
ధనమువలనను ధర్మంబు దానివలన
నైహికాముష్మికసుఖంబు లందు నరుఁడు."

సత్యము.

సత్యమనఁగా నితరులచేఁ జెప్పబడినదికాని వినినదికాని తానుజూచినదికాని యున్నదానిని నుడువుటయే.

ఇటులఁ జెప్పఁబడినవిషయమందును, వినినవిషయమందును, గనినవిషయమందును, బుద్ధిపూర్వకముగాఁ దాఱుమాఱుగా లేనిపోనివి కల్పి చెప్పుట యసత్యమనబడు.

ఈయసత్యముఁ బలుకువా రవినీతులు. వీరు చెప్పువాక్యముల నెవరును విశ్వసింపరు. విశ్వసింపకపోవుటవలనఁ దమకావశ్యకములైన పనులన్నియుఁ జెడిపోవును. చెడినతోడనే యలజడులఁ జెందుదురు. చెందినవెంటనే డెందమునం దనేకవిధములఁ గుందుచు దరిఁగానక యుండుదురు. దీనివలనఁ గ్రమముగా మనోవ్యాధి జనించఁగలదు. ఈమనోరోగమువలన మృతిఁజెందినఁ జెందవచ్చు. ఈయసత్యమాడువారు ఘోరనరకవాసులై యుందురు. "అసత్యమాడుట బ్రహ్మహత్యతో సమాన"మని పండితప్రకాండులు నుడివిరి. తన్నెవ్వరైన నొకధర్మవిషయమును గురించి [illegible]

గతి తనకుఁ దెలిసియు నూరకుండువాఁ డసత్యదోషమునందర్ధ భాగఫలముఁ బొందఁగలఁడు. వీఁడును గౌరవార్హుఁడు కాఁడు. అసత్యమనిత్యముకాన మనమెట్టిసమయమునం దనత్యమాడ కూడదునరిగదా మనము వీక్షించుచుండఁగాఁ బరులు కల్ల లాడుచుండినయెడల నాపాడుబాటనుండి వారినిఁ దప్పించుట కు యత్నించుచుండవలెను. ఒక్కొక్కసారి యసత్యవాదిత్వ మువలన లాభముఁబొందిననుదుదకది యశ్రేయస్సునకు కారం బగు. "ఆడి తప్పరాదు, పలికి బొంకరాదు." సత్యమాడినందువల న లాభమువచ్చినను నష్టమువచ్చినను సంతోషించుటయే సత్పురుషుని లక్షణము. కాన నసత్యమాడుట యేరికైనను నెప్పుడైనను మంచిదికాదు.

సుజనుఁడొకఁడు ధర్మసందేహముకలిగి దానినిదీర్చు కొనుటకై పండితమండితంబగుసభకువచ్చి తనమదినున్నసం దేహముఁ దీర్పుఁడని యాకోవిదుల నడిగెను. అంతట నావిప శ్చితులఁడాతఁడడిగినదానికు త్తరమొసఁగఁబూనియు లాభము కలుగుననికాని, పిసినితనమువలనఁగాని, పక్షపాతముచేఁగాని ధర్మవిరుద్ధముగాఁబలికినయెడల వారనృతదోషఫలమును బొం దుదురు. కాన నున్నసంగతి చెప్పితీరవలయును. ఇదియేసమంజ సము.

సత్యమునకుసాటియైనధర్మము వేఱొకటిమంచిదికానంబడ దు. సత్యమాడుచుంటిన మనమున భీతియుండదు. రమణీయము గనుపడును. వివేకులు సంతోషించక యుండరు. కాశి మొదలగు

పుణ్యతీర్థముల సేవించిన నెంతఫలముకలదో యంతఫలముకల
దు. నాలుగువేదములను, వానియంగములను బఠించిననెంత
పుణ్యముకలదో యంతపుణ్యము కలదు. సత్యసంధత వలనఁ
గోపము, కామము, లోభము. మదము, మాత్సర్యమనునీయ
రిషడ్వర్గము నడఁగుచుండును. ఓర్పు, వినయము, శమము,
మొదలగుసుగుణములు చేకూరుచుండును.

ఇదిగాక మన యార్యులీసత్యమునునొకతపస్సుగా గ
ణనఁజేసిరి. ఈతపమునాచరించినవారి కిహలోకమునే సమస్తై
శ్వర్యములు కలుగుననియుఁ బరమున స్వర్లోకము నివాసము
కాఁగలదనియు వచించిరి. "సత్యమేవజయతి, నానృతం" అ
నఁగా "సత్యమేజయించుచున్నది, అనృతముజయించుటలే"దని
యుపనిషత్తులు పలుకుచున్నవి. ఒకపరి మనమనములకు సత్య
మాడుటవలనలాభము లేక నష్టమున్నటులఁదోఁచినను దుదక
ది శ్రేయస్సునకు మూలకంబుగాఁ బరిణమించును. నిత్యము
సత్యమును బలుకువారు మృతజీవులు కాఁగలరు.

అటులమృతజీవులై వాసిఁగన్నవారిలో నొకనిఁజెప్పెద
మున్నాహరిశ్చంద్రమహారాజు సత్యమాడుటయందుని
రుపమానుఁడని భూతలమున వాసిఁగాంచియుండెను. అంత నిం
ద్రలోకమున, మునులు సింహాసనాసీనులై యుండ నాయింద్రుఁ
చే, భూతలమున నెల్లప్పుడు సత్యమాడు వారెవరని ప్రశ్న
వచ్చెను. దానికి వసిష్ఠుఁడను నొకముని హరిశ్చంద్రుఁడని యు
త్తరమొసఁగెను. అంతట విశ్వామిత్రుఁడు క్రోధోల్లసితమూ

గ్రియై యతఁడు కాఁడని దృఢముగాఁ జెప్పెను. అంతట నా మునులిద్దఱికిఁ గలహము క్రమముగాఁ బెరిగెను. అంత నిద్దఱు కొన్నిపంతముల నేర్పఱచుకొనిరి. విశ్వామిత్రుఁడు తనపంతము గెలువవలయునని యనేకోపాయములాలోచించి యింద్రుని వీడ్కొని యా హరిశ్చంద్రమహారాజుదరికివచ్చి "నేయజ్ఞము చేయఁదలచితిఁ గాన నీవు నా కేనుఁగుపై నెక్కి గవ్వఁబైకెగరవేసిన నెంతయెత్తుండునో యంత యున్నతము గల ధనరాశినిప్పింపవలయు" నని కోరెను. దానికా రాజంగీకరించి ధనము నిచ్చివేసెను. అంత నాగాధేయుఁడు తిరిగి యా రాజుసమీపముననే యాయర్థము నుంచెను. అంత నా రాజు విశ్వామిత్రుని సంభావించి పంపించెను. తరువాత నీముని తనయాశ్రమమున కరిగి దుష్టమృగములను సృజించి యా రాజును దనసమీపమునకు రప్పించుకొనెను. మాతంగకన్యలసృష్టించి యధర్మంబునకుఁ బాల్పడి మమ్ము వివాహమాడుమని కోరుండని చెప్పి యా రాజుసమీపమునకు వారినిఁ బంపించెను. వారామునివచించినటులనే యా రాజును వివాహమాడఁగోరిరి. అంత నా రాజధర్మ్రాబని తఱిమివేసెను. ఆసంగతి నీముని విని, కినిసి, యదలించి, మాయోపాయమున నాతనిచే రాజ్యము దానముగాఁ గైకొని యా రాజును సకుటుంబముగాఁ గానమునకంపెను. మఱియుఁ దానిదివఱకు దాఁచికొనియున్న ధనమును దీసికొనివచ్చుటకై వారివెంట "నక్షత్రకుఁడను తనశిష్యునిఁ బంపెను. ఆ నక్షత్రకుఁ డనేకవిధంబుల వారినిఁ గష్టపెట్టెను. దాని కీరా

జు సహించెను. అంతనానక్షత్రికుఁ డారాజయొక్క భార్య నమ్మించెను. ఆతనికుమారునిఁ జంపించెను. మఱియు నారాజును కూడ నమ్మెను. చక్రవర్తియగు నీహరిశ్చంద్రుని కాటికావలివానికిఁ గొలువుగానిగాఁ జేసెను. ఆనక్షత్రికుఁ డనేకవిధముల నీరాజున కసత్యమాడుమనిబోధించెను. అది నిష్ఫలమాయెను. తుదకా రాజుచేతనే యతనిభార్యను లేనిపోని నెపములఁబెట్టి చంపింప సమకట్టెను. ఆతఁడు తన యజమానుని యాజ్ఞానుసారముగాఁ దనభార్యయని తలఁచక ఖడ్గము చేఁగొని యావధకార్యము నెఱవేర్పఁబోవుతఱి విశ్వామిత్రుఁడు వచ్చి "హరిశ్చంద్రా! ఊరుకొనుము. నీవొక యసత్యమాడిన నీకష్టములన్నియు నీక్షణముననే పాపఁగల" నని చెప్పెను. దానికారాజు "స్వామీ! సంతసించితి. మీరనిన పగిది నేనసత్యమాడఁదలంచిన యెడల నిన్నికష్టముల ననుభవించ కుండెడివాఁడను. నే నాయసత్యదోషమున కోడిగట్టి లేకయే యిట్టి యిక్కట్టులఁ బొందుచుంటిని. కాన దయచేసి యిచటనుండి వెడలుఁ"డని చెప్పి తిరిగి తత్ప్రయత్నమాచరించుచుండ బ్రహ్మవిష్ణుమహేశ్వరులు వచ్చి యావనినాపి "నీసత్యవ్రతమునకు మెచ్చితిమిగాన వరములఁ గోరు" మని పలికిరి. అంతట నామూగురుమూర్తులు వారుకోరినవరములిచ్చి కుమారునిబ్రతికించి తిరోధానమైరి. అంత విశ్వామిత్రుఁడు కూడ నాతనిదృఢసత్యవ్రతమునకు మెచ్చుకొని యిదివఱకుఁ బంతమున వచించినపగిది తనతపమునం దర్ధభాగము ధారవోసి యా

తనని గ్రిహస్థుని సార్వభౌమునిఁజేసి చక్కఁగా నాశీర్వదించి చనెను.

పరీకించితిరా? ఎన్నికష్టము లనుభవించినను సత్యము మాత్రము విడనాడక పోవుటవలనఁగదా యాగాధేయుని శాపము నందరభాగఫలముఁ బొందఁగలిగెను. బ్రహ్మర్షులు పదవుల నాసత్యముచేతనేకదా యీరాజు పొందినది. అదిగాక యీమహారాజు "సత్యహరిశ్చంద్రుఁ"డని యిప్పటికిని బ్రసిద్ధిఁ జెందియున్నాఁడు "సంత్యవద సత్యాన్న ప్రమదితవ్యం" అనఁగా "సత్యము చెప్పుము, సత్యమును మఱువకు" మని ప్రాఁబలుకులు పలుకుచున్నవి. తనయుడమానునికి నిష్టమైనను, సత్యమునే చెప్పవలయునుగాని యిష్టమగునని యెంచి యసత్యముఁ జెప్పకూడదు. సాధుస్త్రీల యందును, బీదవారల వివాహము లయందును, మొదలగుసమయములందసత్యమాడినను దోషములే,, దని కొందఱు పెద్దలు వక్కాణించిరి. ఈ యాధారమువలనఁ జీటికి మాటికి నసత్యమాడుట శ్రేయమో దాయుక మనితలఁచెదరేమో? అటులఁ దలఁచుటతప్పని మున్మాటిని సమ్ముఁడు. ఈసత్యమువలన సమస్తసత్కర్మములు కరతలామలకములుగా నుండఁగలవు. కాన మనమందఱము సర్వజనసన్నుతమగు సత్యమును బల్కుచుందము. ఆపదలకాకరంబగు నసత్యమును విడనాడుదము.

క. నడవడియను మున్నిటిం
గడచఁ బెట్టంగనోడ కరణిం దగి తా

నోడఁగూడునని సత్యము
గడచినగుణమింక నొండు గలదే? యరయన్॥
(భారతము)

శాంతము.

శాంతమున నోర్పుగా నుంచుట.

శాంతమనునది సర్వోత్తమమైనది శాంతముఁదాల్చిన వాఁడు క్రతు సహస్రంబుల నొనరించినవానికంటె నధికుఁడని చెప్పఁబడు. ఇతరులు తనపయి నలిగినను మగుడ నలుగకయుఁ దిట్టలఁ దిట్టిన నవి విని విననియట్టుల నటించి యెదురు మాటలాడకయుఁ, బరిభవకరములగు బనులఁ దాఁబొందిన నవి డెందమందు విచారింపకయు నుండువాఁడు శాంతుఁడనఁబరగు. పాపము మనుజులు శమము విడనాడిన విపత్తులఁబొందఁగలరు. నీతిభగ్న రహితంబగు రాజ్యంబును, నిర్లక్ష్యంబగు సంపదయు, శమములేని తపసియొక్క తపమును, భిన్నమైన కుంభమం దుదకమునుంచుటయే యగును. ఓర్పులేక పనులనారంభించిన యెడల నవి నిష్ఫలములగును. అదిగాక హానియుఁగూడ సంప్రాప్తించును. మనుజుఁడు శాంతము వీడిన కొలఁది కోపమధికమగుచుండును. కోపము హెచ్చుగుచున్న కొలఁది వానికి వాక్పారుష్య మెక్కువయగుచుండును. క్రమముగా క్రూరత్వము సన్నిహితమగును. అల్పములగు కుక్కలు క్రోధవశులై నే

నుఁగును జూచి మొఱఁగుచుండ నాద్వీప మాయఱవులు విని యు విననియట్లు నటించి తనత్రోవను జనుటలేదా? మొఱుగు చుండుకుక్క లాకరిని నిందకయైన బాధించినవియై లాభమే మైనఁబొందినవా? నోరునొచ్చుటతప్ప లాభ మేమియుఁ బొంద లేదనికదా చెప్పవలెను.

కాన శాంతుఁడు సహించుచుండవలెను. ఈయోర్పుఁగలిగినవాఁడు సకలజనులఁ జక్కఁగాఁ బరిపాలించు ప్రభువుతో సమానుఁడని చెప్పవచ్చు. వీఁడే శ్రీమంతుఁడు. ఎవరయినను మంచినిఁగోరెదరేని వారీశాంతమును దాల్చియుండవలెను. ఈశాంతము వహించుటవలన సౌఖ్యములఁబొందఁగలరు. "శమస్తపః" యని వేదములు వాకొనుచున్నవి. కాఁబట్టి ప్రతిమనుజునకిది యాచరణీయంబు.

ఈశాంతమువలన వృద్ధికివచ్చినవారలు చాలమంది కలరు. వారిలో నొకనిఁజెప్పెద.

సకలజనానందకరుఁడును, ధర్మమార్గ తత్పరుఁడును, సత్యవాదియు నగుధర్మరాజు తనపెదతండ్రి కుమారులగు దుర్యోధనాదులప్రోత్సాహమున ధృతరాష్ట్రునిచేఁ జక్కఁగాఁజూడఁబడకపోయినను గినియఁడాయె. వారు తనతమ్ముఁడగు భీమునికి విషాన్నముఁబెట్టించినను శాంతమును విడనాడలేదు. మఱియు నతనిని పాశములచేఁగట్టించి గంగలోఁబాఱవేయించినను గినుకఁజెందఁడాయె. తమ్మునా ధార్తరాష్ట్రులు రాజ్యమునుండి వెడలఁగొట్టించినను నిదానము మానలేదు. మధ్య

వర్తుల ప్రోత్సాహమునఁ దనకువచ్చిన యర్ధరాజ్యమును శకునిమొదలగువారిచే జూదమాడించి యన్యాయముగాఁ గైకొనినను నోర్పును విడనాడలేదు. తుదకుఁ దమకు ధర్మపత్నియగుద్రౌపదీదేవినిఁ గుత్సితులగుదుశ్శాసనాదులు కొప్పుపట్టికొని బటబటనీడ్చుకొంచు గురువరులచేతను, గురువృద్ధులచేతను రాజులచేతను నిండియున్నసభకుఁ దీసికొనివచ్చినను శాంతమునువిడనాడలేదు. అంత నాదుర్యోధనాదు లామానినీమణినిఁ దుచ్ఛమగుసంభాషణ నాడుటవినియుఁ గూడ నాధర్మరాజు శాంతమును వీడలేదు. మఱియు నాదుర్యోధనాదులామెయడిగిన ప్రశ్నలకుత్తరమియ్యక వస్త్రాపహరణముఁ గావించుచు "నీమగలిక్కడనేయున్నారు. వారు పౌరుషహీనులుగాఁ గనుపడుచుండిరి. అట్టివారల నీవుచేపట్టఁదగదని చెప్పుచు మానభంగమొనరించుచుండిరి. దానిని విని యతని యనుజులగు భీమాదులాగ్రహావేశపరవశులయి "యిప్పుడే యీదుర్మదాంధులఁజంపి విడిచెద"మని దిక్కులుపిక్కటిల్లు ఘోరరవముతోఁ బలికిరి. అంత నాధర్మరాజు తానుకినియక వారికిఁ "దమ్ములారా! ఇది సమయముకాదు. ధర్మవిరుద్ధముగా నొనరించకుఁ"డని సామవాక్యములఁ జెప్పి వారినిఁ గ్రోధరహితులనుగాఁ జేసి కానసములకు సతీభ్రాతృసమేతముగాఁ జనెను.

విలోకించితిరా! అట్టిమహాపత్సమయములం దోర్పును వీడక యాధర్మరాజుండెను. కాని ఘోరపములును బాధాకర

ముఖ్యముగ నీ వనముఁ దానుపొందినపుడు ధర్మరాజువలె శాంతముఁదాల్చి మిన్నకుండినవారలు కలరా? లేరు. లేరని నొక్కి వక్కాణించవలయును. ఇట్టియసాధ్యమగునోర్పు నవలంబించుట వలననే యాధర్మరాజు కాలక్రమమున శత్రువులనందఱఁ జంపి సార్వభౌముఁడై సకలసామంతులును, జనపదములును, ధర్మముగాఁ బరిపాలింపఁ గలిగెను. మఱియు నాయమనందనుఁడు శాంతమువహించుటవలనఁగాదె "యజాతశత్రుఁ" డని యన్వర్థనామమును బడసెను. అతనికీర్తి శాంతమునఁ దిప్పటికి దశదిక్కులఁ దేజరిల్లుచున్నదికదా. కాఁబట్టి మనము, కష్టములఁబొందినను నోర్పునువిడనాడకయుండుదము. మఱియు దీనిచే మనపనులఁ గొనసాగించుకొనుచుందము.

క. పగులేమేలిరిపోనిచ్చిన
సగరా! యప్రియమునకు సమంబులు గదా
యగుమంచు నపకీర్తియునికి
పరాయణము పరమధర్మ ఫలములకెల్లన్.

— • —

వినయము.

వినయముగాఁ బెద్దలసన్నిధిని నణకువగా నుండుట.

పిన్నలకుండు వినయశిక్షవలన మంచిగుణములు కలుగునని పదిమంది యెఱుఁగుదురు కదా. దానివలన సకలసుజనమనోరథము విన యమునకే యుండును. ఈవినయమువలననే జనుఁడు తాఁ దలఁచినపని

నిచ్చెనలు వేసికొనఁగలఁడు. వినయములేనివాఁడు పలు నెంజిలు
లకు నోడిఁగట్టవలసివచ్చును. మంచి కొలమునందుఁ బుట్టినానని
గర్వముచెందక యడఁకువ కలిగి యుండవలెను. విద్యావంతుల
లోఁ దాను మొదటివాఁడై వాసిగాంచినను నడఁకువవిడిచి
మితిమీఱి యుండుట మంచిది కాదు. అడఁకువగలిగినవాఁడు వి
ద్యావిహీనుఁడైనను గౌరవార్హుఁడు కాఁగలఁడు. కురువేరు మా
చుటకు సొబగుగా నుండకపోయినను సువాసన యుండుకతన
గౌరవభాజన మగుచున్నదికదా. అడఁకువగలిగిన నెటువంటి
పనులైనను సాధింపవచ్చు. వినయముగలవాఁడు శత్రువుచేత
ను గీడుఁబొందనేరఁడు. గొప్పవారలయనుగ్రహమునకుఁ బా
త్రుఁడు కాఁగలఁడు. విద్యతోఁబాటు వినయముగలిగిన నెక్కు
వ ప్రకాశమానుఁడై భూజనులచే భూరిగఁ బొగడ్తఁగాంచు
చుండును. సహజసౌందర్యమునకుఁ దగినట్టుండఁ దళతళయను
మంచివస్త్రములను ధరించిన నదియెక్కువ ప్రకాశించుట మనమీ
క్షించుట లేదా? ఈసుగుణగణముల నొసఁగు వినయము మాత్ర
ముఁ డవలంబించును. కొలఁదివారలు విద్యాసామర్థ్యములు లే
కపోయినను పెద్దలసన్నిధినైన నడఁకువగా నుండక నిక్కుచుం
దురు. రత్నాకరుఁడగు సముద్రుఁడు జలమెంతయధికముగాఁ
గలిగినను మితి(చెలియలికట్ట)మీఱక మరల వెనుకకుఁ బోవు
చుండుటయు, వాగు కొంచెమునీరెక్కువకాఁగానే మితిమీఱి
నాశనమవుటయు మనము చూచుచున్నాము కదా. అటులఁ
పెద్దలదగ్గఱ నిక్కుచుండుట గావమని సువినయ సంపత్తులు

తలఁచుదురు. కాని యదివట్టిభ్రమయని నమ్మరు. దుర్జనుఁడు వినయవిరహితుఁడై కన్నులఁ బైకిజూచుచుండును. సజ్జనుఁడు సుగుణములచే నిండుకొనియున్నను దలనువాంచి వినయముగాఁ జూచుచుండును. లోకమునఁ గొమ్మలులేనిమోడు నభమువంకఁజూచుటయు, సుమనోమనోజ్ఞంబులగు ఫలసుమాదులనిండుకొనియున్నతరువు తమశాఖల నొంచికొనియుండుటయు మనమీక్షించుటలేదా? కాఁబట్టి యటులనుండుట స్వాభావికమే. తాను ధనవంతుఁడైనను విద్యావంతుఁడైనను దరిద్రునిఁగాని విద్యావిహీనునిఁగాని చూచి నవ్వకూడదు. నవ్వినయెడల వారునింకొకపరి మనలఁజూచి రెట్టింపుగా నవ్వఁగలరని తెలుసుకొనుఁడు. మూరెఁడు పెరిఁగి బారెఁడు క్రుంగుటయేల? మిత్రులారా! "అత్యుచ్ఛ్రియః పతనహేతుః" అనఁగా "నెక్కువ పెఱుగుట విఱుగుటకొఱకె" యనివినలేదా? కాననెవ్వరైన నెప్పటికైనను నిక్కియుండుట మంచిదికాదు. లోకమున మానవులువినయమునఁ జెప్పుమాటలవినుచుందురుకాని భయమున వచించుమాటలు వినుచుందురా? వినరు. ఆవు యొక్క పొదుగును దిన్నగాఁబిసికినయెడలఁ బాలిచ్చునుకాని దానినిఁ గోసివేసినఁ బాలివ్వఁగలదా? ఈయదు. కాన వినయపూర్వకవచనములు విరోధి సాధనభూతములు. ఈవినయమే సర్వత్రసాధకము. వినయములేక పెద్దల నవమానించినవారలు కష్టములఁబొందఁగలరు. తనకిదివఱకున్న కీర్తియుఁ గూడఁ బోవును.

ఇట్టుల విషయము లేక పెద్దలనవమానించి చెడిపోయిన వారలు కొందఱు కలరు. వారిలో నొకనిఁ జెప్పెద.

యయాతియను నొక మహారాజుండెను. ఆయన, దేవయానిశర్మిష్ఠలను వివాహమాడియుండెను. ఆతఁడు జనులను జక్కఁగాఁబరిపాలించె. అనేకయాగము లొనరించెను. లెక్కలేనిదానములఁ గావించెను, అంత గుమారునిబట్టాభిషిక్తునిఁ జేసి వనమున కేగి నిరాహారుఁడై చాలఁగాలము తపమాచరించెను. ఈతఁడు చేయని సత్కార్యమింకొకటిలేదని చెప్పవచ్చు. ఇటుల మంచిపనులఁ జేయుటవలన నీమహారాజునకు స్వర్గలోకము నివాసముగా లభించెను. అచ్చట నింద్రునిచే సత్కారముల నీమహారాజు పొందుచుండెను. అంత నాస్వర్గలోకమున కధిపతియగు దేవేంద్రునకు, నీమహారాజునకు, నీక్రిందివిధముగా సంవాదమాయెను.

ఇంద్రుఁడు—రాజా! నీవెవ్విధ న రాజ్యంబుఁ బరిపాలించితివి?

యయాతి—సుఖంబుగా ధర్మముగా రాజ్యంబుఁ బరిపాలించితిని.

ఇం—ఓరాజా! ఏమితపస్సుఁ జేసితివి? నీవిదివఱకే బ్రహ్మలోకసుఖంబనుభవించి యిచటికివచ్చినాఁడవు. సామాన్యమా? నీతపస్సుఁజూడ దుష్కరమైనదిగానున్నదే!

య—అవును. ఇంద్రా! దేవతలలోఁగాని మహామునులలోఁగాని యక్షులలోఁగాని రాక్షసులలోఁగాని నాతోఁస

మానముగాఁ దపమొనరించినవారు కానరారు. వారినందఱిని మించినదుష్కరతపము నేనాచరించి యుంటిని. నాకు నేనే యుపమానము.

ఇం— చాలుఁజాలు. నీగ్రంథముఁ గట్టిపెట్టుము. నీతో సమానముగాఁ దపమొనరించినవారు మహామునులుగూడఁ గారుఁగా? ఏమినీతపోభిమానము!. ఈయభిమానమువలన గొప్పవారల నవమానపఱచితివి కదా. సరిసరి. నీవిఁకఁ బుణ్యలోకంబున నుండఁదగినవాఁడవు కావు. సత్వరమే మనుష్యలోకమున కరుగుమని తఱిమివేసెను.

ఆలోకించితిరా! ఆయయాతిమహారాజు తానే మంచి రాజనియుఁ దానాచరించినతపమే మిన్నయనియుఁ దలఁచి దేవేంద్రునితో వినయములేక యహంకారముగా మునులు మొదలగుగొప్పవారల నవమానపఱచుచుఁ బలికినందున కదా సకలసుఖములకుఁ దల్లియిల్లగుస్వర్లోకంబునుండి దుఃఖముల కునికిపట్టగుమనుష్యలోకంబునకు వచ్చినది. కాన నెవఁడైనఁ దానెంతగొప్పవాఁడైనను జననీజనకులసమక్షమునఁగాని గురువరాదిశ్రేష్ఠులయెదుటఁగాని ప్రభువులదరియందుఁగాని నిక్కుచు మాటలాడఁగూడదు. మఱియు వారిసమీపమున మిక్కిలి వినయముకలిగి యుండవలెను. కపటవినయమున నటింపఁ గూడదు. ఒకవేళ నటులనటించినను వివేకవంతులు తెలిసికొనఁగలరు. ఆ తఱిఁగీడులు మూడఁగలవు. కాన మనము పిన్ననాఁటనుండి యీకపటము లేని యడఁకువ నభ్యసించుచుం

డినఁ గ్రమక్రమముగాఁ జక్కఁగాఁ బట్టుఁవడును. కాని పెద్ద వారమైనతరువాత వినయమభ్యసింపవలయునని నంతగాఁ బట్టుపడదు. "చెట్టైయొంగనిది మ్రానైయొంగునా?" కాన మన మీబాల్యదశనుండియే వినయమభ్యసించుదము. అటుల న భ్యాసమొనర్చినయెడల సకలసంపదలు మనలఁజేరనపేక్షించుచుండును.

క. వినయమె కీర్తినిచ్చును
వినయమె పృథులాభములను వేగమె కూర్చుఁ
వినయమెజగమున నన్నులిఁ
గనుగొనఁగాఁజేయుఁగానఁ గ.

సహవాసము

సహవాసమనఁగాఁ గూడియుండుట. అనఁగా నొకనితో నొకఁడు కలిసియుండుటయే.

ఈసహవాసమువలనఁ గీర్తియు, నపకీర్తియు, లాభము, నష్టము, మంచి, చెడ్డ, కష్టము' సుఖము, గౌరవము, పరిభవము. మొదలగునవియన్నియు సంప్రాప్తించు. మనమెటువంటివారలతో సహవాసముఁజేసిన నట్టిగుణము లలవడును. అనఁగా మనముదుర్జనులతో సహవాసముఁజేసినయెడల నపకీర్తియు, నష్టముఁ, గష్టము, నవమానములోనగుచెడుగుణములుకలుగును. ఇఁకసజ్జనులతో సహవాసమొనర్చినఁ గీర్తియు

లాభము, సుఖము, గౌరవము, మున్నగువానినిఁ బొరయఁగలము. మన మితరునితో స్నేహ మొనరించఁ దలఁచిన యెడల ముందుగా వాని నడవడి, బుద్ధి, వీనిని గమనించి యవి మంచివై మనకన్న నెక్కువ సుగుణములున్న, వానితోడఁ దప్పక చెలిమి చేయఁదగును. సమానముగా నున్నను జేయవచ్చు. తక్కువ వానితో మాత్రము స్నేహము సేయఁగూడదు. జలము చవిటినేలలోఁ బడిన నుప్పునీరగునటులఁ జెలిమి దుష్టులతోఁ జేసిన దుర్గుణములు కలుగును. ఉదకము మంచి రేవడి నేలలోఁ బడిన మంచినీరగునట్లు చెలిమి శిష్టులతోఁ జేసిన సద్గుణములు కలుగును.

మిక్కిలి బొక్కసము కలవాఁడు బీదవానితోఁ జెలిమిఁ జేయఁడు. అటులనె విద్యావంతుఁడు విద్యావిహీనునితో, రణశూరుఁడు భీరువుతో, నుదారుఁడు లుబ్ధునితో సహవాసముఁ జేయఁడు. ఇది లోకస్వాభావికము. మంచినీరు గలిగిన మహానదులు నింద్యార్హము గు క్షారజలమును గలిగిన సముద్రమునఁ గలియుటవలనఁ గదా యవి కూడ క్షారజలము కలవియైనవి. అటులనే సత్పురుషులు దుర్జనులతో సహవాసముఁ జేసిన కొలఁది దినముల కా కుమాల గుణములు వీరికిఁ గూడఁ బట్టువడును. కాన దుర్జనసహవాసము గర్హ్యము.

ఇఁక మనుజునకు సజ్జనమైత్రిత్వముతో సమానమైనది వేఱొకటి మంచిది కానంబడదు. మఱియు దానితో సాటిగా సహవాసముఁ జేయునదియు లేదు. మూర్ఖుఁడు, మనము పాప

కర్మముల నెక్కువగాఁజేయుచుండిన నాసమయమునం దీసజ్జనమిత్రుఁడు వారిదరిఁజేరి వారిమనమునకుఁ బలుతెఱఁగుల బోధఁజేసి యాపాపపుఁబనుల నుండివిముఖులనుగాఁ జేయుచుండును. పుణ్యకార్యములఁజేయఁ బ్రోత్సాహమొదవించుచుండును. వారిక్షేమమునకై యనేకవిధముల నాలోచించు చుండును. తప్పులనుదాఁచి యొప్పులను బ్రకటించుచుండును. వారెక్కువగా నుత్తలపాట్లుపొందుచున్నప్పుడీసన్మిత్రుఁడు తన మిత్రులతోవచ్చి తనకుఁజేతనైనంతసహాయముఁజేసి మిత్రులచేఁ జేయించి వారిని సుఖభాగులుగాఁ జేయుచుండును.తమ మిత్రులకెట్టివిపత్తులువచ్చినను వానికిభయపడి సహవాసముఁ జాలించుకొనక సహాయముఁజేయువాఁడే సన్మిత్రుఁడు. సుజన మైత్రి మొదటఁ గొలఁదిగానుండి క్రమముగావృద్ధిఁజెందును. సుజనులుతాము ధనవంతులైనను విద్యావంతులైనను సుగుణములనేపరిధానములుగాఁ జేసికొని బీదవారలతోనైనను సహవాసమొనర్పఁగలరు. వీరుసహవాసమొనరించినపిదప క్షీరనీరన్యాయముగాఁ గలిసియుందురు. సుజనులు తమమిత్రులు మొదట నుచ్ఛదశలోనుండి దైవవశమున నైచ్యపుదశకు వచ్చినను దానిని సరకుసేయక వారినిగౌరవించుచుందురు. కాఁబట్టియెఁ చెడి స్నేహితునింటికిఁ బొమ్మను లోకోక్తి నేఁడు పుట్టినదికాదు.

ఇట్టులఁ దమమిత్రులు తక్కువవారని తలఁచక వారి సుగుణములనే ముఖ్యములుగాఁ జేకొని గౌరవించినవారు

పూర్వులలోఁ గొందఱు సుజనులుకలరు. వారిలో నొకనిఁ జెప్పెద.

కుచేలుఁడనునొకబ్రాహ్మణుఁ డుండెను. ఈతఁడు బాల్యమునఁ గాశిలో సాందీపులవారివద్ద శ్రీబలరామకృష్ణులతోడ విద్యాభ్యాసమొనరించెను. తదుపరి గొప్పవిద్వాంసుఁడాయెను. ఆసాందీపులవారిసమీపమునఁ జదివికొనినదినముల నీబలరామకృష్ణకుచేలు రన్యోన్యమిత్రత్వముతో నుండిరి. అంతట వారివారి గృహములకుఁజనిరి. ఈకుచేలుఁడు మిక్కిలి పేదయైనను ధనాశచే యాచనకై తిరిగెడివాఁడుకాఁడు. భగవద్భక్తుఁడు. తనకున్నదానితో సంతోషమందెడివాఁడు. సద్గుణములుకలవాఁడు. ఈతఁడొకసతీమణినివివాహమాడెను. ఆమె వలనఁ గ్రమముగా సంతానమెక్కువగాఁ గనెను. కాని యీ కుచేలుఁ డీసంసారమునం దంతప్రీతిగానుండెడివాఁడుకాఁడు. అందువలన నింటిసమాచారముల విచారించకుండ నుండెడివాఁడు. అట్లు తన పెనిమిటియుండుటఁజూచి యాపిల్లలనూఱడించుచుఁ దానన్నముఁజాలించుకొనియైనను నాబిడ్డలకుఁ బెట్టుచుండెడిది. ఇటులఁ గొలఁదికాలమైనతరువాత నాపిల్లలు తమతల్లిని మంచిమంచిదుస్తులను, రుచ్యములగునాహారపదార్థములను దెచ్చియిమ్మని పలుతెఱంగులబాధింపఁ జొచ్చిరి. అంతట నామె తనపిల్లలపోటుఁబడఁజాలక తపమునుజేసికొను భర్తసమీపమునకరిగి యిటులఁ బలికెను. "నాథా! మీరా తపమునుజేసికొనుచు నింటిచిగిలి సంటించుకొనక పోతిరి.

పిల్లలా యితరులబిడ్డలఁజూచి వారివలె మాకును జేయూఁడని నన్నుఁదంటాలుపెట్టుచుండిరి. దారిద్ర్యమా యమితముగా నుండె. నేనా మీకుఁజెప్పునంతదాననుగాకపోతిని. చెలిమియా మీకు శ్రీకృష్ణునితోడనయ్యె. కాన నార్తజనవత్సలుఁడగు నాకృష్ణునియనుగ్రహమున మనదారిద్ర్యమును బోఁగొట్టి న న్నీబాధలనుండి తప్పింపుఁ"డని దీనముగాఁ బ్రార్థించెను. అంతట నాకుచేలుఁడు తనసతియొక్క దీనస్వరమునువిని తప ముచాలించి "దారిద్ర్యముఁబాపుకొనుటకై భగవదవతార మును,నాబాల్యస్నేహితుఁడును నగు నాశ్రీకృష్ణునిసందర్శించి వచ్చెదను. రిక్తహస్తములతోనేగఁగూడదు. కాన పండో, పూవో, నీరో, యేదియోపుచ్చుకొనఁదగిన యొకవస్తువును దెచ్చి యి"మ్మని యడిగెను. అంత నామె సంతసమందుచు నటుకులనాతనిచినిఁగినయుత్తరీయపుఁగొంగునఁగట్టి ముడివే సెను. అంతట నతఁడటనుండి బైలుదేఱి యాశ్రీకృష్ణమూర్తి యింటిబహిర్ద్వారమును బ్రవేశించెను. అచటనుండు కావలి వాండ్రందఱు చినిఁగినబట్టలఁగట్టి సన్నగానుండిన యాకుచే లునిఁజూచి పకపకనవ్వుచుండిరి. అత్తఱి లోన శ్రీకృష్ణుఁడు తనప్రియురాండ్రతో సరస సల్లాపములాడుచుఁ దూఁగుటు య్యెలపై నూఁగుచు సుఖంబుగానుండెడిసమయమున యా దృచ్ఛికముగాఁ దనబాల్యస్నేహితుఁడగుకుచేలునిఁ జూచెను. అంతటనుయ్యెలనుండిదిగి యెదురేగియాతనినిగౌఁగిలించుకొని చేయిపట్టుకొని తీసికొనివచ్చి యాయుయ్యెలపైఁగూర్చుండఁ

బెట్టి కుశలప్రశ్నములఁ జేసెను. అంత నాకుచేలుఁడు తనమన మున స్నేహితుఁడొనరించిన సపర్యకు సంతోషించి యానంద బాష్పములవిడిచెను. అంత నిద్దఱు తాము గురునిసమీపమున జరిపినసంగతులఁ జెప్పికొనుచుఁ గాలము గడపుచుండిరి. అంతఁ గృష్ణుఁడు తనస్నేహితుఁడు తనసమీపమున కెందులకువచ్చి నది తెలిసికొని "యాతనిమనోరథము సంపూర్ణముగా నెఱవేఱుఁగాక" యని స్నేహవాత్సల్యమున "మిత్రమా! నెచ్చెలి నని నాకేమైన కానుకఁ దెచ్చితివా" యని యడుగుచు నతని యుత్తరీయమును బులుకుచు నొకకొంగున నటుకులుండుటఁ జూచి ప్రీతితోఁ దానందునఁగొంచెముతీసికొని మిగిలినవి తనసతులకిచ్చెను. అంతట నాకుచేలునికభ్యంగనస్నానంబుఁ జేయించి మృష్టాన్నమిడి మంచిబట్టలనొసంగి యాతనిని బహుమానపూర్వకముగా వీడ్కొలిపెను.

పరికించితిరా! ఆశ్రీకృష్ణుఁడు సజ్జనుఁడగుటవలననే కదా యాకుచేలుఁడు బీదవాఁడనియుఁ దనతోసమానుఁడు కాడని యుఁ దలఁచక యెప్పుడో బాల్యమునఁ జేసినస్నేహమునుమాత్రమే పురస్కరించుకొని యట్లాతనినిగౌరవించినది. ఆకుచేలుని నెంతసంతోషపెట్టెనో చూచితిరికదా! ఇట్టుల నతఁడాకుచేలునిసంతోషపెట్టుటకుఁ గారణమేమి? బాల్యస్నేహమే కదా. కాఁబట్టి స్నేహముతోసమానమైన దింకొకటి మంచిది లేదని చెప్పవచ్చును. అంతేగాక సజ్జనసహవాసము ముఖ్యము. దుర్జనసహవాసము త్యాజ్యము. కావున మనము దుర్జనసహ

వాసమువిడనాడి సజ్జనసహవాసముఁజేసి సుఖములఁ గాంచు చుందము.

క. సత్యక్షమాదమంబులు
నిత్యపదంబునకు నెక్కు నిచ్చెన లవి సం
గత్యనుగతములు సత్సాం
గత్యం బదిగాన ముఖ్యకార్యము సుండీ.
(భారతము.)

భూతదయ.

ప్రాణులయందు గనికరముగానుండుట. లేక వానిని బాధఁబెట్టకుండ నుండుటయే భూతదయ యనఁబడు.

పైవిధమున నుండినవారలు కీర్తనీయులు. తదితరులు నిర్దయులు. కాన దూషణీయులు. కావున నీలోకమున నుండు ప్రతిపూరుషుఁడును దయఁదాల్చి యుండవలెను. "అహింసా పరమోధర్మః,, అనఁగా "నరుఁడితరుల బాధపెట్టకుండ నుండుటయే సర్వోత్కృష్టధర్మ,, మని నయశాస్త్రము నొక్కిచెప్పుచున్నది. ఇటులఁ జెప్పుచుండినను దీనిని లక్ష్యము చేయక కొందఱు దురాత్ములితరులఁ బలుతెఱఁగుల హింసించుచునే యున్నారు. నిర్దయ యనునది దుష్టచిత్తునే వరించుచున్నది. నిర్దయగలిగిన యీకుమతి యితరులను హింసించు

టు కించుకయు శంకింపఁడు. కత్తి గొంతులనటుకుటకు సందే హించునా? ఇఁక దయయనునది సచ్చిత్తునే వరించుచున్నది. సత్పురుషుఁడు పరులను హింసించుటకు లాఁతిగా నసహ్యం చుకొనుచుండును. మేలిమిబంగారు మితరులను హింసించని యటులనే! కాఁబట్టి దుర్మార్గుఁడే నిర్దయుఁడాల్చి యితరులను హింసించుననియు, సన్మార్గుఁడీపనికిఁ జొరఁబడఁడనియు గుర్తెఱుఁగుఁడు. పండితుఁడైనను బలవంతుఁడైనను కూరుఁడై యితరుల హింసించుచున్న వారిని నాపనినుండి యథాశక్తిఁ దొలఁగింపఁ బ్రయత్నముఁ జేయవలెను. అట్టి ప్రయత్నముఁ జేయనిచోఁ బాపభూయిష్ఠంబగు హింస నొవరించినవారి కేగతియో యాదుర్గతియే వీరికిఁగూడఁ గలుగును. కాన మనము చూచుచుండఁగా నెవరైన నితరులను హింసించుచుండినయెడల వారిని నాపనినుండి తప్పింపవలయును. ఏనుఁగుయొక్క యడుగున సకల జంతువులయొక్క పాదము లిమిడినటుల నీయహింస యను ధర్మములో సమస్తధర్మము లిమిడియున్నవి. కాన మనుజులకిది యనుష్ఠేయంబె.

కొందఱుకుమతులు బలాభివృద్ధికై యజాదిమృగములఁ జంపి వానిమాంసమును మిక్కిలి మక్కువతో మెక్కుచుందురు. ఇది కడునన్యాయము. ఏలయన? మనబలాభివృద్ధికై వానిమాంసమును మెక్కుచుంటిమని కుతుకం బందుచున్నముకాని నోరులేని యాపశువుల విషయమై విచారించక పోతిమి. వానినిఁ జంపుట కీనుమను లుద్యమించి నపుడు వానిమన

ము లెటులుండవచ్చును? ఈహంతకుల నెంత దూఱుచుండును? ఎంతదుఃఖించుచుండును? తెలియునా? తెలియనియెడల నీదృష్టాంతమునఁ దెలిసికొనుఁడు. మన మిత్రుల వలన నొక పేము బెత్తపు దెబ్బఁబడితిమని యనుకొనుఁడు. ఆదెబ్బ మనముపడిన సమయమునందుఁ గొట్టినవారిని దూషించక విడుచుచుంటిమా? ఆబెత్తపు దెబ్బవలనఁబడిన దద్దురుఁగాంచి "అబ్బా! అమ్మా!" యని యేడ్చుచుంటిమే? మఱియు మనలఁగొట్టినవారిని మనమునందుఁచుకొని మగుడఁదన్నక యూరక పోనిచ్చెదమా? పోనియ్యము. మనమీకొంచెపు దెబ్బకే యీవిధమున నుండినపుడు నోరులేని యీపశువులు హింసపడుచుఁ దమ్ముఁ జంపెడివారల నేమియుఁ జేయఁజాలక స్వకీయప్రాణములఁ గోల్పోవుతఱి వానిమనము లెట్లుండ వచ్చునో? వానిబాధ యెంతపరిమితికలదో? యించుక యాలోచించుఁడు. మనము బలాభివృద్ధిఁ జేయువలయు ననిన శాకాదులు లేవా? ఘృతాదులు లేవా? కాఁబట్టి మనము నోరులేని పశువులఁ జంపుట మాని మనబలము నభివృద్ధిఁ జేసికొనుటకై శాకాదులను ఘృతాదులను బుచ్చుకొనవచ్చును. మన మీపశువులఁ జంపినయెడల నొకవిధమగు నష్టము మనకు కలుగుచున్నది. అదేదన? ఏసమయమునం దీపశువులఁ జంపుచున్నామో యత్తఱిఁ జలినాపెడి కంబళులుగాని బలాభివృద్ధిఁ జేసెడి నెయ్యిమొదలగునవి కాని వ్యవసాయాభివృద్ధి నొసరించు పెంటలు కాని లభింపనేరవు.

ప్రతిమనుజుఁడును తనవలెనే ప్రతిజీవుని ప్రాణవిషయ మందును సమానముగాఁ జూచుకొనవలెను. అనఁగాఁ "దనతల్లివలె నితరులభార్యలయందును, పరులధనములఁ బెంకుముక్కలుగాను, తనవలె సమస్త భూతములను నెవఁడు చూచుచున్నాఁడో వాడే పండితుఁ" డని నీతి శాస్త్ర ముద్ఘోషించు చున్నది. కాన మనమితరులవలన బాధఁబొందినపుడు మన కెంత యసహ్యముగానుండునో యటులనే యితరులకుఁగూడ నంత కష్టముగానుండునని తెలిసికొనుఁడు. మఱికొందఱు కుచరితులు తేనిపోని దేవతలపేరుఁబెట్టి యీ మ్యాగములఁ గొట్టి యీ క్షుద్రదేవతలముందఱఁ బెట్టి నివేదనముఁ బెట్టినట్టుచేసి తిరిగి ప్రసాదమని స్వీకరించి వాని మాంసమును దిట్టముగఁ దిని పొట్ట నింపుకొనెదరు. ఇది యేమో మహాభక్తియని వీరియభిప్రాయము. కాని యది రిక్తయనినమ్ముఁడు. మఱియు వారికిఁ బాపముకూడఁ గలదని తెలిసికొనుఁడు.

ఈ జీవహింస కొన్ని సమయములందు దోషముఁ గలదికాదని పండితప్రకాండులుపలికిరి. ఆసమయములేవియనిన? శ్రుతి స్మృత్యుక్త యజ్ఞాదిక్రతువులందు మాత్రము విధివిహితముగా జీవహింసఁజేసిన నది దోషయుతముకాదని చెప్పిరి. ఈయాధారమువలనఁ బ్రతిదేవతాకార్యమునందు జీవహింస చేయవచ్చునని తలఁచెదరేమో? అటులఁదలచుటకు వీలులేదు. ఆ యజ్ఞము శాకీయ శాస్త్రజ్ఞుల నిమిత్తమై యేర్పఱుపఁ బడినది. మఱియు సలిలముఁ బుచ్చుకొనునపుడు, కట్టెలఁగాల్చు నపు

డు భూమిని దున్ను నపుడు, నింక నిట్టి సమయములందు జీవ హింస జరుగుచుండును. అట్టిసమయములందు మన మేమియుఁ జేయఁజాలము. కాఁబట్టి పైనఁదెలిపిన సమయము లందుఁ దప్పఁ దక్కినసమయములందుఁ బ్రాణులను హింసించినయెడల వారు రోషభీషణమూర్తియగు కృతాంతుని లోకమున వచించరాని పలువిధములగుబాధలను నిక్కముగాఁ బొందుదురు. ఇందుకు డెందమందున సందియమావంతయు నందవలసిన యవసరము లేదు. మనమహింసను జేయునరోత్తములను గౌరవించవలెను. ఆహింసఁ దామొనరించి యితరులకు బోధించినవారు శాశ్వతంబును, జన్మరహితంబును, నానంద దాయకమును, నగు పదవినిఁబొందఁ గలరు. అట్టివారు లోకపూజ్యులు కాఁగలరు. అటుల లోకపూజ్యతనందిన వారలలో నొకనినిఁ జూపించు చున్నాను.

బుద్ధుఁడను మహానుభావుఁడు సకలజను లజ్ఞానాంధకారమునఁబడి గ్రుడ్డివారై తన్నుకొనులాడుచుండ వారికిఁ దగిన యుపదేశములొనరించి హింసాభూయిష్ఠంబగుకార్యంబులనుండి తిప్పి "అహింసా పరమో ధర్మః" అనువాక్యములొనగు వానినిఁజెప్పి జ్ఞానమనువెలుఁగునకుఁ దీసికొనివచ్చి యానందము కలవారినిగాఁ జేసెను. తానహింసనాచరించి యితరులచేఁ జేయించువాఁడు మహనీయుఁడుకదా. కాఁబట్టియె యీబుద్ధుఁడు బోధించినబోధలనన్నిఁటిని జనులువిని యతఁడు సన్మార్గ

గామి యాటచే నాతనిమార్గ మవలంబించిరి. ఆజనులచేత నీ బుద్ధుఁడు విశేషముగా గౌరవింపఁ బడుచున్నాఁడు.

కాఁబట్టి యహింసఁజేయువాఁడు పూజ్యుఁడనఁబరఁగు. చెప్పువారలు చాలమందియుందురుగాని యాచరించువారలు కడునరుదు. దూరమందుండి బావిలో "దూకుదూకు" మనువారలుందురుకాని తాము ముందుదూకి యటుపిమ్మట ననువారలుండరుకదా. కాఁబట్టి మనమహింసనుజేయుచు నితరులకది బోధించవలెను. నరుఁడు జన్మమెత్తినతరువాతఁ గారుణ్యము లేక యుండఁగూడదు. మనమితరులబాధఁదొలఁగించినయెడల మనబాధల భగవంతుఁడు తొలఁగించుచుండును. సజ్జనులు ప్రతిఫలముకోరకయే యితరులసిలుగులఁబాపుచుందురు. ఎక్కువగా శరీరమంతటఁ జెమటలుపోసి నపుడు కమ్మతెమ్మెరలు చల్లఁగా నాచెమటలారిపోవునటుల వీచుచుండును. అట్లు వీచుచున్నగాలికి మనమేమిప్రతిఫలముఁ జూపించుచున్నాము? ఏమియు లేదుకదా. ఇఁకఁ గొందఱు దుర్మతులు ఫలమును గోరకయే యితరులకేదోవిధమున హింసఁగలిగించుచుందురు. ఇంగల మించుకయుఁగొంకక జనులసదనముల భగ్గుభగ్గుమని కాల్చుటలేదా? ఆయగ్నికి నిటులఁగాల్చుటవలన నేమిలాభమో తెలియరాకున్నది. కాఁబట్టి వారివారినైజమని తెలిసికొనవలసియున్నది. సజ్జనులు వీరువారనియనక వారికిఁదమసహాయముగావలసియున్నయెడల దగ్గఱఁజేర్చి సాయముఁజేసి వారిపీడఁబోగొట్టుచుందురు. మామిడిచెట్లు చిలుకలను, గోకి

లలను, రానిచ్చి తదితరములగు కాకులు మొదలగువానినిరా నియ్యకపోవుట మనము చూచితిమా? చూడలేదుకదా! కాన మనలఁగోరకపోయినను నితరులు బాధపడుచుండినట్టుల మనముకాంచినతోడనే దయతో యథాశక్తి వారిబాధ తొలఁగు నుపాయమాలోచించి సౌఖ్యముగలవారినిగాఁ జేయవలెను.

వేదచోదితమగు హింసనుగూడఁ గొన్నిస్మృతులు నిషేధించుచున్నవి. ఆనిషేధముననుసరించియే రామానుజులువారును, ఆనందతీర్థులవారును, వారివారిమతము నవలంబించిన వారికి యజ్ఞాదులయందుఁగూడఁ బశుహింస లేకుండ శాసించియున్నారు. దీనింబట్టి యహింసకన్న నుత్తమమగుయజ్ఞయాగాదులుకూడఁ గానరావని తెలియవలసియున్నది. వీరుయజ్ఞయాగాదులందుండెడి హింసనుగూడ నిరసించుటవలన నహింసయే యుత్కృష్టధర్మమని తెల్లమగుచున్నది.

కాఁబట్టి యిట్టియహింసను పైవిధమునఁ బల్కినపగిది విధిసమయములందుఁ దప్ప నహింసయనుదాని నవలంబించి యింక నితరులెవరైన హింసించుచున్నట్లుండిన వారిని నాహింసనుండి తగిన సద్బోధఁజేసి తప్పించి వారిచేఁగూడ దీనినను ష్ఠింపఁజేయవలయును. మనము ప్రతిభూతమునందు దయగా నుండవలెను. ఇట్లు మనముండుటవలన మన మనేకలాభములఁ బొందఁగలము.

ఆ. వె. దంతియడుగులోనఁ దక్కిన జంతుచ
యంబునడుగులెల్లనడఁగియుండు
నట్ల ధర్మకోటులన్నియులోనగు
నిద్ధగుణ యహింసకింత నిజము.

(భారతము.)

ధైర్యము.

ధైర్యమనఁగా నాపదలవలన వికారము నొందకుండ కార్యోత్సాహముకలిగియుండుట.

ఇది, మనోధైర్యమనియు, దేహబలముకలిగినందు వలనఁ గలుగు ధైర్యమనియు రెండువిధములనుండును. ఈధైర్యమొకకార్యము సాధించుటయందుఁగాని పౌరుషమునందుఁగాని యొకబలవంతునియాశ్రయమువలనఁగాని జనించుచుండును. ఈధైర్యము కలిగినవారిని ధీరులని వచించెదరు. వీరలె కార్యసాధకులు. ఈధీరులు తాముదైవవశమున నొకానొకప్పుడు పలుకడగండ్లఁ జిక్కినను వానినెంతమాత్రము లక్ష్యముంచక తమపనినే కొనసాగించుకొన యత్నించుచుందురు. కాఁబట్టి ధీరులెప్పుడైన నెన్నిదుఃఖములుకలవారైన నవి యితరుల కగుపఱచకుండ నుందురు. ధీరులు వానలఁదడసినను, నీడలఁ గ్రాగినను సరకుసేయక కార్యముసాధించుచుందురు.

ఈధీరులు మెత్తని పరుపులను, కఱకునేలలను, పంచభక్ష్య పరమాన్నంబును, గందమూలఫలాహారంబును, జీనిచీనాంబరములను, జీర్ణాంబరములను, లాభనష్టములను, గీర్త్యపకీర్తులను, సుఖదుఃఖములను, నుద్యానవనవిహారంబును, దుర్గమకాననాంతరపరిభ్రమణంబును, మొదలగువానినన్నిఁటిని సమములుగానెంచి సమయానుకూలముగా నడచుచు నితరుల మనములనొప్పించక కార్యములసాధించుచు లోకమునకు మేలుఁజేయుచుందురు. ధీరులు తాముపూనినపని కెన్నియాతంకములువచ్చినను నవియన్నియు లక్ష్యముచేయక యాకార్యమును నెఱవేర్చుకొనుచుందురు. తమతప్పు లొరులెఱుంగకుండునట్టుఁ జేసికొను చుందురు. ధైర్యము కలవాని నెట్టివిపత్తులైన బాధింపఁ జాలవు. లోకమున ధైర్యములేక పరుగెత్తుచుండు మబ్బులను గాలిపాఱఁద్రోలునుగాని ధైర్యమూని పరుగిడక డీకొనసిద్ధముగానుండు ధరాధరములఁ బాఱఁద్రోలలేదుకదా. కాఁబట్టి ధైర్యవంతుని నెవరును బాధింపఁజాలరు. ధైర్యమవలంబించనిది యేకార్యమును జేయఁజాలము. చూడుఁడు. ఒకఁడులోకోపకారము సేయనెంచి యొకమహానదినిఁగాంచి దీనియుదకము జనులకందఁ జేయవలయుననుతలంపున దానికొకదరివేయ నుద్యుక్తుఁడాయెను. కాని యాతఁడు ధైర్యవంతుఁడు కాకపోవుటవలనఁ బ్రతిప్రదేశమునకువచ్చి యొడ్డున నిలువఁబడి యిక్కడ నెంతలోతుకలదోయని భయపడుచుఁ దానూనినపనిఁ గొనసాగించకొనలేకపోయెను. వాఁడే ధీరుఁ

డైన మొదల ధైర్యముఁ గైకొని యేదియోయొక ప్రదేశమున పదిలోనికిదిగి యెంతలోతుకలదో యాసంగతిఁదెలిసికొని యొడ్డువేసి జనులకుపకారముఁ జేయకుందురా? కాఁబట్టి ప్రతి కార్యమునకును ధైర్యముకావలెను. ధీరత్వముకలవాఁడు సంపదలఁబొందినను, డిందినను, గొప్పవారలు దూషించినను,భూషించినను, కీడులుసంభవించినను, సంభవించకపోయినను, దుదకుఁ దనకుమరణముతటస్థించుసమయమువచ్చినను తబ్బిబ్బుపడక ధైర్యమవలంబించి యాకష్టములదాఁటు నుపాయమును యోజించుచుండును. జనులు సామాన్యముగా నాధీరునిఁ జూచిన నాతనికేలోటునులేదు. ఇంకను మనము నిర్లక్ష్యముగాఁ జూచినంతమాత్రమున వానిధీరత్వమెచటికేగును? నిప్పును దలక్రిందుగానుంచినను దానిసెగలు పైకేఁగదావ్యాపించును.ధీరత్వముచేతవచ్చుయోగ్యత యింకొకదానిచేత రాదు.ధీరులు విఘ్నములకు భీతిఁజెందక పనిఁ బ్రారంభించి నడుమ విడువకుండ నాపనిని గొనసాఁగించుకొందురు. దాన విశేష కీర్తిఁ జెందఁగలరు.

అట్టికీర్తిఁజెందినవారును బూర్వమందునఁగలరు. అందునఁ గొందఱిసంగతిఁ దెలయఁబఱచెద.

మున్ను సురాసురలు ధైర్యమవలంబించి ఘోర గభీరమగు సముద్రమధ్యమందు మందర పర్వతమును దఱచిన మొదట నాసంద్రమునఁ బెరుఁగు రత్నములు, మొదలగుమంచివి జనించినవని సంతోషించి తృప్తిఁజెంది యూరకుండిరా?

తమపరి పాణోపద్రవకరమగు విషము మొదలగు చెడ్డవి పు ట్టినప్పుడు వానికి భయపడి మిన్నకుండిరా? మంచివి పుట్టిన వని భయపడి యూరకొనలేదు. విషముమున్నగు చెడ్డవిపుట్టి నవని భయపడి యూరకొనలేదు. ఇక వారెప్పు డూరకొని రన? తాము సాధించఁదలఁచుకొన్న యమృతము పుట్టిన తరు వాతఁ దృప్తిఁజెంది పనిఁజాలించిరి.

కాఁబట్టి యెట్టి కాలమందైనను ధీరులు అటంకములకు భయపడక నడుమనడుమ స్వాభావికముగాఁ గలుగు సుఖదుః ఖములఁ బాటింపక తాముపూనుకొనిన కార్యమును సాధించి తీరుదురు. కావున మనము మంచి పనులయందు ధైర్యమూని యవిశ్రాంతిగాఁ బ్రయోజన మందువఱకును నడుమఁ గలుగు సుఖదుఃఖముల నరకుసేయక "యెన్నిదినముల కీకార్యము నె రవేఱదే,, యని విసుఁగుకొని విడువకయుండి యాకార్య ఫల ములనంది సుఖమును బొందుదము.

క. ధృతి యారోగ్యము నొసఁగును
ధృతియుజ్జ్వలలక్ష్మిఁదెచ్చు ♦ ధృతి కీర్తినము
న్నతిఁజేయుఁ గాలగత్యవ
గతి గలిగినఁ గలుగు ధృతి వికారవిదూరా!

(భారతము)

—•—

పరోపకారము.

ఇతరులకు మేలుఁజేయుట పరోపకార మనఁబడు.

పరోపకారముఁ జేయువారలఁ బరోపకారులని పలికెదరు. ఈపరోపకారులు తాము కష్టముల ననుభవించుచుండినను దీనులయొక్క బాధలఁబోఁగొట్టి వారికి సౌఖ్యముఁ జేకూర్చుచుందురు. వృక్షములు నిండువేసవినిఁ దామాఖరకరకిరణనికరములచేఁ గ్రాగుచున్న మిడిమిడి యెండలో మలమల మాడుచు వచ్చిన పథికునిఁ జేరఁదీసి నీడనొసంగి వానిసంతాపమును హరించుటలేదా? సజ్జనులితరులచేఁ దామపకార మధికముగా నందినను వారు పరులకుమాత్రముపకారముఁ జేయుచుందురు. దుర్జను లితరులచేఁ దా ముపకారముల నెక్కువగాఁ బొందియును దిరిగి యాయుపకారుల కపకారములనే కూర్చుచుందురు. ఇాలచే ఉవ్విళ్లను గినియకరసాల సాలములు మనకుఁబండ్లనిచ్చుటయు, మరణావస్థలోనుండెడి పామును దీసికొనివచ్చి తగిన యుపచారము లొనరించి దానిపీడఁ దొలఁగించి పాలనుబోసి దానిఁజక్కఁగాఁ బెంచినను నది మనలఁ గఱవక విడువకుండుటయు మనకుఁ బ్రత్యక్షంబే కదా? దుర్మార్గుఁడు పరులచేఁ దానుబాధఁ బొందుచున్నను నితరులకుఁ గీడొనరించు పనియందు యోచించుచుండును. మండూకము పాము నోటిలో నుండియుఁ బ్రక్కన నీఁగలున్న వానిని భక్షించుటకై యత్నించుచుండునుగదా?

సుజనులు తమసుఖములనైన విడిచి పరులకుపకార మొనరించు చుందురు. ఎవఁడు తన శరీరమును, బుద్ధిని, ధనమును, బరోపకారమునకై యుపయోగించు చున్నాఁడో వాఁడే వంద్యుఁడు. వాఁడే స్వార్థపరత్యాగి. పరానుగ్రహ తత్పరులకుఁ బరుల కుపకార మొనరించుట చిత్రమైన విషయము కాక స్వాభావికమగుచున్నది. సుజనుఁడు జన్మించుట పరోపకారార్థమే కదా. చందనతరువులు స్వదేహార్థమై త్యార్థమై జనించక పరుల సంతాపమును హరించుటకై జన్మించినవి కదా. మనము మన శరీరాదులనెటుల జాగ్రత్తతో నెంత ప్రేమతోఁ జూచు చుండెదమో యటులనే యితరులయందును గాంచు చుండవలెను. కృషికుఁడు ఱాయి, అప్ప. మొదలగువానిని దీసి పాఱవైచి యనవసరముగాఁ బ్రయత్నము లేకయే మొలిచిన ప్రయోజనములేని చెట్టు చేమలను బెరికివైచి చక్కఁగా నాగలిచే భూమినిదున్ని విత్తులుచల్లి వానకై మేఘావలోకనముఁ జేయుచుండును. అత్తఱి మేఘుఁ డీదీనకృషికునియొక్క పాట్లనెఱిఁగి జాలినంది వర్షముఁగురిపించిన నాభూ యజమానుఁడు సంతసమంది యుపకారియగు మేఘునిఁ గీర్తించు చుండునుకదా. అటులనే మనసహాయముఁగోరువారలకు సహాయముఁ జేసితీరవలయును. మఱియు నితరులు మనలఁగోరకపూర్వమే బాధాపీడితుల కుపకారమొనరించుట సర్వోత్తమమైనది. దీనివలన నుపకారమందినవా రధికముగా హర్షమందుచుందురు. ఎటులన? ఎండవేళను మనమొక గ్రామమునకు

వెళ్ళి తిరిగివచ్చుచుండఁగ నెండ వడఁ దాఁకుచుండినపుడు దాహమైనయెడలఁ జెంతనే యొకనదికాని యొకతటాకముకాని లేక యొక మడుగుకాని యున్న నది మన దాహమార్పి యెంత వేఁడిమినంతయుఁ బోఁగొట్టిన మనము హర్షమందుచుండుటలేదా? అనదుల నిటులఁజేయుమని యెవరుకోరిరి? కోరకపోయిన నావిధమున నుపకారముఁజేయుటవలనఁగాదె? నదులు జలాశయములు పరోపకారమునకై జనించినవని చెప్పుదురు. నభోమణి తనకిరణములచేఁ బద్మములను వికసింపఁజేయుచుండును. నిశామనోహరుఁ డుత్పలముల వికసింపఁజేసి వానినానంద భరితములనుగాఁ జేయుచుండును. అటులనే సజ్జనులు తమప్రజ్ఞానాదుల నితరుల యుపకారముకొఱకై యుపయోగించుచుందురు. సుమతులు స్వకీయమగు కార్యమును విడిచిపెట్టి యితరులకుపకారముఁజేయుటకై యెక్కువ ప్రయత్నముఁ జేయుచుందురు. సామాన్యులు తమకార్యము నెఱవేర్చుకొనుచు నితరులకుపకారముఁజేయుచుందురు. నీచులు తమకు లాభమువచ్చునటులఁ గానుపించిన తత్క్షణమే యితరులలాభములఁ బోఁగొట్టుచుందురు. ఇఁక నింతకంటె నికృష్టులు తమకెంతమాత్రము ప్రయోజనము లేకపోయినను నితరులఫలముల నాశముఁజేయుచుందురు. కాన మనము మనశక్తికొలఁది సుచరితులుచేయు మార్గము నవలంబించుట కుద్యమించుచుండవలెను. శరీరమునకుఁ జందనాది సుగంధ ద్రవ్యముల నెన్నిఁటిఁ బూసికొనినను నెన్ని భూషణములఁ బెట్టికొనిన నాశ

రీరము ప్రకాశించ నేరదు. కాని పరోపకారముచేత నది ప్రకాశించఁగలదు. అనఁగా మనుజునకుఁ బరోపకారముఁ జేయుట పరమార్థమని ముఖ్యాభిప్రాయము.

మనము సతతము పరోపకారముఁ జేయుచుండినఁ గీర్తివంతులము కాఁగలము.

ఈవిధముగాఁ బరోపకారమునఁ గీర్తిఁ జెందిన వారలలో నొకరినిఁ జూపించు చున్నాను.

మున్ను కుంతీదేవి తనసుతులతో నేకశిలానగరంబున నొక బ్రాహ్మణునిగృహంబునఁ గారణాంతరమునఁ గాఁపురముఁ జేయుచుండెను. ఇట్లుండ నొకదినమునఁ దాము నివసించు గృహమున నాగృహయజమానుఁడు మొదలగువా రేడ్చుచుండిరి. ఇదియేమి? ఈరోదన మెచ్చటిదని విస్మయంబందుచుఁ గుంతీదేవి యేడ్చెడివారలవద్దకు వచ్చెను. తరువాత నాకుంతీదేవి వారలను "మీరేలఁగాకిగోలగా నేడ్చుచున్నారు? మీ కేమియాపద గలిగెను? దానినిపుడే పోఁగొట్టి సుఖులనుఁగా మిమ్ముఁ జేయఁగలను. కానఁ గారణములఁ దెలియఁబరచుఁ" డని యడిగెను అంతట నాగృహయజమానుఁ డామెతో "అమ్మా! ఈగ్రామమున "బకుం" డను రక్కసుం డొకఁడు గలఁడు. వాఁడు ప్రతిదిన మొక్కొక్క యింటిలోఁ జొచ్చి యా నికేతనమున నుండు వారలనందఱిని జంపి తినుచుండెడివాఁడు. వానిని నిర్జించుటకు మాపురవాసులకుఁ గాని మారాజులకుఁగాని శక్తిలేకపోయెను. అంతటఁ బౌరు లారక్కసుని

తోఁ "బ్రతిదినమిలువరుస రెండెనుబోతులను, బండెఁడు రక్త
మాంస మిశ్రితాన్నమును, నొకమానిసిని దెచ్చి నీకియ్యఁగల
ము. కాన స్వేచ్ఛగా జనులఁజంపుట దయచేసి మానుకొను
మని మనవిఁ జేసికొనిరి. ఆరక్కసుఁడందుల కంగీకరించెను.
ఆయేర్పాటుప్రకార మిలువరుస జరుగుచువచ్చినది. నేఁటికా
యేర్పాటు మాయింటికిఁగూడ సిద్ధమాయెను. మాయింటిలో
నాభార్యయుఁ, గొమరితె, కొమరుఁడు, నేను, నలుగురము
గలము. కాని యొకరి నొకరు విడిచిపెట్టలేక గగ్గోలుగా నీవి
ధమున నేడ్చుచుంటి" మని చెప్పెను. అంతఁ గుంతీదేవి వీరి
యవస్థంగని పరోపకార పారీణురాలు గనుక వారు కోరకపో
యినను వారితో "మీరు దుఃఖింపకుఁడు. నాకైదుగురు కొమ
రులుగలరు. అందున రెండవకుమారుఁ డారక్కసున కాహార
ముగాఁబోఁగలఁ,, డని వచించెను. అంతట నా యజమానుఁ
డు చెవులుమూసుకొని "రామరామ మాయింటి కతిథులుగా
వచ్చిన మిమ్ములను స్వకీయప్రాణ సంరక్షణార్థమై రక్కసుని
కాహారంబుగాఁ బంపించుట పాటియే? పాడివిడిచి మీరుచెప్పిన
విధమున నేనొనరించిన నాకు సత్కీర్తి లభించునా? లభిం
చదు. కాన దాని నేవిననొల్ల,, నని యామెతో ననెను.

అంతఁ గుంతి "అయ్యా! మీయవస్థఁజూడలేక నా రెండవ
కుమారుని మీకుమారునిగాఁ బంపెదనంటిని. నాకుమారుని
భక్షించుట కారక్కసునికి వశముకాదు. ఈకుమారుఁ డిది
వఱకే మహాబలవంతు లనేకులఁ జంపినవాఁడు. వీనినిఁగూడఁ

జంపి మీకుపకారమొనరించఁగలఁడని చెప్పి మీరెంతమాత్ర
మును విచారించకుఁ" డని దృఢముగాఁబలికి తనకుమారుఁడ
గు భీమునిఁబిలిచి సంగతులన్నియుఁజెప్పి వీరిదుఃఖమునుబాపు
మని చెప్పి రెండెనుబోతులను, బండెఁడుర క్తమాంసమిశ్రితా
న్నమును నిప్పించి యాభీముని రక్కసుని వద్దకుఁ బంపించెను.
అంతట నాభీముఁ డారక్కసున కించుకంత దూరమున నిలువఁ
బడి యాబండినినున్న యన్నమును దిట్టముగాఁ దినుచు "రమ్ము
ర"మ్మని కేకలు వేయుచుండెను. దానినిగాంచి యారక్కసుఁడు
"వీఁడెవఁడో కాని నాయెదుటకువచ్చి నాకై తెచ్చిన యన్న
మునుదినుచు నిర్లక్ష్యముగాఁ గేకలు వేయుచున్నాఁ"డని తలఁ
చి కనుల రవరవలు రాలునట్లు జంపునంత వేగముతో నాభీ
ముని పై దడాలునఁ బడెను. అంతట నాభీమునికి నీరక్కసున
కుఁ గొలఁదికాలము యుద్ధముజరిగెను. అంతట భీమాకారుం
డగు భీముం డారక్కసుని కటి కంఠ ప్రదేశములఁ బట్టికొని
యొకగుద్దుగుద్దెను. దానికిఁ దాళలేక యారక్కసుఁడు మృతి
నందెను. అంత భీముఁ డారక్కసుని శవమునుదీసికొనివచ్చి పు
రజనులకుఁ జూపించెను. తరువాతఁ బౌరులీభీమునికి, నీతని
తల్లియగు కుంతికి, నామెకుమారులకుఁ బిండివంటలఁజేయుచు
విందులనొనరించుచు వచ్చిరి. తు[illegible] భీమున[illegible] కుత్సవంబునల్పి
"పరోపకారివై మాబా[illegible]" యని కొనియాడిరి.

కంటిరా? ఆకుంతీదేవి రాక్ష[illegible] తన
రెండవకుమారునిఁ బంపెనుగదా? ఆభీముఁడు తనతల్లిమాట

మతిని నారకాసునిఁ జంపి యాపురవాసుల కెంత యుపకార మొనర్చెనో, యెంతసుఖముఁ గూర్చెనో, తెలిసినదికదా? కాఁబట్టియే వారలు పరోపకార మందుఁ బ్రసిద్ధికెక్కి యున్న వారలు. కావున మనల నితరులు కోరినను, గోరక పోయినను శక్తి కొలఁది నుపకారమొనరించి శ్రేయస్కరముగానుందము.

ఆ. వె. పరుల కుపకరింపఁ బాపక్షయంబగు
పరుల కుపకరింపఁ బట్టుకొమ్మ
పరుల కుపకరింపఁ బరలోకసాధన
పరుల కుపకరింపఁ బలిమి వేను!॥

కృతజ్ఞత.

చేయఁబడినమేలు నెఱిఁగియుండుట కృతజ్ఞత యనఁ బడు. అనఁగాఁ దానితరులచేఁబొందినమేలును మఱువకుండ నుండుటయే!

ఈకృతజ్ఞత కలిగినవారలు కృతజ్ఞులని పల్కఁబడుదురు. ఈకృతజ్ఞులె కృతార్థులని చెప్పనగు.వీర లితరులచే నింతకుము న్నుపొందిన లాభము లేకాక యింకను లాభములఁబొందుచుం దురు. కాని "ఫలానా,, వానివలన నాపని కొనసాగినదని తలఁ చుచు నాయుపకారిని నుతించుచు మగుడ నతనికిఁదాను తగిన

సాయముఁ జేయుటకై యెక్కువప్రయత్న మొనరించు చుండ వలెను. ఇది కృతజ్ఞునికి ముఖ్యలక్షణము.

మన మొక కుక్కను దీసికొనివచ్చి దానికిఁ బ్రతిదిన ము మన మారగించఁగా మిగిలినయన్నమును బట్టెఁడు వేయు చుండిన నది గాఢాంధ కారముతోఁ గూడుకొను నమావా స్యా రాత్రులయందు నిద్ర విడనాడి యనిమిషత్వము నంది మన యింటిచుట్టును దిరుగుచు దొంగల రానీయక మనలను, మనధనాదులను, గాపాడుచుండును. మఱియు నాతస్కరులా ర్భటిని వచ్చినయెడల మనలను నిద్ర నుండి మేల్కొల్పున టులఁ జేసి మనలఁ దోడ్కొని యాచోరులమార్గమును మనకుఁ జూపించుచుండును. అప్పుడు మనమా దొంగలఁ బాఱద్రోల వచ్చునుగదా. ఈకుక్కయే లేనియెడల మనసంగతి యెట్లుం డునో? పట్టెఁడన్నమును వేయుచుండిన మనలను మఱవక మగుడ మనకు నెంతయుపకార మొనరించు చున్నదో కాంచి తిరిగదా. కాఁబట్టియె విద్యావిశారదులగు నైఘంటికులు దా నికిఁ గృతజ్ఞమని పేరిడిరి. కృతజ్ఞమనిన కుక్కయని యర్థము. తిర్యగ్జంతువగు నాకుక్క యటులఁ గృతజ్ఞతకలిగి క్రమ్మఱ సాయముఁ జేయుచుండగా నమూల్యంబగు బుద్ధిగల మనము కృతజ్ఞతగలవారమై యుండుట యొకచిత్రముకాదు కదా.

ఇతరునివలనఁ దానుమేలుఁ బొందినయెడల నది మఱి యొక యతనికేదో యొక సమయమునందు సహాయముఁ జేసి తీరవలయును. తనకు సాయముఁజేయశక్తి లేనితఱి నాయుప

కాయల నెదనెల్లప్పుడు నుతించుచుండవలెను. ఇతరునిచేఁ దాఁ గొలఁది మేలుఁబొంది యాతనికన్న నభివృద్ధి దశకు వచ్చినను నా మేలుమఱవక సాయముఁ జేయుట మంచిది. కొబ్బరిచెట్టు పాదున మనము రెండు నెలలు లేక మూఁడు నెలలు మంచియుదకముఁ బోసి కాపాడిన నానారికేళవృక్షము క్రమక్రమముగాఁ బెద్దదై ఫలవంతమైన తరువాత వాని కాదిని రెండు నెలలుమాత్రము దకమిడి కాపాడిన మనలను మఱవక కృతజ్ఞత గలదై తన నెత్తిపై సంతాపహరంబును, నమృతతుల్యంబును, నగు జలముతోఁ గూడికొనిన ఫలములఁ బెట్టికొని తన జీవితాంతమువఱకు నిచ్చుచున్నది గదా. కాఁబట్టి యితరునిచేఁ గొంచెము లాభముఁబొందినను గృతజ్ఞత కలిగియుండవలెను. భగవంతుఁడు, గురువులు, రాజులు, తలిదండ్రులు మొదలగు వారిచే మేలుఁబొందనివాఁ డీభూతలమున లేఁడు. కాన వీరలందుఁ గృతజ్ఞత కలిగి యుండవలెను. ఉపకారు లందుఁ గృతఘ్నత కలవారు కృతాంతానుగ్రహపాత్రులు. "కృతఘ్నత" యనఁగాఁ జేయఁబడిన మేలును మఱచుట. కృతజ్ఞుఁడె కృతఘ్నుఁడు కాఁగలఁడు. ఇటుల కృతజ్ఞత కలిగి తిరిగి తనకుఁ జేతనైనంత మేలొనరించి వాసిఁగాంచినవారలు పూర్వులలోఁ గలరు. వారిలో నొకనిఁ జెప్పెద.

శ్రీకృష్ణార్జునులగ్నిచే ఖాండవవనంబు దహనంబుఁ జేయించుచున్న సమయమున మయుఁడను దానవుఁడు రక్షణ సేయుమని ధనంజయుని మఱుఁగుసొర నాయర్జునుఁ డతనిని రక్షించెను. ఆ

సంగతి నీమయుఁడు మఱువక కృతజ్ఞతకలవాఁడై మురారితోఁ డర్జునుఁడు సుఖముగాఁ గూర్చున్న తఱి వచ్చి "స్వామీ! నేను దానవ విశ్వకర్మను. శిల్పవిద్యా చమత్కృతియందు దుత్తీర్ణుఁడైన వాఁడను. కాన నాకు నాఁడు మేలొనరించిన మీకుఁ దగినంత మేలుఁ జేయలేకపోయినను జేతనైనంత మేలుఁజేయుటకై వచ్చితిని. కాన మీకిష్టమైనదానిని నిర్మించెద. ఆజ్ఞాపింపుఁ" డనెను.

అంత సంక్రందన నందనుఁడు నందనందనుఁజూచి యితని నొక్క యపూర్వంబగుదానినిర్మింపనానతిండని పలికె. అంతఁ గృష్ణుఁడు యోజించి మయునిఁజూచి "నీవు నీవిద్యాసామర్థ్యంబు వినియోగించి యిట్టిదిదివఱకు లేదని యందఱద్భుతముఁ జెందునటుల నొకసభ నిర్మించి తీసికొనివచ్చి ధర్మరాజున కొసంగు,,మని పలికెను. అట్లపై మయుఁడు సరేయని చెప్పుచు నింకను గదాదులను భీమాదులకుఁ దెచ్చియిచ్చెద నని పలికి యనుజ్ఞఁగైకొని తనసదనమునకుఁ జనెను. తరువాత వాఁడు మైనాక పర్వతమున కనతిదూరముననుండు బిందు సరోవరమును జేరి యందుండు రత్నాదులఁ గైగొని యింటికిఁజేరెను. అంతట నాతఁడు తానుదెచ్చిన రత్నాదులనన్నిఁటిని నాసభయందుఁ జొన్పి యనిర్వాచ్యంబగు గాంతిచే ధగద్ధగాయమానంబై ప్రకాశించుచుండునటులఁ బదివేలమూరలు గలిగి నిడివియును దానికిఁ దగినవెడల్పును, గలుగునట్లొకసభ నిర్మించెను. దాని నెనిమిదివేల రక్కసులతో మోపించుకొని వచ్చి

ధర్మరాజునకిచ్చి గదాదులను భీమాదులకొసంగి ధర్మరాజుచే సత్కృతుండై చనెను. ఈసభను బోలుటకు దేవేంద్రాదిసభలును గొఱఁగావని నారదాది మహర్షులు వచించిరి.

కనుగొంటిరా! ఆమయునికృతజ్ఞత యెట్టిదో! మఱియు నెటుల నాయుపకారులకు మేలొనరించెనో! కావుననే యామయుఁడు కృతజ్ఞత యందునఁ బ్రసిద్ధిని నంది యున్నాఁడు. కాన మనముగూడఁ గృతజ్ఞతకలవారమై తిరిగి యుపకారులకు మేలొనరించుచుఁ గృతలక్షణులమగుటకుఁ బ్రయత్నమొనరించు చుందము.

క. కృతమెఱిఁగి కర్తనుత్తము
మతుల సభల సంస్తుతించి మఱవక తగ స
త్కృతి సేయుదె కృతమెఱిఁగెడు
పతియె జగజ్జనుల నెల్లఁ బరిపాలించున్.

(భారతము.)

దానము.

అనఁగా నితరులకు ధనముఁగాని యుపయోగమగు వస్తువుకాని యుచితముగా నొసంగుటయు, మఱియు నభయమిచ్చుటయు నని యెఱుఁగఁదగు.

ఈదాన మెక్కువగాఁజేయువారలు వదాన్యులని చెప్పఁబడుదురు. సామాన్యముగా దీనులై, యకుటిల స్వభావులై

మనదగ్గఱకు మంచియాచకులు వచ్చినయెడల వారికేమియు నియ్యక వ్యర్థముగా వెడలఁ గొట్టక సంభావించి యథాశక్తి దానమొసంగుట వివేకునిలక్షణము. తానాపదలఁ బొందుచున్నను ధర్మమునుమాత్రము విడనాడఁగూడదు. భయముకలవాఁడై శత్రువువచ్చి తన్నుశరణుఁ బొందినయెడల వానికభయదానం బొసంగి రక్షించవలయును. దానముఁ జేయునపుడు ప్రతివారును బాత్రాపాత్ర విచారణఁజేయుట ముఖ్యము. పాత్రమనిన యోగ్యము. అపాత్ర మనిన యోగ్యము కానిది. ఎటువంటి వారలకు దానమొసఁగ వలెనన? వేదములను, వేదాంగములను, చక్కఁగా సుస్వరముతోఁ బఠించిన వారును, నకల్మషమనస్కులును, నగు నవధానులకును, సంస్కృత భాషనభ్యసించి సత్ప్రవర్తన కలిగినవారికిని, విద్యావిహీనులైనను సద్గుణులకును, కుటుంబము కలవారికిని దానమొసంగుట పరమార్థమనఁ జెల్లు. ఆఁకలిచే బాధపడుచు నన్నముఁబెట్టుమని మనకడకు వచ్చినవాఁ డేజాతివాఁడైనను వానికన్నదాన మొసరించుటయుఁ, కుంటివారలకు గ్రుడ్డివారలకన్నపానాదు లొసంగుటయుఁ బరమార్థమనఁ జెల్లు. ఈపైవారలకు దానముగా నొకవస్తువిచ్చినను నన్నమును బెట్టినను వారినినాపదనుండి రక్షించినను బ్రయోజనముకలదియగును. తదితరులకు దానమొసంగిన నిష్ప్రయోజనమ యగును. ఎటులనన? పిసిని తనముగలిగిన యొకని కొక వస్త్ర మిచ్చితిమని యనుకొనుఁడు. వాఁడుమనమిచ్చిన వస్త్రమును దీసికొని

యాపణవీథికరిగి యమ్ముటకుం జూపును. కాన మనమట్టివా నికి దానముచేయరాదు. మనమొక ధనవంతునింబిలిచి సంభావించి పదిరూప్యములనిచ్చితిమని యనుకొన్నాడు. వాడుతా ధనవంతుండనని గర్వించుచు మనమిచ్చిన దానిని నిర్లక్ష్యము చేయుచు నపహసించుచుండును. కాన ధనవంతులకు దాన మొనరించం గూడదు. దురభిమానియగు నొకనిని విందునకుం బిలిచి షడ్రసోపేతంబగు పరమాన్నంబుం బెట్టితిమని యనుకొనెడు. వాడు మనమిడినవిందును నెందుకుం గొఱంగాని దానిగా నొనరించుచుం దననెచ్చెలులవద్ద వదరుచుండును. కావున దురభిమానులకు దానముంగావించం గూడదు. వీరలకు దాన మొసంగుట "నీటిలోనివ్రాంతయె,, యని నమ్మవలెను. సుగుణములతోంగూడికొనిన బీదవారల కన్నమిడినను డబ్బు నిచ్చినను మరియేదానముంజేసినను ఫలవంతమగును. తగినకాలము నందుం జక్కనిపనిజేసిన నేదియైనను ఫలించును గదా. కాన ధనికి, దురభిమానికి, వాచాటునకుం, గ్రుద్ధునికి, లోభికి, దానము మున్నాటికిని చేయంగూడదు. మంచివారలకుం జేయుచుండవలెను.

ఇటుల దాన మొనరించుట మనుజులకేకాక సత్స్వభావముగల తిర్యగ్జంతువులకు దానముం జేయవచ్చును. ఇదియుంగూడ నుత్తమము. వీనికి దానముచేయుట యెట్లనిన? చీమలు మొదలగు మంచిపురుగులకుం జక్కెరమున్నగు మధుర పదార్థములం బెట్టుచుండవలెను. పశువులు నీరు త్రాగునటులం దటా.

కము నొకదానినిఁ ద్రవ్వించి వానికాహారార్థమై గడ్డిమొదలగువాని నియ్యవలెను.పక్షులు,వసించుటకు గూళ్లనునిర్మించి యవితినుటకుఁదగినపదార్థముల నిచ్చుచుండ వలెను. సాధుస్వభావముగలిగినమృగములకుఁ దగిన యాహారపదార్థముల నిచ్చుచుండవలెను.ఇట్లు దానముఁజేయు వారల నుత్తములనిచెప్పఁదీరవలయును.

మఱియు నేప్రాణి యైనను భయముకలిగి తన్నుశరణుఁజొచ్చినయెడల యథాసామర్థ్యముగ నభయ మొసంగి రక్షించవలయును. ఇదియే వదాన్యుని లక్షణము.ఇదిలేనివాఁడు దాతకానేరడు.

యోగ్యుఁడు దానము నీఁదలఁచిన వానినెవఁడు నాపలేఁడు హీనుఁడు.దానమీఁదలఁచియు నొకనిబోధకు లొంగి దానమియ్యక యాఁగిపోవును. వీఁడపకీర్తిపాలు కాఁగలఁడు. మఱియు లోకోపకారములగు దానములు కొన్నిగలవు.ఈదానములనొనరించినవారి నామములు బహుకాలము ప్రచారములో నుండఁగలవు.వీనివలనఁ బరలోకసౌఖ్యము కలుగును. కాన వాని నాచరించుటకుఁ బ్రయత్నించవలెను. ఆ దానము లేవియనిన? విద్యార్థులు చదువు కొనుటకై విద్యాశాలలనిర్మించుట. చెఱువులఁద్రవ్వించుట. తోఁటలువేయించుట.సత్రములగట్టించుట. దేవాలయంబులఁ బ్రతిష్ఠించుట. వైద్యశాలల స్థాపించుట. పుస్తక పత్రికాపఠనశాలల నెలకొల్పుట. సత్కృ

తిరంమటయు మొదలగునవి. వీనిని జేయుటకుఁ దమకు శక్తి లేని యెడలఁ జేతనైనంత సహాయముఁ జేయవలెను. వీరలు కీర్తివంతులగుదురనుటకుఁ గించిత్తుకూడ సందియము లేదు.

మనకున్నదానిలోఁ గొంచెమిచ్చినను పేదయెక్కువగా నానందమందుననియు మనకున్నదానినంతయు నిచ్చినను ధనవంతుఁ డామోదమును జెందఁడనియు, నభయదానంబొసంగిన నేప్రాణియైనను సంతోషించుననియు మనము తెలిసికొనవలయును.

ఇటుల దానమొసంగి కీర్తిఁగాంచినవారలు మనపూర్వులలోఁ జాలమంది కలరు. వారిలో నొకరిని జూపించుచున్నాను. సకలనీతివిశారదుఁడగు శిబియనురాజర్షి యజ్ఞంబమోఘంబుగాఁ జేసి సర్వజనులకును మృష్టాన్నమిడి యధ్వర్యులు సంతోషించునటుల దక్షిణల నొసంగి చేయఁదగినదానంబులెన్ని కలవో వాని నన్నిఁటిని యథావిధిగా నొనరించి లోకముచే "లోకోత్తర దాతృశిఖామణి" యని బిరుదమునంది యుండెను. ఈ సంగతి స్వర్గలోకంబున విని వెఱఁగంది యింద్రుఁడును, నగ్నియు, నీతని గుణంబులఁ బరీక్షించుటకై తలంచిరి. తరువాత వారిద్దఱిలో నింద్రుఁడు డేగయై యనలుఁడు పావురమై బయలుదేఱిరి. ఆడేగవలన నీపావురము భయమందుచున్నట్లు పరుగిడుచు ధర్మజ్ఞుఁడగు నాశిబి చక్రవర్తిని శరణుఁ జొచ్చెను. అటుతరువాత నాస్యేన మాకపోతమును దఱుముచు వచ్చుచుంట నాకపోత మాశిబి నృపరాజు సమీపమున నుండుటఁ

గాంచి కర్తవ్యమేమియుతోఁచక యారాజుతోఁ "రాజా! నీవు సకలధర్మవేదివని వినియుంటిని. కానఁ బ్రస్తుత మాఁకలిచే మిక్కిలి బాధపడుచున్న నాకాహారవిఘ్నము సేయఁదగునా? మఱియు "శ్యేనాః కపోతాన్ ఖాదయన్తి" అనఁగా "డేగలు పావురములను భక్షించు"నను వేదవాక్యాను సారంబుగా నాకాహారంబుగా నున్న దీపావురము. నాభార్యయు, బిల్లలు, నేను, నీ కపోతాహారములేనియెడల జీవించలేము. నీవొక జీవమును రక్షించుట కనేకజీవముల హింసఁబెట్టుట ధర్మవేనా?" యని యడిగెను. అంతనావదాన్యుఁడు "నీవు చెప్పిన దంతయు సత్యమే! కాని ప్రాణభయముచే వచ్చి రక్షించుమని కోరినది. ఇట్లాశ్రయించినదానిని వెడలఁగొట్టుట ధర్మమేనా? చెప్పు"మని యడుగుచు "నీవు పక్షివైనను ధర్మమెఱిఁగినటుల మాటలాడు చున్నావు. కాన నీకాసనంబున నుండు మృగంబుల మాంసంబులఁదిని నీయాఁకలిని దీర్చుకొనుము. కాని యీకపోతముపై నిఁక నాశ విడువుము" అని పలికెను. అంత నాడేగ "రాజా! నేఁదినఁదగిన దిదియే. దీనిని రక్షించుటకు నీకిష్టమున్న నీమాంసంబు నాకాహారంబుగా సీ"మ్మని పల్కెను. వెంటనే యారాజు తనకత్తితోఁ దన శరీరమంతయుఁగోసి కోసి మాంసమంతయు నాడేగకాహారంబుగా నొసఁగెను. అంత నాడేగ పావురములారూపములవీడి తమనిజరూపములం దాల్చి యారాజుతో "మేము వాసవాగ్నులము. నీదానమునకు, నీధర్మబుద్ధికి మెచ్చితిమి. కాన నీకీర్తి

బ్రిహ్మాదులున్నంతవఱకు తనశ్వరమై వృద్ధిఁజెందుఁగాక, నీశరీరము యథాపూర్వాకారముగా నుండుగాక, యని యాశీర్వదించి తిరోధానమైరి.

కాంచితిరా! ఆశిబిచక్రవర్తియొక్క దానము, ధర్మబుద్ధియు. ఆమహారాజు శరణాగత పరాయణ నిమిత్తమై తనశరీరమునుగూడ గోసియిచ్చెనుగదా. ఆహా! ఏమియాదానము! ఆయార్తత్రాణపరాయణత్వము. కాఁబట్టియే,వాస వాగ్నులు పరీక్షించి మెచ్చి యనేకవిధముల నాశీర్వదించిరి. సామాన్యులకిటులఁ గొప్పవారలదర్శనము కాఁగలదా? కాదు. కాన మనము మంచివారలకు దానముసేయుచు లోకోపకారములగుదానము లొనరింపుటకుఁ బ్రయత్నముగావించుచు దీనులకభయదానంబొసంగి కాపాడుచు నెక్కువకీర్తిఁ గాంచుచుందము.

తే. చెల్లియుండియు సైరణసేయు నతఁడు
బేదవడియును నర్థికిఁబ్రియము తోడఁ
దనకుఁ గలభంగినిచ్చువాఁడు, బుణ్య
పురుషులని చెప్ప రాజ్ఞులు గురువరేణ్య

(భారతము.)

ముఖస్తుతి.

ముఖస్తుతియన నెదుట నిచ్చకపుముచ్చటలాడుట.

ఈముఖస్తుతివలె మోహముఁ జెందించున దింకొకటిలేదు. ఈముఖస్తుతివలన ననేకకష్టములఁ బొందఁగలము. ముఖస్తుతినొనరించువార లితరస్థలములయందుఁ బుర్వఁదిట్టుచుందురు. కాన వీరిని మనదరికి రానీయఁగూడదు. రానిచ్చినను వారియిచ్చకపుమాటలకు లొంగఁగూడదు. సామాన్యముగా నిటుల ముఖస్తుతిసేయువారలు తమకసాధ్యమగు నేదియోయొకగొప్పకార్యమును దలఁచుకొని వచ్చుచుందురు. ఆకోరికయీడేఱువఱకు నటుల నుతించుచుందురు. అటుతరువాతఁ దూలనాడుట కుద్యమించుచుందురు. ముఖస్తుతిసేయువారలందఱు మోసగాండ్రనవచ్చును. కారణమేమన మనదగ్గఱ సకలజనమనోజ్ఞమగునొకపదార్థమున్నదని యనుకొనుఁడు. దానిని దాఁజేయు ముఖస్తుతివలన నపహరింపఁజూచుచుండును. మఱియు గొప్పవారలచే సత్కారమందుటకును ముఖస్తుతి సేయుచుందురు. లేక మోమోటమిచేతనైనను ముఖస్తుతిఁజేయుచుందురు. ముఖస్తుతి సేయువారలు, సామాన్యులగువారిని నింద్రునితో సమానమగుభోగముగలవారినిగాను, లోభులగువారిని దానకర్ణులనుగాను, కురూపులను సురూపులగాను, వేయేల! దుర్గుణములనన్నిఁటిని సుగుణములుగాను బరిగణించి స్తుతించుచు లేనిపోనిగుణముల నన్నిఁటి నారోపించి ప్రోత్సాహముఁ జే

యుచుందురు. కడకుఁ దాము వచ్చిన పనిని నివేదించి నెఱ వేర్చుఁడని కోరుచుందురు. ఆసమయమునఁ గొందఱు, వారొనరించిన ముఖస్తుతికుబ్బి తబ్బిబ్బుపడి వారిమాటకు మారుమాటాడనేరక వారుకోరిన పనిని దమసామర్థ్య మంతయు వినియోగించి కొనసాఁగునటులఁ జేయుచుందురు.

ఎటులైన నేమి? పరోపకారముఁ జేయుచుండిరికదా యని యనెదరేమో? కాని యటులఁజేసినది నిష్ప్రయోజన మేయగును. కారణ మేమన? ముఖస్తుతిసేయువారలు సామాన్యముగా నుత్తములుగా నుండరు. కాన నిట్టివారల కుపకార మొనరించుట మంచిదికాదని చెప్పియుంటినికదా.

ఎవరు మనయెదుటఁ గైకోలుసేయుచు మనమాచరించని మంచిగొప్పపనులను మనముజేసినటుల నారోపించి ప్రియముగా సంభాషించుచుందురో వారావల మగుడ మనల నిర్లక్ష్యముగాఁ జూచెదరు. కాన వీరిని శత్రువులుగా భావించుము. ఎవరు సద్బుద్ధితో మనయెదుట మనమంచిగుణముల దాఁచిపెట్టి దోసముల నెత్తిచూపించుచు వానికిఁ బ్రతిక్రియలఁ దెల్పుచు హితముపదేశించుచు మనలఁ గొనియాడక కఠినముగా మాటలాడుచుండెదరో వారావల మనమంచి గుణములఁ బ్రకటించి మనమెక్కువ సత్కీర్తిఁ జెందునటులఁ జేయుచుందురు. కాన వీరిని మిత్త్రులనుగా భావించుము.

ఈయిద్దఱిలో ముఖస్తుతిఁజేయువానిపలుకులు మనకుఁ జిలుకపలుకులుగా నుండును. కాని యటుతరువాత హీనదశ

కు లొంగియుండవలసివచ్చును. ఇఁక ముఖస్తుతి సేయనివారి పలుకులు మనకు ములుకులై పీడించుచున్నను తదుపరి నెక్కు వసద్వ్యశమొందునటులఁ జేయును. ఈముఖస్తుతి నంగీకరించి ప్రవర్తించుచుంటిమేని మోసముపోయి చెడకయుండము. కాన నొకపరిమైన నొకఁడువచ్చి మనముందట నిచ్చకపు మాటలాడుచువచ్చిన వానినావలకు దఱిమి "యిటుల నిఁక నాదగ్గఱ ముఖస్తుతిసల్పకు" మని హితోపదేశముఁ జేయ వలెను.

ఇటుల ముఖస్తుతివలన మోసపోయి చెడినవారలు పూర్వులలోఁ గొందఱు కలరు. వారిలో నొకనిని దార్ష్టాంత ముగాఁ జూపెద.

మున్ను తారకాసురునివలన బాధలఁబడుచు దేవతలు హవిర్భాగములులేకుండ నుండిరి. దీనిని దేవేంద్రుఁడుకాంచి తమకు వానిని నిర్జించుటకు శక్తిలేమిచే బ్రహ్మనురావించి తమబాధలఁదెలియపఱచి వానిని సంహరించుట కుపాయము చెప్పుఁడని పృచ్ఛించెను. అంత నాతమ్మిచూలి "ఇంద్రా! ఆతారకాసురుని జయించుట కీశ్వరునిపుత్త్రుఁడుతప్ప మన మెవ్వరమునుజాలము. కాననాయీశ్వరునికిఁ బుత్త్రోద్భవ మగునటుల నుపాయమాలోచింపు"మని యంతర్ధానమాయెను. అంత నింద్రుఁడటులనె చిరకాలమాలోచించి తనభటునిచే విష్ణుకుమారుండగు మారుని రావించి ప్రత్యుత్థానపూర్వకం బుగ నుచితాసనంబిడి కుశలమును బరామర్శఁజేయుచుఁ

బ్రియముగా సంభాషించుచుండెను. అంత నా కందర్పుఁ డా యింద్రుని వినయాదులకు సంతోషించి "మహేంద్రా! స్వర్గ లోకాధిపతి వగు నీవు, సామాన్యుఁడనగు నన్నుఁ బిలిపించుటకుఁ గారణ మేమి? మీరానతిచ్చినపని యేదియైన నవలీలగాఁ దప్పక చేయుదు" నని సాహసించి పలికెను. అంతనా దేవేంద్రుఁడు "మన్మథా! నీవు చతుర్దశభువన పరిపాలకుండగు విష్ణునిపుత్త్రుఁడవు. మహాపరాక్రమశాలివి. నీతో సమాన మైనవారెవ్వరు జగములను లేరు. మఱియు నాకు రెండస్త్రము లు కలవు. (1) నా వజ్రము (2) నీవను నస్త్రము. వజ్రము సమస్తప్రదేశములందును జొచ్చునుగాని విరాగుల జోలికిఁ బోనేరదు. నీవను నస్త్రమన్ననో కాముకులయందును, మానులయందును మఱియుఁ బ్రతిచోటను బ్రవేశించి కార్యము సాధించఁగలదు. కాన సర్వము నీయందున్న" దని లేనిపోని వానినిగల్పి యెక్కువగా స్తోత్రముఁజేసి యా మదనుని నుద్దేశించి "నెచ్చెలీ! నీమిత్త్రులమగు మేము తారకాసురుని వలన బాధపడుచున్నాము. వానిని సంహరించుట కీశ్వరకుమారుఁడు తప్ప మేమెవరము శక్తులముగాము. కాన మహేశునకుఁ గుమారసంభవమగునటులఁ జేయుము. తదుపరి మా బాధలఁదీర్పు"మని యనేకభంగులఁ గోరెను. అంత రతీదేవుఁడు తనసఖీసఖు లిరుగురు వద్దువద్దనుచుండ వల్లెయని పాకశాసనుని వీడ్కొని తనసఖుఁడగు వసంతునితో ఘోరముగాఁ దపమాచరించుచున్న గంగాధరుని, నతనినారాధించుచున్న

పార్వతీదేవినిఁజేరి వారిద్దఱినిఁగాంచెను. అంతఁదనసఖుఁడు చల్లనిగాలితోఁగూడికొనిన పుష్పపరిమళమెల్లెడ వ్యాప్తిఁ జేయుచుండఁ దానాయీశ్వరునిపై నస్త్రములఁబ్రయోగించు చుండ నది చేతినుండిజాఱెను. తిరిగి యాయస్త్రము నతఁడు తీసికొని సమ్మోహనమను నస్త్రమును బ్రయోగించెను. వెం టనే యాయీశుఁడు "ఎవఁడిటులనాపై నస్త్రముంబ్రయో గించువాఁడు. నేను రుద్రుఁడనని యామదాంధునికిఁ దెలియ దుకాఁబోలు. నాతపము భంగముఁజేసె" నని రౌద్రముకల వాఁడై భ్రుకుటి ముడివడ మూడవనేత్రమునువిప్పి యాకస ముస దేవతలందఱు "కోపముసంహరింపుఁ డుపసంహరింపుఁ" డను పలుకులు పలుకుచున్నంతలో నాయస్త్రమును బ్రయో గించిన మన్మథుని భస్మావశేషునిగా నొనరించెను.

చూచితిరా! ఆమన్మథుఁ డటుల నాశనమగుటకుఁ గారణమేమి? ఇంద్రుని ముఖస్తుతియేకదా? తనసఖసఖులిరు గురు వద్దువద్దనుచున్నను నాపని నొప్పుకొనుటకుఁ గారణ మేమి? ఇంద్రునిముఖస్తుతియేకదా? కాఁబట్టి యెవరైననిచ్చ కపుముచ్చటలకిచ్చగింతురేని నిటులనే వారికిఁ గీడులు మూడఁ గలవు. కాన మనము ముఖస్తుతికిలొంగి యేపనిలోను బ్రవే శించకూడదు. ఆముఖస్తుతిసేయువానిపని మంచిదా? లేక చెడ్డదా? యని విచారించి మంచిదైనయెడల సహాయముఁ జేయవలయును. అంతియకాని ముఖస్తుతివలన లొంగి యె

క్కువగా నతఁడు చెప్పుదానియందునఁ బ్రవేశించకూడదను ఈవిషయము జ్ఞాపకముంచుకొనుఁడు.

క. ఇచ్ఛకము భువిని వశ్యము
కుచ్ఛితమీలోకనింద • కోవిదునకు నీ
తుచ్ఛమున హాని వచ్చును
మచ్చరమే తన్నుఁ జెఱచు • మహిలో వేమా!.

అసూయ.

ఓర్వలేనితన మసూయ యనఁబడు.

మనుజున కీయసూయయుండిన నభివృద్ధికి రానేరఁడు. జనసుతులైన నీయసూయనుగలిగి యున్నయెడల వారు నిందాపాత్రులు కాఁగలరు. తనతో సమానమైనవారలు కొంచెముచ్ఛదశకుఁబోయినయెడల వారినిఁ గాంచి లోలోపలఁ గుందుచు సమయమునువేచి వంచింపఁ జూచుచుందురు. ఇట్టియసహనముకలిగినవారలన సహిష్ణులని యనెదరు. ఒకఁడు మంచిపనిఁ జేయుటయొ లేక వాఁడు ప్రజలచే సంస్తుతినిఁబొందుచుండుట యొకాంచియశక్తు దుర్జనులై యింటిలోపల నొకమూలఁ గూర్చుండి పరితాపముఁ జెందువారు కొందరసహిష్ణులుకలరు. అటులవృద్ధిఁ బొందినవానిని బాహాటముగా నసహిష్ణుతాలాపముల నాడుచుండెడివారు మఱికొందఱు గలరు.

యోగ్యులగు ధనికులు కొందఱొకమంచివిద్వాంసుని సన్మానించి యాయనకు బహుమానము లొసఁగుట కుద్యమించుచుండ నానంగతి నీయసహిష్ణు లెఱిఁగినవెంటనే యాతని గౌరవించువారల వద్దకువెళ్ళి ముందుఁ దాఁజెప్పుమాటల వారువినినను వినక పోయినను రహస్యముగా మెల్లఁగా" నా పండితుఁడు యోగ్యుఁడుకాఁడు. కాన గౌరవపాత్రుఁడుకాఁడ" నుమొదలగు ననత్యాంశములఁ జేకొని స్వకీయధనముపోయినటుల కర్ణమంత్రముల నుపదేశించుచుందురు. కాని యీయసహిష్ణువాక్యములు యోగ్యులకవాచ్యము లుగాఁ గన్పట్టును.

ఒకకవి లోకోత్తరసత్కవియై యాబాలవృద్ధులచేకొనియాడఁ బడుచు రసవత్తరములగు దనపొత్తములమొత్తముల జనుల చిత్తముల రంజింపఁజేయుచు లోకోపకారియై యొనగుచుండఁ గొందఱసూయాక్రాంతచేతస్కులై దురభిమానముచే నాకవీశ్వరునిఁ బ్రకటనముగాఁ దూలనాడుచు నెవ్విధమునసైన నాకవీశ్వరునియశ వడుగఁటుటకుఁ బ్రయత్నమొనరించుచు కృతార్థులమని తలఁచు చుందురు.వీనినిదగినటుల దండించినవారలు లోకపూజ్యులని చెప్పవచ్చు.

ఈయోర్వలేని వారిముందఱ మంచిబట్టలఁ గట్టి తిరుగుచుండినను మంచిమంచి యనుపానములతో నన్నమును సలక్షణముగాఁ దినుచుండి నను, జనులందఱు సంతసమునఁటులఁ బ్రోజ్యంబగు రాజ్యంబును బరిపాలించు చుండినను

లేక సద్గుణములవలనఁగాని పాండితివలనఁగాని, దానమువల నఁగాని, వన్నెకెక్కుచుండిన నాయసహిష్ణువులు చూడఁజా లక వారికిఁదగినటుల నెగ్గుల ఘటించుచుఁ దుదకు వారిని చీనులనుగాఁజేయుట కుంకించుచుందురు.

పైఁజెప్పినవిషయములందేకాక ప్రతి విషయమందు నను దనకంటె నితరుఁ డభివృద్ధిగానున్నాఁడనిన వానివృద్ధి నంతరింపఁజేయుటకు వీరు యత్నించుచుందురు. "ఒకరికి నున్నదని యేడ్వ నొకకన్ను, తనకు లేదని యేడ్వ నింకొక కన్నుపోయినదను సామెత నిక్కమగుచున్నది. ఎందువలనన? ఈయోర్వలేనివారు తమగతి ముందెటులఁగాఁగలదో దానిని విచారించకుందురు. కాబట్టి విచారించిన వారీయసూయక లిగియుండరని చెప్పగలను. అసూయకలిగినవారలు సర్వసు ఖములపీడి యప్రతిష్ఠతో నవసానదశకు రాఁగలరు.

ఇట్లసూయభావముకలిగియట్టి యధోగతికివచ్చినవార లు పూర్వులలోఁ గొంతమందికలరు. వారిలో నొకనిఁజెప్పెద.

తనయనుజులు నలుగురు చేఁదోడువాఁదోడుగానుండ ధర్మరాజుచేయురాజ సూయాధ్వరంబునకు దుర్యోధనుఁడరి గెను. అంత నతఁడామహాధ్వరంబు ముగిసినపిమ్మట మయు నిచే నిర్మింపఁబడినసభఁజూచి యందలి చిత్రములంగాంచి య బ్బురమందెను. అంత నామహారాజసభావిభవంబును, నా రాజసూయాధ్వర మహోత్సవంబును, గన్నులారఁజూడలేక పాండవులపేర్కొని నిజరాజధానియగు హస్తినాపురంబున

(షిల్లి)కుఁ జని కుందుచు నిద్రాహారాదుల విడనాడి కృశించుచుండెను. అంత నాతని యాంతరంగికమిత్రుఁడును, మేనమామయునగు శకుని తనయల్లునిఁజూచి “సుయోధనా! నీవేల యిటులఁ గృశించుచున్నావు? కారణముఁ దెల్పుమనియడిగెను. అంత నారాజరాజు “మామా! ఆధర్మరాజుసభావిభవంబును, నధ్వరముయొక్క తుదిదినమున నతఁడధ్వర్యులకు దక్షిణలొసంగి సత్కరించినపిమ్మట, ధర్మజ్ఞులగు ధౌమ్యాదులాసభయందాయుధిష్ఠిరుని నవరత్నఖచితసింహాసనాసీనుఁగావించి వివిధ దేశాగతరాజులాయజాతశత్రునకుఁ దెచ్చినరత్నములు, ముత్యములు, మణులు, ఏనుగులు గుఱ్ఱములు, కాల్బలము మొదలగుగొప్పగొప్పకానుకల నాయారాజులచే సమర్పింపఁజేయుచు జనులందఱు జయజయధ్వనులు సేయుచుండఁ “రారాట్టనుపేరుతోనుండిననేను జూచుచుండఁ బట్టాభిషిక్తునిఁ జేసిరి. అహో! ఏమివానివైభవము. మఱియు నతఁడు నన్ను రత్నపరిగ్రహణమందునిచెను. ఆధర్మరాజుయొక్క సదనము రత్నాకరమనఁ జెల్లు. ఆవైభవమంతయు నేఁగనులారఁ జూడలేక వీనులార వినలేక నిక్కముగా నిటులఁగృశించుచున్నాను. అతనిసంపదనంతయు నేఁబొందినపుడు సుఖముగా నుండఁగలను. కాన దీనికిఁదగిన యుపాయమాలోచింపుమని పలికెను. అంతనాశకునివిచారించి తనయల్లునితో “వారిసంపదనంతయుఁబొందుటకు మాయాద్యూతమొసాధనము. కాన దీనికి మీతండ్రి సమ్మతింపవలయు”

నని పలికెను. అంతట దుర్యోధనుఁడు తనమామతోఁ దండ్రి యగుధృతరాష్ట్రునిపాలికిఁబోయి నమస్కరించిరాజసూయ స భావైభవంబులఁ దెలియఁబఱచి తనయసహనముఁగూడఁ బ్ర చురపఱచి ద్యూతమాడుట కనుజ్ఞనిమ్మని కోరెను. అంత నాయాంబికేయుఁడు॥ కుమారా! నీతివిశారదుఁడగువిదురుఁడు సమ్మతించిన నేనంగీకరించెద,, ననియనెను. అంతనాదుర్యో ధనుఁడు ॥నాయనా! ఆవిదురుఁడు పాండవపక్షపాతిగాన స మ్మతింపఁడు. గనుక మీరానతిచ్చిననాతఁడంగీకరించినట్లే,, యని పలుభంగుల బాధపెట్ట నెట్టకేలకు గాంధారీపతి వల్లె యని వారిని వీడ్కొలిపెను. అంత నాయాంబికేయుఁడు వి దురుని బిలిపించి తనకొమరునిమనోరథమును దెలియఁబఱచె ను. అంత విదురుఁడాద్యూతము కులక్షయకారి" యనిచె ప్పెను. అంతట నాధృతరాష్ట్రుఁడు మగుడ తనసుతునిఁబిలి చి॥ సుతుఁడా! నీవును రాజసూయంబుఁజేసి వాసిఁగాంచు ము. నీకు ననేకరాజులు గొప్పకానుకలు తీసికొనిరాఁగలరు. వారిసంపదఁజూచి యోర్వలేనితనమును విడనాడుము. మా యాద్యూతము మానుకొనుమని యనేకరీతుల నీతులబోధిం చెను. కానియాదుర్యోధనుఁడు పెడచెవినిఁబెట్టెను. అంత నాధృతరాష్ట్రుఁడు పుత్త్రప్రేరితుఁడై విదురునిచేధర్మరాజుఁబిలి పించి తనకుమారునిఁబిలిచి "యికనీయిష్టమువచ్చినట్టుసేయు" మనిపలికెను. అంత నాదుర్యోధనుఁడు తనకుమారుగా శకుని ని బలవంతముగా ధర్మరాజును, నరవరగురువర నికర పరీ

వృతంబగు నాసభయందున జూదమాడుటకుఁ బ్రారంభము గలవారినిగా నొనరించెను. అందున ధర్మరాజోడుఁవడున ట్లుగావించెను. ఆధర్మరాజుయొక్క విత్తము నపహరించి కాననమునకు సతీసోదర సమేతముగాఁ బంపించి కృతార్థుఁడ నైతి,, ననియానందమందుచుండెను. ఇంతలో నాధర్మరాజా దులు తిరిగివచ్చి భండనమున నూఱుగురుతమ్ములతోఁగూడ నాసుయోధనునిఁ బరలోకగతునిగా నొనరించిరి.

విలోకించితిరా! ఆదుర్యోధనుఁ డాధర్మరాజుచేయు రాజసూయంబును, సకలజనానంద సంధాయకమగు నాస భావైభవంబును, జూచి సహానముగా నుండిన నిట్టి యిక్కట్టు ల కాటపట్టుకాఁగలఁడా? కాఁడు. వానియందోర్వలేని తన ముండుటంబట్టియే యిప్పటికిమనవార లాదుర్యోధను నసహి ష్ణువుగా లెక్కించుచుందురు. కాన మనమసూయకలిగి యస హిష్ణులమని యనుపించుకొనకయుండి సర్వసుఖములఁ బొందు టకు యత్నించుచుందము.

ఆ. వె. ఓర్వమిందు నైన నూరక కష్టాల
పాలుఁజేసి మిగుల బాధఁబఱచుఁ
గాన దాని మనము గైకొనంగనురాదు
మిత్రులార! సచ్చరిత్రులార.!

—•—

ఆశ.

ఆశయనగా నొకదానినిగోరుటయే.

ఈయాశయనునది ప్రతిమనుజునికి స్వాభావికముగా నున్నది. బాలురకు విద్యయందుఁ గోరికయుండును. యౌవనవంతులకు భోగాదివిషయము లందాసక్తి యుండును. వృద్ధులకుఁ దమపుత్త్రులయభివృద్ధియం దాశయుండును. కవులకుఁ గావ్యరచనయందును. గాయకులకు సంగీతమందునను, గోరికయుండును. రాజులకుఁ బరరాజ్యస్వీకరణమం దాస యుండును. విరాగులకు భగవంతునిఁజేర నపేక్షయుండును. వేయేల? ప్రతివానికి నేదోయొకదానిపై నాశయుండియే తీరు. దీనిని బోఁగొట్టుట కెవరునుజాలరు. ఇటులఁ గోరికయుండుటమంచిదనియే నాయభిప్రాయము. ఎందులకనఁ? మన మొకఫలమును గోరనిదే యేపనినిఁ జేయఁజాలము. ఈయాశయే మనయభివృద్ధిసూచకము. ఈయాశవలననే కష్టములనుండి విడుదలఁ జెందుచున్నాము. కాఁబట్టి ప్రతివాఁడాశకలిగియుండుట మంచిదేకాని తనతలకుఁదగనియాశ కలిగియుండఁగూడదు. ఈతలకుఁదగనియాశనె యత్యాశయని యనెదరు. ఇది మంచిది కాదు. ఎవఁడైనను, దనసామర్థ్యమును గుర్తెఱుఁగక గొప్ప కోరికలఁగోరఁగూడదు. ఒకవేళ నటులఁ గోరినను నవి వ్యర్థములు కాఁగలవు. వీనినే గొంతెమ్మకోరికలనెదరు. ఇట్టి వ్యర్థమగునాశనే దురాశయని వచించెదరు. దీనిని నేను మున్మా

టికి నిరసించుచున్నాను. కారణమేమన? దురాశ, విషవృక్షముతో సమానముకాఁబట్టియే!. విషవృక్షతుల్యమగు నీదురాశను గోరినవారల కది విషఫలములనిచ్చుచుండును. వానిని దినినవారలగతిఁ జెప్ప,వ్రాయ, నలవిగాదు.

దురాశ, యొకతల్లికిఁబుట్టిన కొమరులను విడఁదీయుచున్నది. వారలను న్యాయసభలకెక్కించుచున్నది. అంతవారిచే సొమ్మునంతయు నమ్మొక్రనరింపఁ జేయుచున్నది. మఱియుఁ దండ్రికొమరులకుఁ దలపట్లు పట్టించుచున్నది. జనులయైకమత్యమును ధ్వంసము సేయుచున్నది. ఇది, యది,యననేల? దురాశ, సుఖములన్నింటిలోఁ బాపి యనేకకష్టములజేయించఁ గలదు. దురాశ,చేయఁ దగనిపనులఁ గూడఁజేయించఁ గలదు. ఒకవేళ మనము దురాశకులోఁగి చేయఁదగనిపనులఁ జేసిన నవి మననాశనమునకు కారణములగుచుండును. దురాశ గలిగిన వారలకుఁ దృప్తియుండదు. తృప్తిలేనివారల కొకకాసైన (పైసలో 5 వవంతు) నివ్వగూడదు. ఒకసమయమున నిచ్చినను నది బూడిదలో నాజ్యముఁబోయుటయె యగును. దురాశగలిగినవారలు, తమసామర్థ్యములగుత్తెఱుఁగక గొప్పగొప్పపనులఁ జేయ నుంకించుచుందురు. ఇటులఁ బ్రయత్నించుట "అందని మ్రానిపండ్లకు నఱ్ఱులుజాచుటయె" యగును. దానివలన నితరులనగుబాటుకు లోనగుచుందురు. మఱియు నవమానముల కొడిఁ గట్టవలసివచ్చును.

ఆమూల్యములగు బాల్యయౌవనములుగడచి వార్ధక్యమువచ్చినను నానమాత్రమువిడనాడక యుండును. ఈ యాశకంతమే లేదు. ఇట్లంతములేనిదురాశ మనమునఁ గలిగి యుండఁగూడదు. కలిగినయెడల నిడుములఁబడఁగలము. ఇట్టి దురాశవలన నిడుములఁబడినవారలు కొందఱు కలరు. వారిలో నొకనిని జెప్పుచున్నాను.

తొల్లి దుర్యోధనమహారాజు దురాశచేఁ బిన్నవారలును, దనపినతండ్రికుమారులును నగుధర్మరాజాదులకు భాగమెగవేయఁదలఁచెను. అందులకుఁ దగినకపటోపాయముల ననేకములఁ జేసెను. అవియన్నియు వ్యర్థములాయెను. తుదకు ధర్మాత్ములగునాధర్మరాజాదులను జంపనెంచెను. అందునకుఁ దగినదురాలోచనము దురాత్ములతోడ నొనరించి తనతండ్రిచే నాధర్మరాజాదులు కాశీపట్టణమునకుఁజనునటుల వారికిఁ జెప్పించెను. తదుపరి యాదుర్యోధనుఁడావారణావతమున ధర్మరాజాదులునివసించుటకై తననెచ్చెలియగు పురోచనునిఁబిలిచి రహస్యముగా వానితో "నీవుముందుగాఁ గాశీపట్టణమునకుఁబోయి నయనాభిరామముగా నొకలక్కయిల్లుఁ గట్టుము. మఱియు నీవుకట్టినలక్కయింటిలో వారేమఱి కాఁపురముఁజేయుచుండుతఱి నాయింటికిఁజిచ్చుపెట్టి వారిని దగ్ధులనుగాఁజేయుము" అని పంపెను. అంత నతఁడటులఁజేయుటకుఁజని లక్కయిల్లు సొగసుగాఁగట్టి సిద్ధముగా నుండెను. తరువాత ధర్మరాజాదులు తమపెదతండ్రిగారియానతిని శిర

సీవహించి గురుకులవరుల యాజ్ఞగైకొని యావారణావతమ్ము
నకుఁ జని యాలక్క యింటిలోనె జాగరూకులై సుఖముగాఁ
గాఁపురముఁ జేయుచుండిరి. కొంతకాలమైన తరువాత నీతివి
శారదుఁడగు విదురుఁడు ఖనకుఁడను నొకనిని బిలిచి వానితో
"నీవు వారణావతమ్మునకుఁ జని పాండవులఁ జేరి పరమరహస్య
ముగా నీ బహుళచతుర్దశీదివసమున రాత్రియందుఁ బురోచ
నుఁడను వాఁడు మీ యున్న లక్క యింటికగ్గి పెట్టి మిమ్ములను
దగ్ధులగాఁ జేయగలఁడు. కాన జాగ్రత్తతో నుండుఁడని వారికిఁ
జెప్పవలసిన"దని పంపించెను. అంత నా ఖనకుఁ డట్లనే చేసెను.
అంతట భీముఁడా నియమిత దినమున రాత్రియం దాపురోచ
నుఁ డా యింటికగ్గిఁ బెట్టకమునుపె యాపురోచనాదు లాయిం
టిలోనే గాఢనిద్రఁ బొరలుచుండెడి సమయమున నాలక్క యిం
టికిఁ జిచ్చుఁ బెట్టి విదురుని పంపున వచ్చిన ఖనకునికిఁ దమ క్షేమ
ముఁ దెలియఁబఱచి తన యన్నను, దమ్ములను, దల్లిని, దనపై
నిడికొని యొక బిలమును సొచ్చి యొకచో సుఖముగాఁ జేరెను.

చూచితిరా! ఆదుర్యోధనుఁడు దురాశచేతఁ బిన్నవార
లగు పినతండ్రి కుమారుల భాగమున కెగనామముఁ బెట్టఁద
లఁచెనుగదా! తుదకు వారినిఁ జంపఁదలఁచెనుగదా! దాని
కిఁ దగిన యుపాయ మాలోచించి పురోచనునిచే లక్కయిల్లుఁ
గట్టించి వారిని నాశనమును జేయుమని యాపురోచనుని కు
పదేశమొనరించి పంపించెనుగదా. అతఁ డావిధమునఁ జేయు స
మయమును వేచియుండ నింతలో భీముఁడు తెలిసికొని యాపు

రోచనుఁడు పెట్టకమునుపె తానగ్గి నాయింటికంటించి వారి ని దగ్ధులనుగా నొనరించి మాతృసోదరసమేతముగా సుఖముగా నొకచోఁ జేరెనుగదా. ప్రస్తుతము దురాశవలనఁ జెడినదెవరు? దుర్యోధనుఁడేకదా. ఈతఁడుతన్నుఁ గట్ట దాళ్ళు తానె తెచ్చుకొనెనుకదా. వీని కీదురాశయె లేనియెడల బాగుపడునుగదా. కాఁబట్టి దురాశఁ గలిగినవారలు దుఃఖభాగులగుదురు. కావున మనము దురాశవిడనాడి తగినయాశ కలిగియుండి సత్కార్యములఁ జేయుచుందము.

క. అది సర్వదోషముల కా
స్పద మది దురితక్రియానుబంధంబులకున్
మొదలు నిరంతర దుఃఖ
ప్రదమని మదిఁదలఁచి తృష్ణఁబాతురు సుమతుల్
(భారతము.)

అహంకారము.

నేనే శ్రేష్ఠుఁడననుబుద్ధిని జనింపఁ జేయునదియహంకారమనఁబడు.

ఇది, తన మాటకెదురు మాటాడకయుండునపుడును, లోకము తాఁజెప్పుదానినె విశ్వసించి యాచరించునమయము నందునను, మఱియు నొక విషయమునఁ దానధికుఁ డని జనులచేఁ బొగడ్తను బొందినపుడును జనించుచుండును.

ఈయహంకారము, ధనాహంకారము, కులాహంకారము, విద్యాహంకారము, రూపాహంకార, మను పేరులతో నాలుగువిధములుగా నుండును.

అందున మొదటిది ధనాహంకారము. అనఁగా డబ్బువలనవచ్చినగరువము. ఇది, దరిద్రులమీఁదికి నొంటికాలిపై లేచును. భృత్యులను వేధించుచుండును. ముఖస్తుతులఁ గోరుచుండును. క్రోధమునకుఁ బ్రోత్సాహముఁ జేయుచుండును. యుక్తాయుక్త విచారణ సన్నగిలఁజేయును. అధర్మములకు ముందంజవేయును.

రెండవది కులాహంకారము. అనగా మంచికొలమునందుఁ బుట్టినందువలన వచ్చినగరువము. ఇది తక్కువజాతులపై హుటాహుటిఁ జనుచుండును. తనకంటెఁ దక్కువజాతిలోనుండువాఁడు విద్వాంసుఁడైనను వానినిఁ దృణీకరించు చుండును.

మూఁడవది విద్యాహంకారము. అనఁగాఁ జదువువలన వచ్చినగరువము. ఇది, విద్యావిహీనుల మనుజులుగాఁ బరిగణించదు. కించిజ్ఞులను నీచులనుగా లెక్కించుచుండును. సరివారలను వెక్కిరించును. ఎక్కువవారలకుఁ గపటవినయమును జూపుచు వారిని నిర్లక్ష్యముగాఁ జూచుచుండును. తనతో సమానమైనదింకొకటి లేదని తలఁచును.

నాలుగవది రూపాహంకారము. అనఁగా సొగసైన యాకారమువలనఁ గలిగినగరువము. ఇది, యబలలపై దహా

లునఁ జనుచుండును, ప్రతిసుందర స్త్రీయును తన్నుఁజూచిమో హాముఁజెందుచున్నదని భ్రాంతిఁబడ జేయుచుండును. డంబము కొఱకై ధనమును వ్యయముఁజేయించు చుండును.

మిత్రులారా! ఒక్కొక్క గరువ మెంతనష్టముకలిగిం చుచున్నదో కనుగొంటిరికదా. ఇఁక నీనాలుగు నొకచోఁ గలిసి పనిఁజేయుచుండిన నిఁకేమిసెప్పవలెను? చెప్పవలను పడని దురవస్థల ఘటించునుగదా. ఇట్టిగర్వముగలిగిన వార లను గర్వులని యనెదరు. వీరు మొదటఁ దమతోసమానులు మాత్రము కొందఱుగలరని తలఁచుదురు. అటుపైఁ దమతో సమానులుకాని తమకంటె గొప్పవారలుకాని లేరని యెం చుదురు. అంతట నీభూలోకమునుగూడ మేమే సృజించితి మని యనుకొనుచుందురు. ఆహా! ఏమి! ఈయహంకారుల మహిమ! భగవంతునిగూడ నిరసించుచున్నారుకదా. ఈయ హంకారు లితరులను బ్రేమింపరు, ఇతరులచేఁ దాము బ్రే మింపఁబడరు. డంబమునకై లేనిపోని చేతఁగానిపనులనెత్తిని వేసికొని తన్నుకొనులాడుచుండురు. వీరవమానములఁబడు చుందురు. యుక్తాయుక్తవిచారణలేని యీగర్వులు మనీషుల కు గర్హ్యులు కాఁగలరు. ఈయహంకారు లదివఱకున్నగౌర వముకూడ నీగర్వముచేతఁ గోల్పోవుదురు. మఱియు వీరిప్రా ణములకు హానియుఁగూడ సంప్రాప్తించఁగలదు.

ఇటుల గర్వమువలనఁ బ్రాణహానిని బొందినవారును

బ్రాహ్మణులలోఁ గొందఱు కలరు. వారిలో నొకనిని జూపించుచున్నాను.

మున్ను మాహిష్మతీపురంబునఁ గార్తవీర్యార్జునుఁడనువాఁడు దత్తాత్రేయానుగ్రహంబున సకలసంపదలఁబొంది సుఖముగా సహస్రబాహువుల రాజ్యముఁ బరిపాలించు చుండెను. అతఁడితరరాజులను దనకుఁ గప్పముఁగట్టువారలనుగాఁ జేసికొని తనయాజ్ఞకు నందఱిని లోఁబఱచుకొను చుండెను. ఆసమయమునఁ దనకత్తి కెదురుకత్తి లేకయుండెను. అందువలన నాకార్తవీర్యార్జునుఁడు నాతోసమానుఁడగు పరాక్రమశాలి యీలోకమున లేఁడని గర్వించి యథేచ్ఛముగా నుండెను. అట్టితఱి రావణాసురుఁడు దిగ్విజయార్థం బీరాజుసమీపమునకుఁగూడ వచ్చెను. అంత నీయర్జునుఁ డారావణుని బాధించి తనచెఱసాలలోఁ గొన్నిదినములుంచి జాగ్రత్తగా నుండుమని బుద్ధిఁజెప్పి చెఱసాలనుండి విడుదలఁజేసి పంపించివేసెను. వీనిని జయించుటవలన గర్వమధికమాయెను. అంత నొకసమయమున నీయర్జునుఁడు జమదగ్నియాశ్రమమునకుఁ జనెను. అంత నాజమదగ్ని యతిథిగావచ్చిన యారాజును సత్కరించి తనహోమధేనువునురప్పించి మృష్టాన్నములఁ గురిపించి యారగింపఁజేసెను. అంత నారాజా యన్నముఁగుడిచి కూర్చుండి యిదివఱకాహోమధేనువుచేసినపని కత్యాశ్చర మందుచు దానినపహరింపనెంచి "దీనినింటికిఁ దీసికొనివెళ్ళుఁ" డని తనసేవకుల కాజ్ఞనొసఁగెను. అంత నారాజభటులు,

జమదగ్ని వలదని చెప్పుచున్నను వినక యాహోమధేనువును దోలుకొనిపోయిరి. అంత నారాజుకూడఁ దన పురమునకుఁ జనెను. అటుతరువాత నాజమదగ్నికుమారుఁడగు పరశురాముఁడీసంగతియంతయువిని యాగ్రహముతో నారాజునగరమును జేరెను. అంత నారాజు తనకడకువచ్చిన పిల్లఁడగు నీపరశురామునిఁజూచి వీఁడు బ్రాహ్మణవిధంబున నుండుట మాని భండనమునకువచ్చియున్నవాఁడు. కాన వీనిని నిర్జించ వలసినదే యని గర్వముతో నాపిల్లనితో యుద్ధమొనరింపసాఁగెను. తుదకా పరశురాముఁడా కార్తవీర్యార్జునిని యమపురి కంపివేసి తనహోమధేనువును దీసికొనివచ్చి తండ్రికి సమర్పించెను.

కంటిరా! ఆకార్తవీర్యార్జునుఁడు గర్వముచేత నన్యాయమునకు దిగెనుగదా. దానివలన నతఁడు యమపురిఁజేరవలసి వచ్చెను. అతఁడేయననేల? నేనిప్పు డుదాహరించిన యితిహాసము వలన రావణుఁడు పరాభూతుఁ డగుటయుఁ గార్తవీర్యార్జునుఁడు మడియుటయుఁ గూడ నిందులకు దాహరణములే! తుదకుఁ బరశురాముఁడు గూడ శ్రీరామునిపట్టున నిందులకే యుదాహరణముగాఁ గలిగెను. దీనివలన మనము తెలిసికొనవలసినదేమి? గరువమనునది యెంతటివారికిని బరిహరింపరానిది. కావున దానిపట్ల మనము కడుజాగరూకులమై మెలఁగవలెను. గరువమన్నను నహంకారమన్నను నొకటే! ఈ యహంకార మాపత్కరము. ఈయహంకారమును విద్యార్థు

లు కలిగియుండిన యెడల వారివిద్య పాడగును. ధనవంతులీ గర్వమును గలిగియుండిన వారు తమధనమును వ్యర్థముగా వ్యయ మొనరించు చుందురు. విద్వాంసులు దీనిని గల్గియుండిన వారికుండు గౌరవము నాశనమగును. వేయేల? ఎవనికైన నీగర్వము కష్టము కలిగించునదియె యని నమ్మవలెను. ఎంత యభివృద్ధి యగుచుండిన నంతతగ్గియుండవలెనుగాని నిక్కియుండఁ గూడదు. అట్లున్నవారలె లోకోత్తర సత్పురుషులు కాఁగలరు. కాన మనమహంకారము విడనాడి వినయముగా నుందుము.

క. గరువముఁ గలిగిన మనుజుఁడు
కరముగ నలజడులఁ బొందుఁ గాన దానిన్
సరసర విడుచుచు వినయము
నరుసమునన్ బొందవలయు నని యుండ్రైనన్.

కోపము.

కోపమనఁగా నొకరిపైఁ గినుకఁ జెందుటయె!

ఇది గర్వమువలనఁ గాని, తనపని కొనసాఁగనపుడు గాని యితరులు చేయరాని పనులఁ జేసినపుడుగాని జనించుచుండును. పాము కఱచినవిషము క్రమక్రమముగా నాశరీరమంతయు వ్యాపించినటుల నీకోపము వృద్ధిఁ జెందుచుండును. అంత నిది మనుజుల గుర్తింపరాని యనర్థములకు…

ణములవలె నెఱ్ఱఁ జేయుచుండును. అక్షమించు సూర్యునివంటిది ముఖము నెఱ్ఱఁబాఱఁ జేయును. తోఁకఁద్రొక్కిన త్రాచు పామువలె బుస్సలుకొట్టించును. కుక్కవలె మొఱిఁగించు చుండును. కోఁతివలెఁ జెంగుచెంగున గంతులు వేయించుచుం డును. ఏనుఁగుతొండమువలె నిట్టటుఁ జేతులఁ ద్రిప్పించుచుం డును. పెద్దపులివలె దుమికించుచుండును. పటపట పండ్లుగీ టించుచుండును. తులువమాటలాడించును. అస్పత్రముల నా డించును. తుదకు దెబ్బలాటకుఁ బురిగొల్పును. ఆసమయము న నీకోపమునకుండు శక్తి మఱియొకదానికి లేదు. ఈకోపము మోహముఁ జెందించును. మోహము బుద్ధియందు భ్రాంతిఁ గలుగఁజేయును. ఆభ్రాంతి క్రమ క్రమముగా బుద్ధిని నాశ నము నరించును. బుద్ధినాశనమైనవాఁడు నశించఁగలఁడు. కాన నీకోపముచేయుచుండు చెనఁటుపనులను వర్ణించుటకు వేనోళ్లు గలచిలువకైనను దరముగాదు. ఇట్టి క్రోధముకలిగినవారిని క్రుద్ధులని చెప్పెదరు.

ఈముంగోపులు బుధులైనను జంకక దుష్కార్యము లంజేయఁగడంగుదురు. ఇటుల వీరాచరించుటవలన సజ్జనుల కుఁ బూజ్యులుగానేరరు. కాని యీబుధులొకపరి కోపముఁ జెందినపుడు సజ్జనుఁడొకఁడాతనిఁజేరి మీరిటులాచరించఁగూ డదు. కాన నూరకుండుఁడని బోధించిన వానికితని మాటవిని కలహమాడక యూరకుందురు. అటులనె సజ్జనుఁడు చని దు రాత్మునికిఁ జెప్పినవాఁడు మఱింత కినుకనూనును. కాని మిన్న

కుండునా? మిన్నకుండఁడు. చక్కనిపాలు పొంగువచ్చుసమ యమునఁ గొంచెము నీరుఁజల్లిన నాపాలు పొంగుమానియుం డును. ఆనీరునె క్రాగుచున్ననూనెలోఁ జల్లినయెడల నానూ నె మఱింత భగ్గునమండి యిల్లుఁగాల్పకయుండునా? ఉండదు. కాఁబట్టి సజ్జనుఁడు కోపిష్ఠుడైనను పెద్దలమాటవిని కినుకమా నుననియు, దుర్జనుఁడు వినక యింక నెక్కువదౌర్జన్యమును జూపుననియుఁ దెలిసికొనవలయును. ఈముంగోపులు తారతా మ్యభావములం గమనించరు. కాని తమకంటె నెక్కువబల ముగలవానిపైఁగాని తమయధికారిపైఁగాని కినుక సాధ్యమై నంతవఱకుఁ జెందరు. కినుక వారిపైఁగలిగియున్నను నేమియుఁ బ్రయోజనము లేదని యీముంగోపులకుఁ దెలియును. కోప ముగలిగినవారలు కష్టములఁజెందినతరువాతఁ బశ్చాత్తాప మందుదురు.

అటులఁ గినుకచేఁ గష్టములఁబడి పశ్చాత్తాపముఁ జెందినవారు పూర్వులలోఁ గొందఱు కలరు. వారిలో నొకనిఁ జప్పె:

మున్ను దుర్వాసమహర్షి విష్ణుభక్తశిఖామణియగు నంబరీషునిసదనమునకుఁ జనెను. అప్పటి నాతఁడు ద్వాదశీపా రణఁజేయ నుద్యమించుచుండెను. కాని యీ మహర్షి తన కడకువచ్చినసంగతిని విని యచటనుండి లేచి ప్రత్యుత్థాన పూర్వకంబుగ నామహర్షినిఁ దోడ్కొనివచ్చి యుచితాస నంబిడి సకుంబాటసి నాయింటికిపుడె విందునకురమ్మని విన

యపూర్వకముగాఁ గోరెను. దాని కామహర్షి యంగీకరించి "ఇదుగో వచ్చెద" నని స్నానార్థమై యమునానదికిఁ జనెను. అంత నారాజు తనమనమున "నీమహర్షి యిదుగోవచ్చెద నని చనెను. ఇంకను రాకపోయెను. కాలమా యతిక్రమించు చుండెను. వ్రతమా భంగమగుటకు సిద్ధముగానుండె. ఏమి చేతు" నని జిజ్ఞాసఁ బడుచుఁ బండితమతరీతిగా వ్రతభంగము కాకుండుట కుదకముమాత్రము పుచ్చుకొని స్వాతివానకు ముత్యపుచిప్పయెదురుచూచి నట్లామహర్షికై యెదురు చూచు చుండెను. అంత నాదుర్వాసమహర్షి వచ్చి యారాజు సలిలముఁ ద్రాగినసంగతిఁ దెలిసికొని కోపముతో "రాజా! నన్ను విందున కుఁబిలుచుట యెందుకు? అభ్యాగతినగు నాకంటె ముందుగా నీవు భుజించియుండుటకే నా?" యని పలుకుచుఁ దననెత్తిని నుండు నొకజటను పెరికి "ఈయంబరీషునిఁ గాల్చివేయుగాక" యని యాతనిపై విసిరివేసెను. అంత నాజట భగ్గుభగ్గున మండుచు నాయంబరీషుని సమీపించెను, అంత నారాజు విష్ణుమూర్తిని ధ్యానింప నాభక్తవత్సలుఁడు భక్తరక్షణార్థమై చక్రమునంపెను అంత నాచక్రమామహర్షి ప్రయోగించినజటకొక్క మంటలనారిపి తిరిగి తానుభగ్గుభగ్గున మండుచు నాయంబరీషుని బాధించువాఁడును, ముంగోపియు నగుదుర్వాసుని జుట్టుముట్టెను. అంత నాదుర్వాసుఁడా మంటలకుఁదాళ లేక గుహలను సముద్రములను జొచ్చెను. ఆతని వెంబడి నీ చక్రమునుజొచ్చెను. తుదకామహర్షి సత్యలోక కైలాసముల

కుఁ జని బ్రహ్మమహేశ్వరులఁ బ్రార్థించి మంటలార్పఁ జేసి కోరెను. దానికి వారు మావలనఁగాదనిరి. అంతట విష్ణుమూర్తినిగూడ సందర్శించి యతనినిగూడఁ బైవిధమునఁ గోర నతఁడుకూడ నావలనఁగాదు. కాని నాభక్తుఁడగునంబరీషుని వలన నీమంటలు చల్లారఁగలవని చెప్పెను. అందులకామహర్షి ఖిన్నుఁడై యిదివఱకు మంచివానిని బాధించుటవలనఁగదా మగుడ బాధలఁబొందుచుంటినని పశ్చాత్తాపముఁజెందుచు చివరకాయంబరీషుని సమీపమునకేవచ్చి యీమంటలనార్పి నాబాధఁదొలఁగింపుమని ప్రార్థించెను. అంత నారాజు విష్ణుమూర్తియనుగ్రహమున నాతనిబాధఁ దొలఁగింపఁ జేసెను. తదుపరి వారిద్దఱుకలసి యన్నమును భుజించిరి.

చూచితిరా? ఆదుర్వాసుఁ డారాజునుగోపముచే హింసింప మొదలిడెను. దానికిఁ బ్రతిఫలముగా నామహర్షి యెంతకష్టపడెనో తెలిసినదికదా. అతఁడు కోపమువలన నెంత యవమానముఁజెందినది యెంతపశ్చాత్తాపముఁ బొందినది యుఁ దెలిసికొంటిమికదా. కాఁబట్టి యెవరైననుగోపమువిడనాడినవారు సుఖింపఁగలరు. కాన మనము కోపమువీడి శాంతముగలిగి సౌఖ్యములఁ బొందుచుందము.

ఆ. వె. కోపమునను ఘనత • కొంచెమై పోవును
కోపమునను మిగుల • గోడుఁజెందుఁ
గోప మడచెనేని • గోరిక లీడేరు
విశ్వదాభిరామ! • వినుర వేమ!.

విమర్శనము.

చక్కఁగా విచారించుట విమర్శన మనఁబడు.

ఇది, చెఱుగుపనులను జేయించనీయదు. ఇదియె, లాభాలాభములగుఱించి దూరాలోచనమును జేయించును. ఇదియె గుణాగుణములఁ దెలియఁ బరచు చుండును. ఇదియె లోకజ్ఞానముఁ గలిగించుచుండును. ఇదియె, పాండిత్యము వృద్ధిఁ జేయుచుండును. ఇదియె తత్తఱపాటు నాపును. ఇదియె, నిదానము గలిగించుచుండును.

కాఁబట్టి వివిధఫలప్రదంబగు నీవిమర్శనము మనుజజాతికంతకు ముఖ్యము. ఇట్టివిమర్శనముకలిగినవారల విమర్శకులని చెప్పెదరు. వీరు తాము చక్కఁగా నడచుచు నితరులనుగూడ మంచిత్రోవల నడపించుచుందురు. వీరొకదాని విషయమై చర్చింపఁదలఁచినప్పుడు దానికి సంబంధించినయట్టి కొన్నివిషయములఁ బరిశీలించి బలాబలములఁగాంచినకారణముగా నిక్కమగుసంగతిని సిద్ధాంతీకరించుచుందురు. మఱికొన్నిసంగతులయందు వీరెక్కువగాఁ బరిశ్రమఁజేసి హేతుసహితముగాఁ గ్రొత్తసంగతులను లోకమునకుఁ దెలియఁబఱచుచుందురు. దాన లోకోపకారముకల్గునుగదా. కాఁబట్టి యీవిమర్శకులు సర్వులకు విశేషశ్లాఘాపాత్రులు. కవియైనను బండితుఁడైనను గాయకుఁడైనను శిల్పియైనను గావచ్చునుగాని విమర్శకుఁడనఁబడుట మాత్రము కష్టము. కారణమేమన?

ఈవిమర్శకు లేవిషయమును గైకొని విమర్శింపఁ దలఁచిరో యావిషయమందు వారికంటె నెక్కువ తెలిసినవాఁడై యుండవలెను. ఇది చేదు. ఇది తీపు. ఇది పులుసు. లోనగురుచులను దెలియఁబఱచు నాలుకవలెనె యీకార్యము మంచిది. యీకార్యము చెడ్డది. యని యీవిమర్శకులు తెలియఁబఱచుచుందురు.

లోకమునఁ గించిజ్ఞులు వాచాటుని బండితునిగాఁ దలచుచుందురు. అట్టిపట్టున నీవిమర్శకు లాపరిగల్భుని సత్త్వముఁ దెలిసికొని యూహించిజ్ఞులకుఁ దెలియఁబఱచుచుందురు. ఎవ్వఁడైన నొకరు వచ్చి తమబోధలవలన మఱియొకనిని మోసముఁ జేయఁజూచిన యెడల నాసంగతి నీవిమర్శకులు గ్రహించి యూహించినావల దఱిమివేయుదురు. ఇట్టి సద్విమర్శకులు పూజ్యులు.

ఇఁక దుర్విమర్శకులు కొందఱు కలరు వారు దుర్విమర్శకులని వారి కారణములవలననే స్థిరీకరించవచ్చును. వారు మంచివానినిఁ గూడఁ గుతంత్రములచే నేదియో కొన్ని యల్పకారణములను గైకొని తప్పులని చెప్పెదరు. మఱియు వీరహంకారపూరితచేతస్కులై యుందురు. కాన నీదుర్విమర్శకులు దూషణీయులు.

సద్విమర్శకులు వచించినపగిది మనము మనతప్పులను దిద్దుకొనవలయును. విమర్శించిన కొలఁది మంచిమంచి సంగతులు బయలువెడలును. సానఁబెట్టినకొలఁది వజ్రము ప్రకా

శమగును గదా. ఈసద్విమర్శకులు నిష్పక్షపాతముగాఁ జె ప్పిన విషయము మాలిన్యరహితమై పదునాఱువన్నె మేలిమిబంగారువలె బాగుగా నుండును. ఈసద్విమర్శకులకు విమర్శనగ్రంథములను వ్రాయుటకుఁ బ్రోత్సాహముఁ జేయు చుండవలెను. మనము వారు చెప్పినమాడ్కి నడువవలయును. దాన మనమనేకలాభములఁ బొందఁగలము.

అటుల లాభముఁబొందినవారలలో నొకనినిజూపించు చున్నాను.

మున్ను శ్రీకృష్ణమూర్తి ద్వారకానగరంబునఁ దన పేరోలగంబున సుఖంబుగాఁ గూర్చుండి యుండెను. అత్తఱి ధర్మరాజుపంపున నొకఁడువచ్చి "అయ్యా! ధర్మరాజుగారు రాజసూయాధ్వరంబుఁజేయఁదలఁచిరి, కాన వారికిఁ బ్రధానులగుమీరు తప్పకరం" డనిచెప్పి చనెను. అంత నారదమహర్షి వచ్చి "శిష్టరక్షకా! ప్రస్తుతమందు మిక్కిలి యెక్కువగా శిశుపాలుఁడు జనులను బాధించుచున్నాఁడు. కాన వానిని దునిమి శిష్టరక్షకుఁడనుబిరుదమును సార్థకమునుజేసికొను" మని చెప్పి కృష్ణునివీడ్కొనెను. అంతట నాశ్రీకృష్ణుఁడు రెంటిని విని యేమియుఁ జేయఁజాలక తనయన్నయగు బలరాముని, బినతండ్రియగునుద్ధవుని, బిలిపించి "గురువులారా! నాకుఁ బరమమిత్రుఁడగుధర్మరాజు, రాజసూయాధ్వరంబొనర్పఁదలఁచి నన్నుఁబిలువనంపినాఁడు. ఇఁక శిశుపాలుఁడు లోకములను నెక్కువగా గంటకశోకముఁ జేయుచున్నాఁడు

కాన నాసిని దుసిమి శిష్టరక్షకుఁడను బిరుదమును సద్గ్రంథము కలదానిగా నొనరించుకొనుమని నారదమహర్షి వచ్చి చెప్పిపోయెను. ఈ రెండును నాకాచరణీయములె. ప్రస్తుతమందు రెండు నాసన్నములైనవి. కాని వీనియందు ముందేదియుపేక్షణీయమో యేదియాచరణీయమో నాకుఁ దెలియలేదు. కాన మీరు చక్కఁగా విమర్శించి చెప్పుఁడని వారినిఁ గోరెను. అంతనీలాంబరుఁ డాడంబరముతో రాజసూయాధ్వరగమనంబుపేక్షణీయంబనియు, శిశుపాల వధకార్యం బత్యావశ్యకానుష్టేయంబనియు నాశ్రీకృష్ణునికిఁ జెప్పెను. అంత నుద్ధవుఁడు బాగుగ విమర్శించి శాంతచిత్తముతో "కృష్ణా! ఆరాజసూయాధ్వరంబునకు సకలరాజులు రాఁగలరు. శిశుపాలుఁడు కూడ వచ్చును. నీవు నచటికేగిన ధర్మరాజెక్కువగా సంతోషించి తుదిదినమున సభామధ్యమున ముందుగా నిన్నుఁ బూజించును. దాన నీదుర్మార్గుఁడగు శిశుపాలుఁడు చూచి యోర్వలేక నిన్ను దూలనాడును. అత్తఱి నీవు వానిని ఛేదింపవచ్చును. కాన రాజసూయాధ్వరగమనంబె నీవనుకొనిన రెండుపనులను నెఱవేర్పఁగలదు. కావున నట్లుఁ జేయు" మని చెప్పెను. అంతఁ గృష్ణుఁ డాయుద్ధవుఁడు విమర్శించి వచించిన విధముననె రాజసూయాధ్వరంబునకుఁ జనెను. ఆయన చెప్పినట్లుఁ దన్ను ధర్మరాజుపూజించెను. దానినోర్వలేక శిశుపాలుఁడు తిట్టెను. అంతఁ దాను శిశుపాలునిఖండించివైచెను. అంతటఁ గృష్ణుఁడు తనమనమున నుద్ధవవిమర్శనబుద్ధికి మెచ్చుకొని యెక్కువగా సంతోషించెను.

చూచితిరా? ఆశ్రీకృష్ణుఁడా యుద్ధవుఁడు వచించిన రీతిగా నడచుటఁ బట్టియే కదా తనపనుల రెంటిని నేకకాలమందు సాధించుకొనఁగలిగెను. తనయన్న పలికిన విధముననే చేసినయెడలఁ దనపనుల నేకకాలమం దిటులఁ గొనసాఁగించుకొనఁగలఁడా? కొనసాఁగించుకొనలేఁడు. కాఁబట్టియె, యిప్పటికా యుద్ధవునిఁ "విమర్శక చూడామణి" యనియు, మహాపరాక్రమశాలియగు నా బలరామునిఁ "సాహసికుఁ" డనియు వచించుచున్నారు కదా. కాన మనము విమర్శనజ్ఞానము కలిగి యుండుదము. మనకుఁ దెలియని విశేషసంగతులను సద్విమర్శకులనడిగి వారు వచించినపగిది మనము నడచుకొందము. మనము విమర్శనగ్రంథములఁ గావించి లోకోపకారుల మగుదము.

క. మిత్త్రత్వము శత్రుత్వముఁ
బాత్రతయు నపాత్రతయుఁ బరికించుసుచా
రిత్రుఁడు చిరతరగణనా
సూత్రితముగ దాన నెల్ల శుభముల నొందున్.

(భారతము.)

వివేకము.

దేహమును నాత్మయును విభాగించు జ్ఞానమును, సుగుణ దుర్గుణములను విచారించుటయును వివేక మనఁబడును.

ఈవివేకము, స్వకీయములగు తప్పులను నగుపఱచి వానిని దిద్దుకొనునటులఁ జేయుచుండును. మఱియుఁ బరకీయుల తప్పులఁ గూడ సవరణఁ జేయఁ బాటుపడుచుండును. ఇదియె యసాధ్యమగు నాపదనుండి రక్షించును. ఇదియె న్యాయాన్యాయవిచారణఁ జేయుచుండును. యిదియే యింద్రియ నిగ్రహత్వము సంపాదింపఁ జేయును. ఈవివేకమె నీచమార్గగతముల గుమనములను ద్రిప్పి వానిని సన్మార్గయుతములుగాఁ జేయును. ఇదియెసుఖదుఃఖసమదర్శి. ఇదియె సచ్చిదానందమార్గదర్శి. కాన మానవులకిది యాచరణీయంబు.

ఈవివేకముకలిగినవారలను వివేకులనియనియెదరు. వీరు ప్రారంభించినపని యంతరాయములులేక చక్కఁగా నెఱవేఱును. వీరుపట్టినదియె బంగారమగుచుండును. అప్పటున వీరు గర్వించరు. మఱియు వినయముగా నుండుదురు. కాఁబట్టి వీరు జగజ్జనవంద్యులు.

అనర్ఘంబగు నీవివేకములేనివారలు విద్వదాదరణీయులు కానేరరు. ఎందువలననన? ఈవివేకరహితులు దురాశకు లోనగుచుందురు. గర్వముఖస్తుతులకుఁ బాల్పడుచుందురు. తాము పట్టినకుందేటికి మూఁడేకాళ్ళని వితండవాదముఁ జేయుచుందురు. కయ్యమునకుఁ గాలుఁద్రవ్వుచుందురు. యుక్తాయుక్త విచారణశూన్యులగుచుందురు. ఇవియవియన నేల? ఈవివేకశూన్యులు దుర్గుణములకెల్లఁ దల్లియిల్లువలె నుందురు. కాన వీరు జగన్నింద్యులు.

వివేకులు న్యాయముగాఁ బ్రతివిషయమును జక్కఁగా బరిశీలించి గ్రహించుచుందురు. దాన విశేషలాభములు కలవుగదా. ఇఁక వివేకదూరులన్ననో యటుల నొనరించుటకుపేక్షించుచుందురు. ఉపేక్షఁజేయుట బహ్వనర్థదాయకము కదా. కాఁబట్టి మనము వివేకముకలిగియుండుదము. ఇది భావిభాగ్యసూచకము. ఇది పూర్వులనస్మింపయుంగడిన కష్టుల నమ్మనీయను. ఈవివేకమువలన ననేకసుగుణములు పట్టువును. మనమావివేకము కలిగియున్నయెడల దుఃఖములను బొందము. మనమొకవేళ హానిని బొందినను దీనిచేత దాని నవలీలగాఁ బోఁగొట్టుకొనఁగలము. మనము దీనినలవరించుకొనుటకు సుజనసహవాస మొనరించవలెను. వివేకము కల్గియున్నవారలు విశేషసౌఖ్యములఁ జెందఁగలరు.

ఇటుల వివేకమున విశేషసౌఖ్యముఁ జెందినవారలలో నొకనిని జూపుచున్నాను.

తొల్లి ధర్మరాజు నలుగురుతమ్ములతోఁ గొండొక కారణంబున నరణ్యవాసముఁ జేయుచుండెను. ఇటులుండ నొకసమయమునఁ దననలుగురుతమ్ములకుదాహమాయెను. అంత ధర్మరాజు జలమునుదీసికొనివచ్చుటకై మొదట నకులునిఁ బంపెను. అంత నానకులుఁ డొకచెఱువుఁజొచ్చి నీరుఁ ద్రాగుటకొడనే యచటనే పడిపోయెను. అంతట ధర్మరాజు "నకులుఁడుదకముఁదీసికొని యింకను రాకపోయెను. ఇది యరణ్యముకదా" యని భయమందుచు నింకొకతమ్మునిఁబంపె

ను. వాఁడటులనె రాకపోయెను. మరల మఱియొకతమ్ముని
బంపెను. వాఁడటులనె రాకపోయెను. మఱియు నింకొక్క
తమ్మునిఁ బంపించెను. వాఁడటులనె రాకపోయెను. ఇట్లునలు
గురుతమ్ములెంతసేపటికి సలిలమును దీసికొనిరాకపోవుటఁగాం
చి ధర్మరాజుగూడఁ బయలుదేఱి యాచెఱువుదరిఁ జేరెను.
అచ్చటఁ దనతమ్ములందఱు నిర్జీవులై పడియుండుటఁజూచి య
ధికముగా దుఃఖించుచుఁ గారణమరయుచుండెను. ఇంతలో
నాకసముననుండి "ఇచటఁబడియున్నవారందఱు చెఱువునకు
నాయకుఁడనగు నాయనుజ్ఞలేనిదే ప్రవేశించి యీవిధమున
నైరి. కాన నీవైనను నేనడిగినప్రశ్నములకు సదుత్తరముల
నిచ్చి యిందుఁబ్రవేశింపు"మను మాటలు కొన్ని శ్రవణ
గోచరములయ్యెను. అంతట ధర్మరాజు మగుడ "సరే"యని
యుత్తరమొసఁగెను. అంతఁ దత్తటాకనాయకుఁడు ముప్పది
రెండుప్రశ్నముల నాధర్మనందను నడిగెను. వానికిఁ దగిన
యుత్తరముల ధర్మరాజు వచించెను. అంత నాచెఱువునకధి
పతియగుయక్షుఁడాతని యుత్తరములకు మెచ్చి "ధర్మజ్ఞా!
నీవు నీరుఁద్రాగుము. మఱియు నిచటఁ బెద్దనిద్దురఁ జెందియున్న
యీనలుగురిలో నొకనిని బ్రతికించఁగలను. కాన నీకిష్టుఁడె
వఁడో చూపించు"మని యడిగెను. అంత ధర్మరాజు, నకు
లుని నాకిష్టుఁడని చూపించెను. అంత నాయక్షుఁడు బలవం
తులగు భీమార్జునులనుగోరక నకులునిఁగోరుటకుఁ గతమే"
మని యడిగెను, అంత ధర్మరాజు "మహాత్మా! కుంతీపుత్రు

లమగు మాపూర్వపురలో నేనొకఁడనుంటిని. మీరు వచించిన పగిదిఁగోరిన మాదిరిపుత్త్రులలో నొకరుగూడఁ గన్పడరుకదా. అటులఁజేయుట వివేకిలక్షణమా?" యని చెప్పెను. అంత నాయక్షుఁడీతనివివేకమునకు మెచ్చియతఁడుకోరకపోయినను నతనినలుగురుతమ్ములను బునర్జీవితులను చేసెను.

కంటిరా! ఆధర్మరాజాయక్షుని బలవంతులగు భీమార్జునులలో నొకరినిగోరక సామాన్యుఁడగునకులునిఁ గోరిన దేల? వివేకిలక్షణము కాబట్టియెకదా. ఆవివేకమునకే కదా మెచ్చి యాయక్షుఁ డాధర్మరాజు కోరకపోయినను నతని నలుగురు తమ్ములను బ్రతికించినది. కాబట్టి యెవరైనను గష్టమువచ్చినను సుఖమువచ్చినను వివేకమును విడువకుండి రేని వారికి సకలసౌఖ్యములు చేకూరును. కాన మనము వివేకమున్నువిడువక కార్యాకార్యములను వివేకించుకొనుచు సుఖముగా నుండుదము.

ఆ. వె. విను వివేకమనెడి ♦ వింతగొడ్డలిచేత
నల యవిద్య యనెడు ♦ నడవినఱకి
తెలివియనెడుగొప్ప ♦ దీపంబుఁజేఁబట్టి
ముక్తిఁ జూడవచ్చు ♦ మొనసివేమ.

ధనము.

సంతోషము పెట్టునది, లేక, ధాన్యమువలనఁ గలిగినది ధనమనఁబడు.

ధనము ప్రతివాని కావశ్యకము. ఇదిలేనివానిని దరిద్రుఁడని పలికెదరు. వీనినెవరును దగ్గఱఁజేరనీయరు. వీఁడు విద్యావంతుఁడైనను గణనసేయరు. ఈదరిద్రుఁడు పచించు మంచిమాటలనుగూడ నావలఁద్రోసివేయుచుందురు. ఈతని కోపమితరుల నెంతమాత్రమును సాధించనేరదు ,,పేదకోపము పెదవులకుచే''టని వినియుండలేదా? ఈతఁడు మంచిపనిఁ బ్రారంభించినను జెడుపనియని చెప్పుచుందురు. ఈదరిద్రునిఁ గని కన్నతల్లి నిందించుచుండును. తండ్రి సంతసించఁడు. సోదరులితనితో మాట్లాడరు. తాను కన్నకుమారుఁడు తన దగ్గఱకు రాఁడు. సేవకులీదరిద్రునిఁ దిరస్కరించుచుందురు. సంభాషించిన నెక్కడ డబ్బునడుగఁ గలఁడోయను వెఱపుచేత నెచ్చెలులు పెడమొగముపెట్టుకొని మాట్లాడక యుందురు. ఇంతయేల? ఆదరిద్రుని భార్యయుఁగూడ నాసిర్భాగ్యునందుఁ బ్రేమగానుండదు. ఈతనితప్పు గోరంతయున్నఁ గొండంతఁజేయుచుందురు. ఈదరిద్రునిఁబట్టి ప్రతివాఁడు చెవులు బట్టి యాడించుచుండును. ఈతని కెంతమాత్రము సుఖము లేదు. వీఁడుతనజీవిత మెప్పుడు పోవునాయని యంతఃకరణంబునఁ జింతించుచుండును. చూడఁ జూడ నీతని కష్టము

లనిశ్చయములును దుర్గమములు నగుచున్నవి. కాబట్టి యిట్టి నికృష్టకష్టముల కునికిపట్టగు నీదారిద్ర్యమును బలుతెఱఁగులఁ బోగొట్టుకొనుచుఁ బ్రతివాఁడును ధనమును సంపాదింపఁ గడంగవలయును.

ఈధనమార్జించుటకు మూఁడుమార్గములు కలవు.

చక్కఁగా నొకవిద్యయందుఁ బాండిత్యము సంపాదించి వివేకియై దానిని బ్రాజ్ఞులసమక్షమునఁ దెలియఁబఱచి వారిచే ధనాదులను మెప్పుగాఁ బడయుట. ఇది మొదటితరగతి. ఇది యన్నిఁటిలోనికి నుత్తమము. వ్యవసాయము మొదలగువృత్తులందుఁ గష్టించి ధనమును సంపాదించుట. ఇది రెండవతరగతి. ఇది మధ్యమము. ఒకరిజుట్టునకు మఱియొకరిజుట్టునకు ముడిబెట్టి వారిద్దఱును తగవులాడునటులఁ జేసి తానువారిద్దఱిలో నొకరితట్టుచేరి కొన్నిదినములైన తరువాత రెండవవానిపక్షముగూడఁ జేరి వానికిఁ దగినమాటలు వానికి వీనికిఁ దగినమాటలు వీనికిఁ జెప్పుచు లంచముగొట్టి సంపాదించుటయు జూదము మోసము దొంగతనము మొదలగు చెడుగుపనుల వలన నార్జించుటయు. ఇది మూఁడవతరగతి. ఇది యన్నిఁటిలోనికి నధమము.

ఈయధమవృత్తిచే సంపాదింపఁబడిన ద్రవ్యము సజ్జనత్యాజ్యము. కానఁ బ్రతిమనుజుఁడును పైఁ దెలిపిన మొదటిరెండు తరగతులవలననే ధనమార్జింపవలయు. ఈధనము పండితపామరజనసేవ్యంబు. ఇదియె గర్వోద్దీపకంబు. ఇదియె

ఇదియె యైహికాముష్మిక ఫలసాధనంబు. ఇదియె యుపయో
గరీతినిఁ గీర్త్యపకీర్తి సాధకంబు, ఇదియే యనేకుల నుశ్వ
ళ్లారించుచుండును. ఇదియే సోదరులనువిభాగులనుగాఁ జేయు
ను. ఇదియె జట్టులు జట్టులు పట్టు కొనుటకుఁ బురికొల్పు
చుండును. ఇదియె గొప్పవారలతోడ స్నేహమొదవించును.
కాఁబట్టియె మనవారలు "సర్వేగుణాః కాంచనమాశ్రయంతి"
అనఁగా "సకలగుణములు బంగారము నాశ్రయించుచున్న"వని
చెప్పిరి. ఎవనికి బొక్కస మెక్కువగా నుండునో వాఁడే బుద్ధి
మంతుఁడు. వాఁడే పండితప్రకాండుఁడు. వాఁడే గుణగ్రహ
ణదక్షుఁడు. వాఁడే దర్శనీయుఁడునగుచున్నాఁడు. అధనవం
తుఁడు కొలఁదిగా నొకప్పుడొక మంచికార్యమును జేసిన యె
డల దానినిఁ జేకొని యనేకులు వారినిఁజేరి వందిమాగధుల
వలె స్తోత్రముఁ జేయుచుండురు. ధనహీనుఁ డెంతవిద్యావంతుఁ
డైనను మతిమంతుఁ డైనను సజ్జన సహాయము వలన నెటు
వంటిమంచి కార్యములఁ జేసినను వాని నితరులు నుతించకపో
వుటయెకాక యేవగించుకొను చుండురు. పాడిగలిగిన బఱ్ఱె
ను జక్కఁగాఁజూచి దానికి గడ్డిమొదలగు వానిని బెట్టినటులఁ
బాడిలేని పశువును జూచు చున్నారా? చూచుటలేదు. బెల్ల
మెక్కువగా నెక్కడ నుండునో యక్కడనే యీఁగలు చీమ
లు చేరునుగాని రిత్తచోటుల నవి గుమికూడునా? కూడవు.
అటులనే ధనమెచటనుండునో యచటికి జనులేగుదురు కాని
దారిద్ర్యవంతుని జేరుదురా? చేరరు. దారిద్ర్యము గలవానిని

చేరఁబోయినను బ్రీతిగాఁ జూచుచుందురని యనుకొందమన్నను నదియు లేదు. కాన దరిద్రుఁడు జీవించి యుండుటయుఁ బ్రయోజనము లేదు. "నిర్ధనస్య మృతస్సమ" యని వినమె. కావున మంచిమార్గమున నత్యాశవిడనాడి ధనమార్జించవలయును.

ఈధనమును దుష్కార్యములకు వినియోగించక తాను తక్కఁగా ననుభవించి మిగిలినదానిని లోకోపకార కార్యములకుపయోగించుచుండవలెను. అంతియకాని ప్రభువులు తక్కఁ దక్కినవారలు విశేషముగా డబ్బు నిలువనుంచఁ గూడదు. ఎందువలన ననఁ? ఎప్పుడు ధనమును నిలువనుంచఁ దలచితిమో యప్పుడె దానిని భద్రముగా దాఁచి పెట్టవలయును గదా. ఆదాఁచిపెట్టుటయందుఁ గొంచెము శ్రద్ధ వహించితిమా యని ముచ్చులచేతులఁ జిక్కును. దానివలన నితరములగు పనులు పటాపంచలైపోవును. వెండియుఁ గొంచెము డబ్బు నిలువయున్నదని యొక యసూయాపరుఁడు వినెనా వాఁడు వెంటనె దానినపహరింప మాయోపాయములఁ బన్నుచుండును. కాన విశేషముగా డబ్బుదాచుట సామాన్యుల కనర్థదాయకమని చెప్పవచ్చును. కొందఱు కులక్రమాగతధనము నిలువయున్నను నష్టము లేదని చెప్పిరి. కాని ప్రభువులకుఁ దక్కఁ దక్కినవారల కాపత్కరమనియె తోఁచెడిని.

ఈధనవంతులు, వివేకులై ముఖస్తుతులకు లొంగక యుక్తాయుక్తవిచక్షణాదక్షులై తమధనము నుపయోగించుచుఁ గీర్తిగాంచుచుండవలెను.

ఈవిషయమునఁ బూర్వులలోనుండి యొకనిఁ జూపెద.

తొల్లిసకలాలంకారాలంకృతంబగు నలకయనపురంబున కధినాథుఁడైనకుబేరుఁడాదిని మంచిమార్గమున ధనమును సంపాదించెను. అటుతరువాతఁ దానెక్కువగాఁ గష్టించక పోయినను నాధనమునానాఁటికి వృద్ధిఁబొందుచుండెను. క్రమక్రమముగా నవనిధులుచేరెను. నవనిధినాథుఁడైనయీకుబేరుఁడు వివేకియై యాధనము దేనికి నుపయోగింపవలయునో యాసంగతిఁ దెలిసికొనుచు బాగుగా నుపయోగించుచుండెను. ఇతఁడీ ధనమువలన యక్షులను, కిన్నరులను, గుహ్యకులను, మొదలగుబీదవారినిఁ గాపాడుచుండెడివాఁడు. ఈధనమువలననే యుత్తరదిశకు దానధిపతియయ్యెను. దీనివలనే రాజరాజని పేరుగాంచెను. ఇతఁడు ధనమెక్కువగా దానముఁ జేయుచున్నందువలననె ధనదుఁడనియు నాపేరుగాంచెను. మఱియు నితఁడీధనమువలననె మహానుభావుఁడగు పరమేశ్వరునితోడ స్నేహమొనరించెను.

చూచితిరికదా. ఆకుబేరుఁడీధనమువలనఁ బొందినలాభములన్నియు; కాన "ధనమూలమిదంజగత్" అనుమాటను జ్ఞాపకముంచుకొని యత్యాశవిడనాడి మంచిమార్గమున ధనమార్జించి గర్వించక దానిని దుష్కార్యములకు వినియోగించక మంచిపనుల కుపయోగించుచుఁ గీర్తిఁగాంచుచుండుము.

క. కలిమియచుట్టలఁజేర్చుం
గలిమియ చెలులనుఘటించుఁ గలిమియశౌర్యో
జ్జ్వలుఁడనిపించుం గలిమియ
పలువురు సద్బుద్ధియనఁగఁ బరగంజేయున్

(భారతము)

ఐకమత్యము

జనులొకపనియందుగాని భిన్నభావములు లేక చేరికగా నుండుట యైకమత్యమనబడు.

ఈయైకమత్యము పరస్పరప్రేమ కలిగించుచుండును. ఇదియె దిగంతములఁగీర్తి వ్యాపింపఁజేయుచున్నది. ఇదిసర్వతంత్ర సాధకము. కాన దీనిని దప్పక జనులవలంబించవలయును. కాని యీయైకమత్యమును మంచిపనులయందె యుపయోగించుచుండవలెను. అటులఁజేయుట యే శ్రేయస్కరము. ఐకమత్యములేనివారలు మహాపరాక్రమశాలులైనను గానరానివారుకాఁగలరు. మనమైకమత్యముకలిగి యుండనిచో యేపనిని చేయజాలము. మనమువిస్తరియందున్నబువ్వనుంచుకొనిమన చేతియైనవేళ్లు నొకచోఁ జేర్చనియెడల మనమాయన్నమును భుజింపగలమా? లేము. కాబట్టి ప్రతివిషయమునను నైకమత్యముకావలయును.

ఈయైకమత్యమున నన్నదమ్ములును, దండ్రికొమరులును నత్తకోడండ్రును, భార్యాభర్తలును, మఱియునింటిలోనివా రందఱును గలిగియుండినయెడల గృహమునఁగలతలు లేక గృహకృత్యములఁ జక్కఁగా నడుపుకొనఁగలరు. వారలకుఁ దమ గృహమె భూతలస్వర్గముగా నొప్పుచుండును. ఈయైకమత్యముకలిగినవారిని నితరులెంతమాత్రమును బాధింపఁజాలరు. కానఁబ్రతివాఁడు నీయైకమత్యమును గలిగియుండవలెను.

"ఉష్హూ" యనియూఁదినంతమాత్రమున నూరుదాటి పోవునంత బలముగలిగినవారలు కొందఱైకమత్యముతో నుండినయెడల వారలే జగజెట్టినిఁగూడ నోడించి తమకాళ్లనుబట్టుకొనునటులఁ జేయఁగలరు. అల్పములగుకొన్నిగడ్డిపోఁచలుకలిసి బలిష్ఠమగునొకయేనుఁగును బట్టి కట్టివేయుచున్నవి కదా ఈయైకమత్యముకలిగినవారలు బలములేనివారైనను నొకపనియందొకటెయభిప్రాయముకలిగియుండిన వీరాపనియెంతగొప్పదైనను జిటికలోదానిని జేసి కృతార్థులు కాఁగలరు.

ఇట్లైకమత్యముతో నల్పబలులు గొప్పపను లొనరించి కీర్తిని గడించిన వారు కలరు. వారలలో నొకసమూహమును జూపించుచున్నాను.

తొల్లి వానరు లల్పబలము కలవారైనను జాలమంది యొకటిగాఁజేరి యగాధంబగుసముద్రముపైఁ గట్టవేసి లంకకు మార్గమేర్పఱిచిరి. అటుతరువాత రామకార్యార్థమై లంకాపట్టణముఁజేరి మిక్కిలిబలముగలవారును, బగలుచూచిసరా

తిరి కలలోనఁగుపడి గుండెలు జల్లుమనిపించెడి భీకారాకారము కలిగినవారును, మాయాయుద్ధము తెలిసినవారును, నగు రాక్షసులతో యుద్ధమొనరించి వారినందఱిని గెలిచి చెకపికలాడిరి. అంతట నీవానరు లసాధ్యంబగు నా శ్రీరామకార్యమును నెఱవేర్చి కృతార్థతఁగాంచిరి.

కనుఁగొంటిరా! ఆవానరులు కొంచెపుబలముఁ గలవారైనను వేలకొలఁది యొకటిగాఁ జేరుటవలనఁగదా యగాధంబగునబ్ధికి మహత్తరంబగునొకవంతెన వేసి దానివలన లంకాపట్టణముఁ జొచ్చినది. మఱియు నీయైకమత్యము వలననెకదా యావానరులు పటిష్ఠులగునారక్కసులను గొట్టి కోలాహలముఁ జేసి శ్రీరామకార్యము నెఱవేర్చి కృతార్థతఁ గాంచఁగలిగినది. కాఁబట్టి మనమైకమత్యముకలిగి గొప్పగొప్పపనులఁ జేసి గొప్పవారలచేత మెప్పునుబొందుచుందము.

తే. గీ. బలముఁగలవానిఁ బలువురు • బలవిహీను
లోకులైకూడి నిర్జింతు • రుత్సహించి
మధువుఁగొనఁ నుత్సహించిన • మనుజుఁ బట్టి
కుట్టి నిర్జించు మధుకర • కులమునట్లు.

(భారతము.)

శ్రద్ధ.

తాననుకొనిన కార్యము నెఱవేఱువఱకుఁ బట్టుపట్టి యుండుట "శ్రద్ధ" యనఁబడును.

ఈశ్రద్ధయనునది ప్రతికార్యమున కత్యావశ్యకమైనది. ఇది లేనియెడల నేపనియుఁ గొనసాఁగదు. మిక్కిలి బుద్ధిమంతులుకూడ నీశ్రద్ధ నవలంబింపవలసియున్నది. వీరవలంబించనియెడలఁ దామనుకొనిన కార్యము నెరవేఱదు. విద్యార్థులీశ్రద్ధనవలంబింపనియెడల వారికి విద్యరాదని దృఢముగాఁ జెప్పవచ్చును. మంచినిక్కుటద్దములైనను వెనుకఁ గళాయినిఁ బొందనియెడల నితరుల ప్రతిబింబములఁ జూపఁగలవా? లేవు. అటులనె యెవరెంతగొప్పవారైనను శ్రద్ధను బూననియెడల నేమియుఁ బ్రయోజన మందనేరరు. విద్యార్థు లీశ్రద్ధనెతాల్చినయెడల విద్యఁ జక్కఁగాఁ బొందఁగలరు. శ్రద్ధకొలఁది విద్య వచ్చును. కాన విద్యార్థులందఱు తప్పక దీనిని గల్గియుండవలెను. మతిమంతుఁడు తాను చలనములేక శ్రద్ధకలిగియాలోచించుచుండిన వానికిలాభముగల యొకయుపాయము తోఁచును. ఇట్లాలోచించుసమయమునఁ దన మనము చలనమొందుచుండెనేని నిక్కమగులాభముగల యొకయుపాయమును గ్రహించనేరఁడు. కాఁబట్టి విద్యార్థులు, మంత్రులు, గార్యారంభకులు, తప్పక యీశ్రద్ధనుగల్గి యుండవలెను. దానఁ బ్రతిష్ఠఁబొందఁగలరు.

ఇటుల శ్రద్ధవలనఁ బ్రసిద్ధివహించినవారలు చాల మందికలరు. వారిలో నొకనిని జూపించుచున్నాను.

మున్ను "హిరణ్యధన్వుఁ" డను నెఱుకరాజునకుఁ గొడుకగు "నేకలవ్యుఁ" డనువాఁడు, ద్రోణాచార్యుల ప్రసిద్ధిని విని యాయాచార్యుల సమీపమునకువచ్చి "ధనురాచార్యా! నేను శ్రద్ధగాఁ దమసమీపమున ధనుర్విద్య నేర్చుకొనవలయు నని యిష్టపడుచున్నాను. కాన నన్నను గ్రహించుఁడని కోరెను. అంత ద్రోణాచార్యులు, వానినిజోయవానికుమతునిగా నెఱింగి వానివేఁడికోలు నంగీకరింపకపోయెను. అంత నాయేకలవ్యుఁ డాయాచార్యుల యానతిఁగైకొని యడవికేగి యొకచోఁ గూర్చుండి మృత్తికతో ద్రోణాచార్యరూపమును జేసికొని దానినె గురువుగాభావించుకొని నమస్కారాదుల సలిపి మిక్కిలిశ్రద్ధతో నెల్లప్పు డస్త్రవిద్య నభ్యసించుకొను చుండెను. అంతట నొకసమయమున నాయడవికిఁ గురుకుమారులందఱు భటసమూహముతో వేఁటాడుటకై వచ్చిరి. ఆభటసమూహమునం దొకనికుక్క ప్రత్యేకముగా నొకఁడె మిక్కిలిపట్టుదలతో ధనుర్విద్యనభ్యాసముఁ జేసికొనుచుండెడి నాయేకలవ్యునిఁజూచి మొఱిఁగెను. అట్లు మొఱుఁగుట నాయేకలవ్యుడుఁ చూచి యాకుక్క మొగమున నైదు బాణములను, నొకయమ్మునను వేసెను. ఆబాణములు, దూరముగానున్నకురుకుమారుల సమీపమునకుఁ బాఱెను. దానిఁజూచి వీఁడెవఁడో కనుగొంద

మని యల్లన నీయేకలవ్యునిం జేరిరి. అంతనిద్దఱొకరిమొగము నొకరు చూచుకొనిరి. అంతట నాయేకలవ్యుని దృష్టికి శరలాఘవంబునకు మెచ్చుకొని "నీవెవ్వఁడ"వని వానినడిగిరి. అంతట వాఁడు: నేను హిరణ్యధన్వకొమరుఁడను. ద్రోణాచార్యులశిష్యుఁడను. న"న్నేకలవ్యుఁ"డని లోకము వాకొనునని యుత్తరమొసఁగెను. అంతట నాకురుకుమారులందఱటనుండి బయలుదేఱి ద్రోణునిసమీపమునుఁ జేరి జరిగినసంగతినంతయు నివేదించిరి. మఱియు నర్జునుఁడొకనాఁ డేకాంతమునఁ దన గురువుదరిఁ జేరి "గురువరా! విలువిద్యయందు నన్నుఁ బ్రసిద్ధునిగాఁ జేసెద నని యిదివఱకు వచించియుంటిరి. నేనడవికి మొన్నటిదినము పోయినప్పుడు నిన్నును నన్నును మించినధనుర్విద్యావిశారదుని నొకయెఱుకను జూచితిని. వాఁడు నీశిష్యుఁడఁట. నాతోనావిధముగఁ జెప్పి యీవిధముగ మీరు చేయుటపాడియా"? యని యడిగెను. అంత ద్రోణుఁ డాయర్జునునితో "వానినిజూతముర"మ్మని యిద్దఱుకలిసి యడవికరిగి యాయేకలవ్యుని దరిఁ జేరిరి. అంతనాయెఱుక యాద్రోణాచార్యునిఁ గాంచి నమస్కరించి స్వామీ! మీశిష్యుఁడను. మిమ్మారాధించి యింతవాఁడనైతిని. కాన గురుదక్షిణ నివ్వఁ దలఁచితి. కానఁగోరుఁ"డని పలికె. అంత నాద్రోణుఁ డాయెఱుకనుబొటనవ్రేలిని గురుదక్షిణగానిమ్మని కోరెను. అంత నాయెఱుక యటులనె చేసెను.

చూచితిరా! ఆయేకలవ్యుఁడు తన్ను బోయవాఁడని

యాదోణాచార్యుఁడు చేకొనకపోయినను విలువిద్యయందు శ్రద్ధకలవాఁడగుట బట్టియొకదా స్వకీయజనమును విడిచి భయంకరమగు నడవికేగి మన్నుతో నాదోణుని రూపమును జేసికొని దానినె గురువుగాఁ దలఁచికొని శ్రద్ధతో స్వయముగా నేర్చుకొని త్రిలోకములందు విలువిద్యయందుఁ దానె మేటియని ప్రసిద్ధికెక్కఁ గలిగినది. ఆప్రసిద్ధియివిని యొకదా యర్జునుఁడును దోణుఁడును నంతవనిఁ జేసినది. కాఁబట్టి శ్రద్ధనుబట్టి విద్యయుండును. ఒకవిద్యయే యననేల? సమస్తమునీ శ్రద్ధను బట్టియె యుండును. కాన మనము శ్రద్ధవలన విద్యాదులఁబొంది ప్రసిద్ధినిఁ బొందుదము.

క. శ్రద్ధ రవితనయ సాత్వికి
బోద్ధవ్యా వాప్తిశుభముఁ • బొనరించుమన
శ్శుద్ధి స్వరూప దానిఁ బ్ర
బుద్ధుఁడు వాటించు జూవె • పురుషాత్మికగా.

(భారతము)

దుర్జనులు, వారిగుణములు.

చెడ్డగుణములుకలవారు దుర్జనులని చెప్పఁబడుదురు.

ఈదుర్జనులు విద్యావంతులైనను బలవంతులైనను ధనాఢ్యులైనను కులీనులైనను త్యాజ్యులు. ఎందువలననన? వీరు చేయు చేఁతలఁబట్టి. వారు చేయుచేఁతలెవ్వియనిన? మా

టికి మాటికిని బొంకులాడుచుఁ బ్రతిజ్ఞలుసేయుచుఁ బ్రమాణములఁజేయుచు నితరుల నమ్మించుటకై యనేకవిధములఁ బాటుపడుచుందురు. వీరలు, తమపని యెవనివలనఁగొనసాఁగవలెనో యది తెలిసికొని వానిని జేరి ప్రణామములాచరించి మిక్కిలి తిన్ననిమాటలతో మాటలాడుచుఁ బయోముఖవిషకుంభములభాతి భాసిల్లుచుఁ గపటవినయములఁజూపుచు విశేషముగా నాతనియందు భక్తికలవారుగా నటించి యాసుజనునివలనఁ దమపనిఁగొనసాఁగించుకొనుచుందురు. అంత నీకుజనులు తమపనినెఱవేర్చినవారలనే కృతఘ్నతకలవారై పలుతెఱఁగుల బాధించుచుందురు. ఈకుమతులు సాధ్యమైన కొలఁది నితరులను దమచేతఁజిక్కించుటకె యత్నింతురు. ఒకవేళ వారు తమచేతులఁజిక్కనిచో వేఁడికోలుచేనైనను జిక్కించుకొందురు. "అందినశిఖయు నందకున్నఁగా" ళ్ళని వినియుండలేదా?

ఈకుచరితులాదినిఁ దమపని కొనసాఁగునంత వఱకుఁ గడువినయముగానుండి పిమ్మట మేమేశ్రేష్ఠులమని నిక్కుచుందురు. వీరికుపకారమొనరించినవారెదలో "ఏకుమేకయినదే" యని చింతించుచుందురు. కాఁబట్టి దుర్జనులకెవరైనను సాయముఁజేయఁగూడదని తెలిసికొనుఁడు. ఈదుర్మార్గులకొకపరిమంచిబుద్ధిపుట్టినటులఁ గానుపించినను వారిని నమ్మఁగూడదు. పాపటకాయ పైకిబాగుగాఁ గానుపించినను లోపలిచేదు యెచటికరుగును? కానఁనొకపరి వారుమనకు మంచివారుగాఁ

గాన్పించిననునమ్మఁగూడదు. వీరినినమ్మియుంచుట "కుక్క తోఁకఁబట్టుకొని గోదావరియీఁదుటయొ" మఱియు వీరికి సాయముఁజేయుట "పామునకుఁబాలుపోయుటయొ".

"అతివినయం ధూర్తలక్షణః" మ్మనఁగా ధూర్తుని యొక్కలక్షణ మతివినయమనియర్థము. కాన సామాన్యము గా మిక్కిలివినయమునటించువారు దుర్జనులైయుందురని చె ప్పవచ్చును.

ఈకుచరితులు తమభార్యలు మహాపతివ్రతలైనను, సంతానవతులైనను, సౌందర్యవతులైనను, సద్గుణవతులై నను, నరకునేయుక యాయమ్మల ననాదరణదృష్టితోఁజూచు చుందురు. వీరలు తమయుద్దేశమగునంతవఱకుఁ గడుప్రి యులవలె నటించి పిమ్మట విషపూరితంబులగుకోరలుగలిగిన సర్పముమాడ్కి నాశనముఁజేయఁజెలరేఁగుచుందురు. ధైర్య మువీడి భయముకలవారై తమ్మును గొనియాడుచువచ్చి శరణాగతుఁడగు నతిథినిఁగాని యభ్యాగతినిఁగాని యీకుచరి తులు నిర్దయులై వారలఁ జంపనుంకించుచుందురు. అధికప్ర సంగములేక యభిమానధనులైయుండు పెద్దమనుష్యుల నీదు ర్మార్గులు మందులుఁగాభావించుచుందురు. సద్వ్రతమునందు శుచికలవారై యొకఁడుండుటఁగాంచి వానిని వీరు "అబ్బా! లేనిపోని యీడంభాచారములెంతకో! తెలియకున్న" దని యీసడించుచుఁ బల్కుచుందురు. శూరుని నిర్దయునిగాను, మునినిమ్రుచ్చుగాను, బలవంతుని గర్వవంతునిగాను, మంచి

యుపన్యాసకుని వాచాటునిగాను, సద్విమర్శకుని రంధ్రాన్వే
షణ తత్పరునిగాను, బరిగణించుచుందురు.

వీరలు నిష్కారణముగా గొప్పవారలను బీడించుచుం
దురు. కసవునీరు మొదలగువానిచేఁ బ్రతుకు చేఁపలను నిష్కా
రణముగా బోయువారు పీడించుటలేదా?

ఇట్లు నిష్కారణముగాఁ బెద్దలని పేరుఁగాంచిన వారి
నిఁ జిక్కులఁ జిక్కించుట కడు నన్యాయము. వీరలు యమగ
దానుగ్రహపాత్రులు కాఁగలరు.

ఈదుర్జనులు తమపని కొనసాఁగనియెడల నత్తజిప్రా
క్తన ఫలమిదియని తెలిసికొనక దైవమునుదూరుచుందురు.
ఇటుల దూఱుట "తుంటినిఁ గొట్టినపండ్లు విరిగిన"వను లోకో
క్తిసరిపోవుచున్నది. వీరలు గురిగింజవలెఁ దమతప్పులఁ దా
ము తెలిసికొనక యితరుల తప్పులవెదకుచుందురు. ఈకుమతు
లకు దైవవశమునఁ గొంచెముచ్చత పదవిలభించెనేని "నీకనా
కేమిరా" యనిగర్వించి తమక్రిందివారలను నెక్కువగా వీర
లు వేధించుచుందురు. ఈకుచరితులు, దైవమునందును, రా
జునందును, జననీజనకులందును, మహాపతివ్రతయగు భార్య
యందును, సద్గురునందును విశ్వాసవిహీనులై వారినిఁ దృణీక
రించుచుందురు.

ఈదురాత్ములకు, విద్య, ధనము, బలము, నీమూఁడు
సుగుణములు మదోద్రేక కరములగుచున్నవి. ఇవియెసుమ
తులకు సాధుత్వానుగ్రహకములు.

సుజనులేదేని యొకమంచికార్యమును జేయుచుండినని కుచరితులు దానినెట్లైన నాఁగింపవలె నను యుద్దేశముతో విశ్వప్రయత్నము లొనరించు చుందురు.ఇతరుడు గొప్పదశలో నున్నాడని విని సహింపక యీదుర్మార్గు లాదశనుండి వానినిఁ దొలఁగింపఁ జేయుటకుద్యమించు చుండుదురు. ఎదుటివారిప్రొయ్యి చక్కఁగా మండుచుడిన, దానిని జూడలేక తనప్రొయ్యిలో నీళ్లుపోసికొనినాఁడట” యనులోకోక్తి విన లేదా?

ఈదుష్టులు లోకాపవాదకు భయపడరు. బొంకుటకుఁ గొంకరు. గురుదారలనైన నంటుటకుఁ జంకరు. సురాపానాదులఁ జేయుటకు శంకించరు. లోభత్వమునఁ గ్రోధమునఁ దగ్గియుండరు. కృతజ్ఞత యెట్టిదో యెఱుఁగరు. జూదమాడుటకతిశ్రద్ధకలవారు. వీరుచేయుపనుల వేఱువేఱుగాఁ జెప్పనేల? ఈ కుమతులకుఁ జేయఁదగని పనియె లేదు. వీరలు తేనెపూసిన కత్తులవలెఁ బ్రకాశించు చుందురు.వీరలు ప్రతివాఁడును, దమవలెనుండుటకుఁ బ్రయత్నములఁ జేయుచుందురు.“ తాఁ జెడ్డ కోతివనమెల్లఁ జెఱచె” ననులోకోక్తి వినవె? ఈదుర్జనులు పైకి మేడిపండువలె మేలిమిగాఁ గానుపించినను లోపలఁ జూడ వారిశరీరమంతయు విషమయమై యుండును.పాములకుఁ గోరలయందును, తలయందీఁగకును, దేలునకుఁ గొండియందును, దుర్జనులకు నిలువెల్లను విషము కలదని పెద్దలుచెప్పఁగ వినలేదా? మహాత్ములు విద్వాంసులైనను విడువఁ దగినవారలు, ఎ

టులనన? పాము మంచిమణిచేఁ బ్రకాసించు చున్నదైనను నది చెడ్డపురుగుకాఁబట్టి దానిని విడుచుచున్నాముకదా. ఈదుర్జనులకుఁ బరమున ఘోరనరకముతప్ప వేఱేదియును లేదు. ఇహమున నపకీర్తియుఁ గలదు.

తుండిలముగా దుష్టకర్మముల నొనరించినవారలు దుఃఖములను బొందఁగలరు. అట్లు పూర్వమందున దుఃఖములను బొందినవారును గలరు. వారిలో నొకనినిఁ జూపించుచున్నాను.

తొల్లి రావణుఁడను రక్కసుఁడొక్కఁడుకలఁడు. ఈతఁడు మహాపరాక్రమశాలి. ఈతఁడు నిష్కారణముగా నితరులను బాధించుచుండెడివాఁడు. బలహీనులను వేధించియన్యాయముగా రాజ్యమును గ్రహించినవాఁడు. మహాత్ములతపమును బాడు చేసినవాఁడు. తనకు మిక్కిలి దగ్గఱచుట్టమును. నీతివిశారదుండునగుఁ గుబేరుని,దురహంకారముచేఁ దూలనాడినవాఁడు. నాతోసమానుఁడెక్కడ లేఁడని నిక్కుచుండెడివాఁడు. పరదారలను జెఱఁబట్టుచుండెడివాఁడు. మహాపతివ్రతలఁ బాడుఁ జేయఁ బాటుపడుచుండెడివాఁడు. పరద్రవ్యమును బెల్లముతో సమానముగాఁదినఁజూచు చుండెడివాఁడు. వేయేల? ఈరావణాసురునితో సమానుఁడైన దురాత్ముఁడింకొకఁడు లేఁడు. ఈరావణాసురుఁడిట్టివాఁడు కాఁబట్టియే నలకూబరునిచేతను, బ్రహ్మచేతను శాపములఁ బొందెను. మఱి మంత్రుఁలను,దనయనుజుఁడునగు విభీషణుఁడు తన్నువిడనాడ

ను. తుదకీదుర్మార్గములవలననే యారావణుఁడు శ్రీరాముల వారిచే మృతిఁజెందవలసివచ్చెను.

చూచితిరా! ఆరావణాసురుఁ డావిధముగా దుర్మార్గకార్యముల నొనరించుటవలననేకదా వాఁడావిధమగుహానిని బొందినది కాఁబట్టివిషవిరాజితమూర్తులైగర్వాలైన యీదుర్మార్గులమనము మనదరిఁజేరనీయఁగూడదు. సంభాషణ సేయఁగూడదు. "ముస్తండూరేచవర్జయే" త్తనఁగాదుర్మార్గునిదూరమునందె విడువవలయుననియర్థము. కాన మనమాకుమతులను దూరమునందెయుంచవలెను. మఱియువారితో నెక్కువ శత్రుత్వముననుండరాదు. మిత్రత్వముతో బొత్తుగానుండరాదు. ఆదుర్జనులతో మనకత్యంతావసరము కలిగినప్పుడు తాత్కాలికస్నేహమాచరింపవలెను. ఎక్కువచెలిమిఁజేయఁగూడదు. చేసినఁదప్పక బాధకలుగఁగలదు. తమలపాకున సున్నమిసుమంతవేసినబాగుండునుగాని యెక్కువవేసిన నాలుకబొక్కి కీడుగలుగఁజేయదా? కాన నెక్కువస్నేహము పనికిరాదు. ఈకుమతులతో సహవాసముచేసినయెడలమనముకూడ వారితోసములముకాఁగలము. కుజనసహవాసమువలన దోషములలవడుననియు, సుజనసహవాసమువలన సుగుణములు కలుగుననియు నిదివఱకె చెప్పియుంటినిగదా. అదిగాక సుజనులతోడఁ గలహముపెట్టుకొనుటయైనను మంచిదికాని చెడుగులతోఁజెలిమిఁజేయుటఁజేటని మనయార్యులు నొక్కిచెప్పిరి. అంతఁగాఁదుర్జనమైత్రి యెంతమాత్రము మంచిదికాదని వారి

ముఖ్యాభిప్రాయము. కాన మనము దుర్మార్గగుణములున్న నవి విడిచిపెట్టి సన్మార్గమవలంబించి దుర్మార్గసంసర్గమును విడనాడి సన్మార్గులసహవాసముఁ జేసిజననుతులమగు చుందము.

క. తగునిదితగదని మొదలో
వగవక సాధులకుఁ జేద • వారలకెగ్గుల్
మొగిఁజేయు దుర్వినీతుల
కగు నని మిత్తాగమంబు • లైన భయంబుల్.

(భారతము.)

సత్ప్రవర్తనము.

మంచినడవడి కలిగియుండుటయె సత్ప్రవర్తనమనఁబడు.

ఈ సత్యప్రవర్తనగలిగినవారికిఁ బనులన్నియు ననుకూలించును. వీరితరులకు వంద్యులుగాఁగలరు. పరోపకారధురీణులునుగాఁగలరు. ఈ సత్ప్రవర్తకులకున్న సౌఖ్యము లోరులకుండవు. కాబట్టి ప్రతిమనుజుఁడును సత్ప్రవర్తనఁగలిగియుండవలెను.

లోకమునఁ బ్రతివాఁడును, తానుసద్గుణములుకలవాడనియు, దాఁజేయుపనులన్నియు సత్కార్యములనియుఁ దానుసత్ప్రవర్తకుఁడనియుఁ దలఁచుచుండును. కానియిదియసంగతము. ఎట్లన? దొంగ, తానుచేయు దొంగతనము మంచిదనిత

లుఁచినపిమ్మటఁగదా వాఁడాచోరత్వమును జేయమొదలిడును. ఇటులఁదొంగతనముఁ జేయుటవానికంగీకారమైనటుల నితరులకుఁ గూడ సమ్మతముకాఁగలదా? కాదు. అటులనె చెడుగుపనులఁజేయువారికిఁ జెడుగుపనులందిష్టముండును. కాని సన్మార్గులకిష్టముండునా? ఉండదు. ఎవ్వరైననుదాము చేయుపని చెడ్డదైనను మంచిదని తలఁచినఁగాని యాపనిని సాధించఁబ్రారంభించరు. కాన లోకమునఁ బ్రతివాఁడును తానుమంచివాఁడని తలఁచుట స్వాభావికముగా గ్రహింపఁదగియున్నది. అటులైనమనమిఁక సత్ప్రవర్తకులను, దుష్ప్రవర్తకులను దెలిసికొని వారినిఁ దగునటులగౌరవించుటను గుర్తెఱుఁగవలసియున్నది.

దుర్జనులు, వారిగుణములను శీర్షికక్రింద దుష్ప్రవర్తకులవిషయముఁ జక్కఁగాదెలియబరచియుంటిని. కాననిఁకసత్ప్రవర్తకులెటువంటివారలో గనుగొందము.

ఈసత్ప్రవర్తకు లితరులయందుఁ గారుణ్యము వహించితమకుఁజేతనైనంత వఱకు మేలుఁ గూర్చుచుందురు. వీరలొకరిపై నిష్కారణముగా శత్రుత్వమును బూనరు. సత్కార్యములకంతరాయములను వీరు గలిగించరు. వీరు పక్షపాతాసూయాభావములతో నుండరు. వీరు శాంతమునుదాల్చి యుందురు. వీరలు తమకున్నకలిమితో యోగ్యులకు దానముఁజేయుచుందురు. వీరలు తమవర్ణమునకుఁ దగినధర్మములనె యాచరించుచుండెదరు. వీరలసత్యమాడుట కుంకించరు. జారత్వచోరత్వాద్యసత్కార్యముల యందుఁబ్రవేశించరు. వీరలుసజ్జనులఁ

పీడించువారలను వేధించఁజూచుచుందురు. వీరు గృహకలహములతో నుండరు. సాధుజనులయందును, పేదవారలయందును ప్రీతిగా నుండుదురు. భగవంతుని యందును, రాజులయందును, తల్లి,తండ్రి, గురువు మొదలగు శ్రేష్ఠులయందు వినయముగా నుండుదురు. కొలఁదివారని విచారించక వారియోగ్యతనుబట్టి యాసత్ప్రవర్తకులు వారితోఁజక్కఁగా నుండుదురు. వీఁతె సత్ప్రవర్తకులు,వీరశేషసౌఖ్యముల ననుభవించి యిహలోకమువిడనాడినను వీరిపవిత్ర చారిత్రములు మాత్రము శాశ్వతములై జనులకుసంతోషము కలిగించుచుండును.

ఇట్లు సత్ప్రవర్తనఁ గలిగిప్రసిద్ధిఁ జెందినవారలు మన పూర్వులలోఁ జాలమందికలరు. వారిలో నొకనినిజెప్పెద.

మున్ను దశరథుని కుమారుఁడగు శ్రీరాముఁడు, మంత్రులతోడను, పండితముని బృందముతోడను, నిండి నిబిడీకృతమైయున్న పేరోలగంబునకుఁ బ్రతిదినమువచ్చి జనులయొక్క కష్టసుఖముల విచారించుచుండెడివాఁడు. ఇటులఁగొలఁదికాలమైనతరువాత నొకనాఁడీతఁడు తనరాజ్యమునందుండెడి జనులనుబరామర్శించి వారుకష్టములు లేనివారుగాఁనుంట దెలిసికొనిసంతోషింపనెంచి తనయనుజుఁడగులక్ష్మణునిఁబిలిచి "లక్ష్మణా! నీవు మొగసాలలోనికిఁబోయి యెవరయినను నాతోఁదమకష్టవిషయములను జెప్పఁదలఁచుకొని వచ్చినవారలు కలరేమో కనుగొని వారిని నీవెంటఁదీసికొని రమ్మ"నెను. అంతట నాలక్ష్మణుఁడటులఁజేయ బహిర్ద్వారములోని కరిగెను. అత్తఱినటఁ దమక

ష్టములఁ జెప్పుకొందమని వచ్చిన జనులు లేరు కాని యొకకుక్క మాత్రము తననెత్తి నుండి నెత్తురుఁ గార్చుచు భోరున నేడ్చుచు వచ్చి యుండెను. దానిని లక్ష్మణుఁడు చూచి "ఏమి; నీతలపలపగిలినా"దని కారుణ్యముతో నడిగెను. కాని యాభషక మాతనితో "దిక్కులేనివారికెల్ల దిక్కైన యారాజచంద్రునితో నాసంగతిని జెప్పెదను. కాని నీకుఁ జెప్ప"నని వచించెను. అంత లక్ష్మణుఁడు "మంచిద"ని కొలువులోనున్న తనయన్న సన్నిధికరిగి "స్వామీ; మీయాజ్ఞను సారముగా వాకిటిలోనికిఁ జనివిచారించితిని. అచటమా యేలిక వలన మేము సుఖముగానున్నామని వచించు జనులు తప్ప నితరులెవరును గానరారు. కానియొకశ్వానము మాత్రమేడ్చుచు వాకిట నిలువఁ బడియున్నది. ఏమిసంగతియని దానినడిగితిని. కాని యది మీకుఁ దప్ప నితరులకుఁ దనసంగతిఁ జెప్పనని చెప్పినది. తరువాత దేవర యాజ్ఞ"యని వినయపూర్వకముగాఁ బల్కెను. అంతనా రాముఁ డాతనితో వెంటనే దానిఁ బ్రవేశపెట్టుమని యనెను. అంతట లక్ష్మణుఁడు మరలనేగి యాకౌలేయకముతో నిన్నుఁ బిలిచికొని రమ్మని దేవరయాజ్ఞయైన దని చెప్పెను. అంతట నది "ఏమీ? నన్నురమ్మనెనా? భూదేవతలును, మునులునుండెడి గొప్పసభకు రమ్మని పిలుచుటేమి చతురత్వము"అని వాక్రుచ్చెను. దానిని విని యాలక్ష్మణుఁడు తనయన్నకుఁ దెలియఁబఱచెను. అంతనాశ్రీరాముఁడు తానె వచ్చి యాకుక్కనుజూచి "ఏమిసంగతి"యని యడిగెను. అంతనది "రామచంద్రా! నీవు బలిష్ఠులగువారు

లకన్న నుమతనెక్కువగా నాదరించితివి. సతతము నీధ్యాన ములోనుండెడి వామదేవాది మహర్షులతో సమానముగాఁ బ క్షికిఁగూడ మోక్షమొసఁగితివి. నీసోదరుఁడగు భరతునికన్న బడవలనడుపు గుహునికుశలమును ముందుగా నారసితివి. గొ ప్పవారలిడువిందుతో సమానముగా శబరిభక్తితో నిచ్చినయెం గిలిపండ్లను మక్కువతో మెక్కితివి. పితాజ్ఞనుబరిపాలించితివి. గురునరాదులయందెక్కువ భక్తితోనుంటివి. ధైర్యసాహస ములతో లోకమునుపీడించు వారినినుక్కడగించితివి. శిష్టులర క్షించితివి. జనులను ధర్మముగా సుఖముగాఁ బరిపాలించుచుం టివి. ఆహా! ఏమినీసద్భావము, నీకరుణాళుత్వము, నిన్నునుతిం పనేనుశక్తురాలనుకాను. నేఁడు నిన్నుఁజూచుటవలన నేధన్యు రాలనైతిని దుర్జనశిక్షఁజేయుటకై యీవిధముగా జన్మించితి వి. కాన నావిన్నపమాలకింపుము. నేనీపురియందాఁ జిరకాలము నుండియు నితరులకపకారము నొనరించకసంచరించుచుంటిని. నేఁటిదినమున నొకభిక్షుకుఁడు నన్నుఁగ్రోధముతో నాశిరము పగులునట్లుఁ గొట్టెను. కానదయచేసి విచారణఁజేయు"మని విన్నవించుకొనెను. అంతటరాముఁడు వెంటనేభటులచే నాభి క్షుకునిఁబిలిపించి "దీనినేలఁగొట్టితి"వని ప్రశ్నించెను. దానికాభి క్షుకుఁడు "అయ్యా! నేనూరూరనింటింటఁ దిరిగితిరిగియలసి ఇం టికివచ్చుసమయమున నిదిదారికడ్డముగా నుండి కదలకపోవుట వలనఁ గొట్టితిని. కాన నీకు విూయిష్టమువచ్చినట్లు దండించవ చ్చు"నని యుత్తరమొసఁగెను. తరువాతి రాము. డాతనిసదం

డించనాలోచించుచుండఁగా నీశ్వానము "రామచంద్రా! కాలాంజనమనెడి పర్వతముననుండెడి దేవాలయమును బాలింపఁ బంపుము, ఈదండనము చాలు" ననితన యభిప్రాయమునిచ్చెను. అంతట రాముఁడటులనొనరించి యాభషకమును సంతోషింపఁజేసెను.

చూచితిరా! ఆశ్రీరాముఁడు మునులయందును, బండితులయందును, గొప్పవారలయందునె కాక పక్షులయందు, నుడుతలయందు, కుక్కలయందును గూడఁదన యవ్యాజ ప్రేమయును, దయాళుత్వమును గనఁబఱచెనుకదా. దానివలననె యిప్పటికి మనవారలా శ్రీరాముని సత్ప్రవర్తకుఁడని తలఁచుటయె కాక పరాత్పరునిగా భావించుచున్నారు. కావునఁ బైనఁ దెలిపిన విధమున సత్ప్రవర్తన వలన ననేక లాభములు కలుగును. కాబట్టిమనము సత్ప్రవర్తనఁగలిగి లోకముచే సన్నుతినిఁబొందుటకుంకించుదము.

క. పలుకఁడసత్యము దూఱం
బలుకఁడు బెట్టిదముఁ గాఁగఁ బలుకఁడు వాదం
బులకుఁజొరఁడు వాణియనం
గలవాకిలి యట్టిబుధుఁడు గప్పంజాలున్.

(భారతము.)

ఆరోగ్యము

—:—:—

ఆరోగ్యమన రోగములేకుండ నుండుటయె.

ఇది జంగమముల కత్యావసరము. ఈయారోగ్యమె మనుజుని రంజింపఁజేయుచున్నది. ఇదియె ప్రతికార్యమునకుఁ బ్రోత్సాహకరమైనది. ఇదియెయాముష్మికంబునకుఁ ముఖ్యోపకరణంబు. "శరీరమాద్యంఖలు ధర్మసాధన"మ్మని వినియుండలేదా? ఇదియె యనర్ఘ ప్రీతి క్రియాకారకంబు, ఇదియే దీర్ఘాయుః ప్రదంబు. ఇట్టియారోగ్యము లేనివాఁడు బ్రతికియుఁ జచ్చినవాఁడే.

అనారోగ్యము, సకలధర్మప్రీతి బంధకంబు. కానఁ బ్రతిమనుజునకుఁ బ్రతిపశువున కారోగ్యంబవసరంబు.

ఈయారోగ్యము కలిగియుండుటకుఁ గతిపయమార్గము లవలంబింపవలెను. ఆమార్గములేవి యనిన? సూర్యోదయాత్పూర్వమె నిద్రనుండి మేల్కాంచుట. దంతధావనాది కృత్యంబుల నిర్వర్తించుకొని ప్రవహించెడి నదిలోఁగాని పరిశుభ్రమగుజలమునఁగాని చక్కగాఁ జలకమాడుట. జాముపైన రెండుజాములలోగా నిరపాయములగు వ్యంజనములతో నాతిమాత్రముగా, నన్నమును భుజించుట. విమలజలమును నెల్లప్పుడు త్రాగుట. పరిశుద్ధమగు గాలినిఁబీల్చుట. చిరుతిండిఁ దినకుండ నుండుట, తనదార్ఢ్యమునకుఁ దగినట్టుగా వ్యాయామంబొన

ట. కోపము, మనోవ్యాకులత లోనగువానిని చేర్చుకొనకుం డుట. మత్తుపదార్థములను బుచ్చుకొనకుండ నుండుట. మల మూత్రాదుల నడ్డగించకుండుట. దుర్వ్యాపారములు లేక యుండుట. మితసంభోగము కలిగియుండుట. రాత్రియందు జా మునకులోఁగా భోజనముచేయుట. దినమున నాలుగుగంటలు మా త్రము మంచిగాలివచ్చు కిటికీలను దెఱచి నిర్మలమగు గృహ మున శయనించుట లోనగునవి.

ఈమార్గములను మనము నియమముగా సంచరించవ లెను. అటుల చేసిన మనమారోగ్యభాగ్యమును బొందఁగలము. ఇటఁబైఁజెప్పిన మార్గముల నవలంబింపక పోతిమేని మనము రోగులము కాఁగలము. ఆరోగముల రూపుమాపుట కౌషధ ములున్నవి కాని యామార్గములకు భిన్నముగానడచి రోగులమే లకావలయును? "అడుసుఁదొ్రక్కనేల, కాలుఁగడుగనేల."

కాఁబట్టి యారోగ్య మార్గమున నె నడచిబలవంతు లమగుదము. ఇటుల నారోగ్యమార్గమున నడచినను దై వవశమున నప్పుడప్పుడు కొన్నిరోగములు వచ్చుచుండును. వా నికిఁదగిన చికిత్సలను మనవారింతకుఁ బూర్వమె యేర్పాటు చేసిరి.

ఆయారోగ్య విషయికచికిత్సలు గలదాని నాయుర్వేద మనియు నెదరు. ఈయాయుర్వేదమును దొలుతఁగమలాసనుండు దక్షప్రజాపతికిని, దక్షప్రజాపతి, సూర్యపుత్రులను నశ్వినీదేవ తలకును, వేయిసహస్రాక్షునకును, ఈయన యాత్రేయాదిమ

మార్గులకుపదేశించెను. పిమ్మట నీయాయుర్వేదము ధన్వంతరి, శుశ్రుత, అగ్నివేశ, చరకాదిపారంపర్యగా నుపదేశింపఁబడుచు న్వృద్ధి చేయఁబడుచుండెను,

ఈ పైఁజెప్పినవారలందఱు వైద్యగ్రంథములను రచించి లోకోపకారకులైరి. ఈగ్రంథములలో మిక్కిలిపన్నెకెక్కినవి చరక శుశ్రుతిమహామునులవలన రచింపఁబడిన చరకసంహిత శుశ్రుతసంహితయను గ్రంథములుమాత్రమే. అందున మొదటిది చరకసంహిత. ఇది 8 భాగములుకలదై యున్నది. ఇయ్యదికాయ చికిత్సలఁజక్కఁగాఁ దెలియఁబరచును. ఈ విషయముననిదియె యుత్తమము. రెండవదియగు శుశ్రుతసంహితయు 8 భాగములుకలదై యున్నది. ఇది శస్త్రచికిత్సలంగుఱించిమిక్కిలి చక్కఁగాఁ దెలియఁబరచుటయందుఁబేరెక్కియున్నది. శస్త్రచికిత్సల (సర్జరి) విషయమై తెలియఁబఱచుటయం దుత్తమోత్తమిదియె. ఇటులనిప్పటిపాశ్చాత్యులు గూడ గొనియాడియున్నారు. మఱియు వారు మనగ్రంథములలో వచించిన వైద్యమునుగొంతవఱకుఁ జేయుచున్నారని చెప్పవచ్చు. అరేబియావారు మనయార్యులేర్పఱచిన యాయుర్వేదమార్గముననుసరించియుఁ గొన్నిగ్రంథములభాషాంతరీకరణముఁ జేసికొనియు "యూనాని" యనుపేరనౌషధములవాడుచున్నారు. ఇటులనె మనయాయుర్వేదమును సమస్తజనులు గొనియాడియున్నారు. కానమనము మనయాయుర్వేదమతరీతిగానె ప్రవర్తించి యారోగ్యవంతులమగుదము.

ఆరోగ్యముతో సమానమైన భాగ్యమింకొకటిలేదు. మనమారోగ్యముగానుండుటకుఁ గొన్ని మార్గములిదివఱకె చెప్పఁబడియున్నవి. వానినన్నిటిని మనమాచరించుచుండవలయు. “రాజున్నది రాకమానదు. కానున్నది కాకమాన”దని యారోగ్యవిషయమున విచారించఁగూడదు. అనేకభంగులనారోగ్యముగానుండవలెను. ఆరోగ్యమార్గములకు మనము వ్యతిరేకముగా నడచితిమేనిఁ దప్పక హానిఁబొందఁగలము.

ఆరోగ్యమార్గములకు భిన్నముగా నడచి కీడుఁబొందినవారిలలో నొకనిని జూపించుచున్నాను.

మున్ను విచిత్రవీర్యుఁడనువాఁడు శంతన మహారాజునకు రెండవకుమారుఁడై నెగడుచుండెడివాఁడు. ఇతఁడుతనయన్నయగు భీష్మాచార్యులసహాయమునఁ గాశీరాజదుహితలగు నంబికాంబాలికలను నిరుపమరూపాబోఁదులను వివాహమాడెను. ఆ నెలఁతలయందు మిక్కిలిమక్కువగా నుండెడివాఁడు. ఈలలనలిద్దరు తనతోడఁగాపురముఁజేయ మొదలిడిన తోడనె యఖండంబగు రాజ్యంబునందలి విశేషంబులవిచారించుట మానివైచెను. జనులసుఖదుఃఖములఁగాంచకుండెను. వేయేల? సర్వవ్యాపారముల విడనాడి యెల్లప్పుడు సుందరాంగులతో మనోభిరామంబులగు మిద్దెలయందును, చిలుకలు, కోకిలలు, మొదలగు వానియొక్క సుస్వరములతో నిండుకొనియుండెడి మంచితోటలయందును. మఱియు మంచిచోటులయందును విహరించుచుండెడివాఁడు. ఈవిధముగా నితరవ్యాపారములవిడనాడి యా

యంగనలతో నెల్లప్పుడు రమించుటవలనఁ గ్రమక్రమముగా శుష్కించి చిన్నతనములోనె క్షయవ్యాధి బాధితుఁడై యమపురికేఁజనెను.

కంటిరా! అవిచిత్రవీర్యుఁడారోగ్యవిధ్వంసక మగునమిత రతివలనఁగాదె యటులఁ జిన్నతనములోనేమృతిఁజెందినది. కాబట్టి యెవరైన నిదివఱకుఁదెల్పఁబడిన యారోగ్యమార్గములనవలంబించిన సుఖభాగులగుదురు. కావున మనమారోగ్యమార్గములను సంచరించుచు సుఖులమైపూర్ణాయుష్యము కలిగిన వారమైయుండుటకుఁ బ్రయత్నింతము. మనయాయుర్వేదయౌషధములనె వాడుచుందము. మఱియు నేవిధమునైనయారోగ్యముగానుండుదము.

క. యోగ్యులు బల్కుదురెప్పుడు డా
రోగ్యము భాగ్యమె యటంచు •సూధిగ నేరా
రోగ్య విహీనులో వార లు
ర్భోగ్యాదుల దూరులౌచుఁ•బోదురు సఖుఁడా!

సంస్కృతభాష

వ్యాకరణాదులచేఁజక్కఁగా సంస్కరింపఁబడినభాష సంస్కృతభాషయనఁబడు. భాషయన జనులు పరస్పరము తమతమ మనోభావముల నెఱిఁగించుకొనుట యె.

ఈజగమునను౦డు భాషలకన్నిటికి నిదియె మూలము. అనఁగా నేభాషయైనను దీనిననుసరించియె యుండును. కాబట్టి యిది లోకజ్ఞానులీభాష కాదిభాషయని పేరిడిరి. ఈయాదిభాష, ప్రాకృతము, సంస్కృతమను నామధేయములతో రెండువిధములై యొప్పారు చుండును.

ప్రాకృతమన సరస్వతీదేవి బాల్యమునఁదొట్రుపాటుగ మాటలాడినది. ఇదియాఱువిధములై యుండును దీనిని నాటకాదులయందునీచపాత్రములకుపయోగించు చుండును. ఈప్రాకృతమునకుఁ దగినవ్యాకరణశాస్త్రమును వాల్మీకి మహర్షి రచించెను.

ఇఁక సంస్కృతమన సలక్షణముగా లక్షణగ్రంథములచే సంస్కరింపఁబడినదని యిదివఱకె చెప్పితినిగదా. ఇది సర్వజనులకుపయోగించును. ప్రాకృతమంతగా నుపయోగములో లేదు. కాన దానినివిడిచి యుపయోగమెక్కువగాఁగలిగిన సంస్కృతవిషయమై మహాకీర్తులగు ప్రకృతము ప్రసిద్ధినిబొంది యున్నగ్రంథనిర్మాతలను గొందఱినిమాత్రము గైకొని సంగ్రహముగాఁ దెలిసికొందము.

మన మత నీతి జ్ఞాన చారిత్రముల కాటపట్టగు వేదము లపౌరుషేయములై సుస్వరయుక్తములై యీసంస్కృతభాషయందె ప్రకాశమానము లగుచున్నవి. ఈవేదములు శ్లోకరూపములుగా నుండవు. ఇవి హిందువులకుఁ బ్రబలప్రమాణములును, బూజ్యములు నగుచున్నవి.

వాల్మీకి ఈవైదిక భాష నక్కడక్కడననుకరించుచుఁ జాతురిగా లౌకికభాషను జొన్పుచునీగీర్వాణమందునఁ గ్రొత్తగాఁబద్యకవనంబుఁబన్ని భగవదవతారముగు శ్రీరాముని సచ్చారిత్రమును రామాయణమను పేరిట సరసముగా రచించినసంస్కృతంబునఁ బద్యకవనంబునఁ దామార్గదర్శియని జననికరముచేఁ గొనియాడఁబడెను.

ఇతనితరువాత వేదములు సంగ్రహముగాఁ దెలిపినమతనీతిజ్ఞాన రాజకీయ విషయముల వివరించుచు శాసనములుగా ధర్మశాస్త్రములను, మనుపరాశరాది మహానుభావులేర్పాటుచేసి లోకోపకారధురీణులై ప్రసిద్ధికెక్కిరి. ఈస్మృతులలోనికి నుత్తమము మనుస్మృతియె. కాని యీకలియుగంబునఁ బరాశరస్మృతియె జనులకుఁబ్రమాణమని వివేకధురీణులు చెప్పిరి. కాఁబట్టి మనకుఁ బ్రమాణగ్రంధము పరాశరస్మృతియె. ప్రస్తుతము మనలనుబాలించు నీహూణప్రభువులును, మనువుచే రచింపఁబడిన మనుస్మృతిని, నింకనితరమహర్షులచే రచింపఁబడిన స్మృతులను, దమయాంగ్లేయభాషలోనికి భాషాంతరీకరణముఁజేసికొని "ఇండియన్ పినల్ కోడ్"అను మొదలగు పేరులఁబెట్టి(లాబుక్సు) శిక్షానస్మృతులనేర్పాటుఁ జేసిరి. వేదముల తరువాత మనుస్మృతిమొదలగు ధర్మశాస్త్రము లన్నియు హిందువులకుఁ బరమప్రమాణము లనియు, నందలిధర్మములాచరణీయములనియుఁ దెలిసికొనవలయును.

వీరి తరువాతఁబరాశర పుత్త్రుండగు వ్యాసుండష్టాదశ పురాణములను, సకలధర్మాదర్శంబును బంచమవేదంబును నగుభారతంబును రచియించి నిలింపభాషయందున రెండవకవి యని ప్రఖ్యాతిఁగొనెను. ఈపురాణము లనేక చరిత్రలభిజ్ఞులకు మనోజ్ఞములై యొప్పుచుండును. వీనియందు ధర్మములు వివరముగాఁ జెప్పఁబడును. కావునవియును హిందువులకు గౌరవార్హములు.

ఇంతవఱకు లక్షణగ్రంధములు లేకపోయినను బైవారాది కవియగువాల్మీకి మహర్షి ననుసరించి వ్రాసిరి. క్రీస్తుపుట్టుటకుఁబూర్వము 12వ శతాబ్దమందున్న పాణినిమహర్షి యీశ్వరానుగ్రహమునఁ బదునాలుగు సూత్రములఁబొంది వానికిఁ దానునాలుగువేల సూత్రముల నైపుణిగా రచించి "యష్టాధ్యాయి"యను పేర నొకగ్రంధమును బ్రకటించెను.

తదుపరి వరరుచియను మహానుభావుఁ డాపాణిని మహర్షి చేసిన నాలుగువేల సూత్రము లీసంస్కృతభాషను సంస్కరింపఁజాలకపోవుటఁగాంచి తాను వార్తికములను గొన్నిరచించి భాషోద్ధారకుఁడై లోకభూషితుఁ డాయెను.

ఇతని తరువాత క్రీస్తుశకమునకుఁ బూర్వము 2వ శతాబ్దమందున్న పతంజలియను మహాముని యాపాణిని మహర్షి రచించిన నాలుగువేలసూత్రములను, వరరుచిప్రణీత వార్తికములను, గైకొని వానికి భాష్యమొనరించి లోకకృతజ్ఞతాపాత్రుఁడయ్యెను.

సూత్రకారుఁడగు పాణినిమహర్షియు, వార్తికకారుఁడగు వరరుచియు, భాష్యకారుఁడగు పతంజలియు వీరుముగ్గురు చేరి లక్షణగ్రంథ మొకదానిని రచించి సంస్కృతమును నియమబద్ధముగా నొనరించిరి. ఈముగ్గురునుజేరి లక్షణగ్రంథ మేర్పఱచిరికాన వీరికిమునిత్రయమని పేరువచ్చినది. అన్నిబాసలకు మూలమగు నీయాదిభాషకు సరసముగా వ్యాకరణాబానర్చిన నీమహానీయులయొక్క పాండితీవైదగ్ధ్యమెంతగొనియాడినను దక్కువయొకదా.

మఱియుఁ గాత్యాయనుఁడను నొకమహర్షి కూడఁగొన్ని సూత్రముల రచించి భాష కుపకార మొనరించి వాసిఁగాంచెను.

మహాశయులగు నీనలువుర సూత్రభాష్యముల ననుసరించిపండిత ప్రకాండులు కొందఱు వృత్తులను రచించిరి. ఈవృత్తులకు మఱికొందఱు సుధీవరులు వ్యాఖ్యానముల నొనరించిరి. మహర్షికృతసూత్ర వార్తికభాష్యములకు వృత్తులరచించినవారియందును, వృత్తులకు వ్యాఖ్యానముల నొనరించిన వారియందును భట్టోజిదీక్షితుఁడు కడుప్రసిద్ధుఁడై యున్నవాఁడు. ఈయన పాండిత్యాతిశయ మనిర్వచనీయము. ఈతనిగ్రంథబోధకతాశక్తి నిరుపమానము. ఈమహానుభావుని నామునిత్రయముతో సమానునిగా లెక్కించవచ్చును. ఈతఁడు రచించినసిద్ధాంత కౌముదియనునది సుబోధకమై సుతిపాత్రమగుచుండును.

అద్వైతమతావలంబుఁడును, సారస్వత బ్రాహ్మణుఁడుననగు శ్రీకాళిదాసు క్రీస్తుపుట్టుటకుఁ బూర్వము 56వ సం

వత్సరమునందున్నవాఁడు. ఈకవి, రఘువంశ కుమారసంభవ, మేఘసందేశ, ఋతుసంహారములను కావ్యములను, శాకుంతల, విక్రమోర్వశీయ, మాళవికాగ్నిమిత్రములను నాటకములను మనోభిరామముగా రచించి రాజాదరణంబుగలిగి లోకప్రసిద్ధుఁడయ్యెను. ఈమహాకవి గొప్పగొప్ప పండితులచే మెచ్చుకొనఁబడినవాఁడు. ఈకవి రచించిననాటకములు, కావ్యములు, నవరసమిశ్రములై క్రమతమములై పాఠకులకు లోకజ్ఞానోపేతాభిరుచిఁ గలిగించుచుండును. ఈకవి యుపమాలంకారముల నుప్రయోగించుటయందుఁ గడుచతురిమ కలవాఁడు. ఇతఁడు చేసినగ్రంథములు, పైనఁదెలిపినవె కాక యింకనున్నవని కొందఱు చెప్పుదురు. కవులలోనికి నితఁడె యుత్తముఁడని చెప్పనొప్పు.

ఇతని తరువాతబ్రాహ్మణోత్తముండగు దత్తకునిఁ బుత్త్రుఁడగు మాఘమహాకవి శిశుపాలవధమహాకావ్యంబును రచించి దిగ్దిగంతంబున సద్యశమును సంపాదించెను. ఈశిశుపాలవధమహాకావ్యము 20 సర్గలుకలది. ఈకావ్యమందున భాగవతకథకలదు. ఈతనికవిత్వమతిపటువై నానాలంకారశోభితమై శ్రవణానందముఁ జేయుచుండును. ఈకావ్యమందున 9 సర్గలు చక్కఁగాఁ బఠించినవారికి సమస్తశబ్దములు తెలిసియుండునను టయె. కావ్యములన్నిఁటిలో నీకావ్యమె మిన్నయని రెన్నిరి.

ఇతని తరువాత శిష్టాచారకర్మఠుఁడును, శ్రీకంఠపదాంకితుఁడును, పదవాక్యప్రమాణజ్ఞుండును, నగుభవభూతి మహాణ

భాషించుచుందురు. ఇట్టియనర్ఘమగు నాదిభాషను మనమెక్కువగా నభివృద్ధిఁజేయ వలయును. సంస్కృతపండితులను సన్మానించుచుండవలెను. అటులఁజేసిన మనముగూడ నభివృద్ధికి రాఁగలము. మనకీర్తియుఁగూడ నాచంద్రార్కముగా నుండఁగలదు.

అమూల్యంబగు నీగీర్వాణంబును వృద్ధిఁజేసితాము విద్వాంసులై విద్యావంతుల గౌరవించి శాశ్వతంబగు సద్యశ మార్జించినవారు పూర్వులలోఁగలరు. వారిలో నిద్దఱిని జూపించుచున్నాను.

విక్రమార్క మహారాజు పరోపకారకుఁడై విద్వాంసుఁడై విచక్షణదక్షుఁడై సంస్కృతమాహాత్మ్యంబెఱింగి దానిని వృద్ధిఁజేయందలంచి ధన్వంతర్యాదినవకవీశ్వరులను దనయొక్క యాస్థానమందునిచికొని వారినిఁబోషణఁ జేయుచు విశేషసన్మాన మొనరించుచు వారిచే సరసగ్రంథములను రచింపఁజేసి యాగ్రంథములకుఁ దగినటుల బహూకరించి ధీవరులనామోద సాగరమగ్నులనుగాఁజేసి యితరులకుఁబ్రోత్సాహ మొనరించుచు ననేకభంగుల నీయాదిభాష నభివృద్ధిఁ జేసి శాశ్వతకీర్తిగడించెను.

అట్లనెభోజమహారాజును తనయొక్క యాస్థానమందు గొప్పపండితుల నుంచుకొని వారినిబోషించుచు సంస్కృతంబునఁ గవిత్వముఁజెప్పువాఁడు నాచే బహుమానముఁ బడయుఁగలఁడని ప్రకటించి యావిధమునన తనదగ్గఱకు దూర

దేశములనుండి పండితులువచ్చి సరసకవనంబుసెప్పిన వారివి మెచ్చుకొని విశేషముగా గౌరవించి ధనమిచ్చి నిజరాజధాని యగు ధారానగరమునందె వారిని నివాసము గలవారినిగా నొనరించుచుండెడివాఁడు. ఇట్టిరాజు చేయుటవలనఁ గడజాతి వాఁడును సంస్కృతభాషను గవనముఁజెప్పఁ గలవాఁడయ్యె ను.ఆసమయమున నీదేవభాష దేశభాషగా మూతినదని చె ప్పవచ్చు. ఈవిధముగాఁ దనరాజ్యమంతయు నుండుట వలన మనమున నానందమందు చుండెను. తాను విద్యావంతుఁడ గుటవలన సరస్వతీకంఠాభరణమను గొప్పయలంకారగ్రంథ మును,రామాయణచంపువును రచించి గీర్వాణము నభివృద్ధిఁ జేయుచు లోకసంస్తవనీయుఁ డాయెను.

చూచితిరా! ఆవిక్రమార్క మహారాజు ధన్వంత ర్యాది కవీశ్వరులను గౌరవించుటవలనని కదా లోకోపకార కారకగ్రంథములు బయలు వెడలినవి.అవి వెడలుటవలననె కదా యామహారాజుకీర్తి దిగంతముల వ్యాపించఁగలిగెను. మఱి యు భోజమహారాజు పండితులగౌరవించి వారిచే గ్రంథముల రచింపఁజేయుటయె కాక తానొకగొప్పయలంకార గ్రంథ మును, సాద్యపద్యగద్య చంపువును రచించుటవలనని కదా యామహారాజు నిప్పటికి జనులు కీర్తించుచున్నారు. కాఁబట్టి మనము సదసద్విమర్శనసాధన భూతంబును, యోగవేదాంత వైద్యవిద్యాద్యంబును, నగుసంస్కృతసాహిత్యమందుసా హిత్యమును సంపాదించి పండితప్రకాండుల సత్కరించుచు న

శకము 730 వ ప్రాంతమునఁగలడు. ఈతఁడు మహాకవియై మాలతీమాధవము, మహావీరచరితము, ఉత్తరరామచరితము లను మూడునాటకములను రచించెను. అందున నుత్తరరామ చరితము కడుసొగసని కోవిదు లనెదరు. ఈమహాకవి రచించిన నాటకములన్నియు నీతియుతములై శ్రోత్రపేయములై తన రారుచుండును.

ఇతనితరువాత మురారియను మహాకవి యనర్ఘరాఘవమనుపేరిట నొకనాటకమును రచించెను. ఈనాటకము, శబ్దశాస్త్రనిపుణులకును, నిఘంట్వాది పరిశోధకులకును, గ్రాహ్యమగునదిగానుండి శ్రీరామచరితోపేతమై నయయుతమై చదువరుల కింపునింపుచుండును.

ఇతని తరువాత బహుకాలమునకు మల్లినాథుఁడను మహాపండితుఁడు కోలచలవంశమునందు జనించిచతుష్షష్టికలావిశారదుఁడై పంచకావ్యంబులకును, శ్రీహర్షకృతనైషధ మహాకావ్యంబునకును, మఱియుఁగొన్ని నాటకములకుఁ గించిద్‌జ్ఞబోధకంబగు సులభశైలిని వ్యాఖ్యానముల రచించి కవిభావములఁ జక్కఁగాఁదెలియఁ బఱచుచు "మహామహోపాధ్యాయ" బిరుదమును విద్వాంసులచేఁగొని సంస్కృతవాఙ్మయవిమర్శకులకెల్ల వంద నీయుఁడై వన్నెకెక్కెను.

హూణశకము 1550 వ సంవత్సరమున విశ్వవిద్యాజియగు రంగరాజ మఖి కప్పయ్యదీక్షితుఁడను సుధీవరుఁడుద్భవమంది దురాచారముల నాశన మొనరించుచు నద్వైతమత

రతుఁడై శివభక్తశిఖామణియై నిరుపమాన పాండితుఁడై వివిధ శాస్త్రగ్రంథములను రచించి ప్రసిద్ధికెక్కెను. అందుఁ గొన్నిగ్రంథముల పేరుల నుదాహరించెదను. శివకర్ణామృతము, బ్రహ్మతర్కస్తవము, వరదరాజస్తవము, సిద్ధాంతలేశసంగ్రహము, విధిరసాయనసుఖోపజీవిని, వృత్తివార్త్తికము, భారత తాత్పర్యసంగ్రహము. శబ్దప్రకాశము, చిత్రమీమాంస, కువలయానందము, రసికజనరంజని, మొదలగునవి. ఆగ్రంథసమూహమున నందుకువలయానందము ప్రస్తుతమెక్కువగా నాలంకారికులకుపకార మొనర్చుచున్నది. రసికజనరంజని దీని టీకయని తెలిసికొనుఁడు.

ఇంకను నీసంస్కృతంబునఁ గవులనేకులు సుప్రసిద్ధులు కలరు. వారు రచించిన గ్రంథసముదాయమును గలదు. కాని గ్రంథవిస్తరభీతిచే వానిని విడిచిపెట్టితిని.

ఈసంస్కృతమున షట్శాస్త్రములును గలవు. ఈసంస్కృతగ్రంథముల వలననే మనపూర్వులాకాశవిమానములను, అణిమాద్యష్టాంగ సిద్ధులను, దూరదృష్టి మొదలగు వానిని గనిపెట్టిరి. మఱియుఁ బరకాయప్రవేశాదుల నొనరించిరి. వేయేల? సమస్తకార్యము లీసంస్కృతగ్రంథసముదాయము వలననె నెఱవేర్చుచుండిరి. భూగోళఖగోళ విషయముల విశదీకరించునది యిదియె. జగమునంతె వ్యాపించియుండునదియు నిదియె. ఇదియె మనకాధారము. ఈమాతృభాషయే యితర భాషలకన్నిటికి మూలము. ఈభాషనె దేవతలుకూడ సం

వా రాజుతో "వల్లె" యని యింటికిఁ జనెను. అటుపిమ్మటఁ
-దనకిష్టుఁడును, సతీర్థుఁడును, సంస్కృతద్రావిడ కర్ణాటభాషా
పండితుఁడునునగు నారాయణభట్టుచే నాంధ్రభాషకు సం
బంధముకలిగిన కన్నడమునం దక్కడక్కడ ఛందోవిషయ
మున సాహాయ్యమందుచు నదివఱకుఁ గక్కిబిక్కిరిగానున్న
యాంధ్రమును సంస్కరించుచుఁ బద్య గద్య యుక్తముగా
నూతనముగా నారాజనరేంద్రునిఁ గృతిపతినిఁజేసి వ్యాస
రచితభారత మాంధ్రీకరించ మొదలిడెను.క్రమముగానాతఁ
డాభారతము నందాదిసభారణ్యపర్వములను రచించెను. అం
తటనానన్నయభట్టు తనయభీష్టమును దుదివఱకుఁ గొన
సాఁగనీయని దైవవశమున విధివశుఁ డాయెను. ఈతనికవ
నము, రెండువంతులు సాంస్కృతికపదములను, నొకవంతు
తెలుఁగుపదములును,గలిగి బహుసరసముగా ననేకాలంకారశో
భితమై దూరాన్వయములు లేక యొప్పుచుండును.మన తెలుఁ
గుబాసలో నితఁడె మొదటికవి.ఈనన్నయభట్టాదికవికాఁ
డని కొందఱనెదరు.కాని ఈతనికిఁబూర్వమున నొకపుస్తకమై
న నాంధ్ర[illegible]నఁ గనుపడకపోవుటవలన వారు చెప్పునది వి
శ్వసనీయ[illegible]కాదు.ఇప్పుడిప్పుడుకొన్ని పాత్రముల బయలుదేఱఁ
దీసి యవి నన్నయకుఁబూర్వములె యని వాదుచున్నారు.కాని
యీపాత్రములన్నియు నారయ నిటీవలివె యగుచున్నవి.కాన
నన్నయ యాదికవియని చెప్పనొప్పు. ఈయాంధ్రకవితా
పితి, యాంధ్రశబ్దచింతామణియను లక్షణగ్రంథమొకదాని

ని రచించెనని కొందఱు ధీవరులనెదరు. కాని యది చింత్యము. ఈ మహాకవి బుద్ధియందు బృహస్పతితో సమానుఁడు. నిగర్వి, పరోపకారి, కృతజ్ఞుఁడునై యున్నవాఁడు. ఈకవి యాంధ్రమును సలక్షణముగా నొనరించుటవలన విద్వాంసులచే "వాగనుశాసనుఁ"డని బిరుదమునందెను. కొందఱితనిని నియోగియనెదరు. కాని వైదికుఁడని తెలిసికొనుఁడు.

ఈకవికిఁ దరువాత హూణశకము 12వ శతాబ్దమందునఁ దిక్కనయనుమహాకవి కొమ్మనపుత్త్రుఁడై యుభయకవిమిత్త్రుఁడై నియోగిశిఖామణియై ప్రసిద్ధిగాంచుచుండెను. అంతనొకసమయమునన దివఱకు నన్నయచేఁ గొంతవఱకు రచింపఁబడిమూలఁబడియున్న భారతమును గాంచెను. అంతట నాభారతమును బూరితిఁ జేయవలయునని తనకు బుద్ధిపొడమెను. అటుతరువాత హరిహరనాథునిఁ గృతినేతగా నొనరించి విరాటపర్వాది పంచదశపర్వములను, బహుశ్రద్ధతో సరసముగా నాంధ్రీకరించి వానినిఁ బూర్తిఁ జేసెను. ఈకవి, యీభారతమును బూరితిఁ జేయకమున్నె మనుమ భూపాలునిఁ గృతినాయకునిగా నొనరించి నిర్వచనోత్తర రామాయణమును రచించెను. మఱియుఁ గవివాగ్బంధనమను గ్రంథమును రచించెను. ఈతనికవిత్వము మూడుపాళ్ళు తెలుఁగుపదములును, నొకపాలు సంస్కృతపదములును కలిగి ద్రాక్షాపాకమై దీర్ఘసమాసములులేనిదై నానాలంకారశోభితమై సరళమై మనోజ్ఞముగా నుండును. ఎట్టిపట్టుల నెట్టిపదములఁ బెట్టి యారసముట్టిపడునట్లుఁ జేయవలయునో యావి

ద్గ్రంథముల రచించి సద్యశమార్జించుట కెక్కువగాఁ బ్రయ
త్నింతము.

ఆ. వె. ఎల్లభాషలకును♦దల్లి యిల్ల యినట్టి
సంస్కృతంబు మనము♦చదువవలయుఁ
జదివి దానిమహిమఁ♦జాటించవలయును
జాటి దాని వృద్ధి♦సలుపవలయు.

ఆంధ్ర భాష.

మన తెలుఁగు బాస నెయాంధ్రభాషనియనెదరు.

మన తెలుఁగు బాసకీయాంధ్రసంజ్ఞ యెటులఁ గలి గినదన మగధదేశమును బరిపాలించు, ఆంధ్రనామక ప్రభువు మనపూర్వులు నివశించుదేశమును జయించి పరిపాలించుటంబట్టి మనదేశమునకును, మనబాసకు నాంధ్రసంజ్ఞ కలిగినది. అప్పటినుండి యిప్పటివరకు మనదేశమాంధ్రదేశమనియు, మనబాసనాంధ్రభాషయనియు వ్యవహరించుచున్నారు.

ఈభాష స్వతంత్రభాష కాదు. ఈభాష సంస్కృతము, ప్రాకృతము, ద్రావిడము, కర్నాటమను నాలుగుబాసలతోఁ గూడికొనియున్నది. సంస్కృత ప్రాకృతభవపదములు తప్ప ద్రావిడ కర్ణాటపదములన్నిఁటిని దేశ్యములని మనవారు వాడుచున్నారు. మనదేశమునకు వేగియను నామాంతరము క

లకుగాని భాషకుఁగానరాదు. మనదేశమునందు మొదట కొంతకాలమువరకు సంస్కృతద్రావిడకర్ణాటభాషలు మిక్కిలి ప్రచారము కలవియై యున్నవి. ఆభాషలయందున లెక్కలేని కబ్బములు బయలువెడలినవి. గొప్పగొప్ప పండితులు న్నారు. కాని మన తెలుఁగుబాస మిక్కిలి ప్రచారములేక పోవుటయేకాక దానియందొకశాస్త్రమైనను బయలువెడలక నియమరహితమై సంకరభాషయై యుండెను. దానినె జనులు మాటలాడుకొనుచుండిరి.

ఇట్టితరుణమున నాపస్తంబసూత్రుఁడును, ముద్గలగోత్రజాతుఁడును, వైదికశిఖామణియునగు నన్నయభట్టు జనించి యదివఱకభివృద్ధిదశలోనున్న సంస్కృత పంచకావ్యంబులను, నాటకంబులను, వ్యాకరణశాస్త్రంబును, ఛందశ్శాస్త్రంబును జక్కఁగాఁబఠించి పిమ్మట ద్రావిడభాషను బ్రాకృతభాషను బాగుగాఁజదివి విద్వాంసుఁడై లోకజ్ఞానముల వరించుకొనుచు నెగడుచుండెను. ఇటుల నెగడుచుండు నన్నయభట్టును 111-సంవత్సరమున రాజ్యముసుఖముగాఁబరిపాలించు రాజరాజనరేంద్రుఁడు తనయాస్థానమునకుఁ బిలిపించుకొని సగౌరవముగానిటులఁబల్కెను. "పండితవరా! నేనుభారతంబును వినుటకెక్కువయిష్టపడుచున్నాను. కాన నీవు సంస్కృతమునందుండు భారతమును సలక్షణముగా నాంధ్రీకరించి నన్నుఁ గృతార్థుఁ జేయు"మని ప్రార్థించెను. అంతనన్నయభట్టు తానదివఱకె సంస్కృత ద్రావిడకర్ణాటభాషాపండితుఁడై నందువలన నాము

ప్రయమీమహాకవికిఁ దెలిసినట్లింకొకరికిఁ దెలియదు. కాఁబట్టియే యీకవి మహాపండితులచేఁ "గవి బ్రహ్మ"యని గౌరవలాంఛనము నందఁగలిగెను. ఈకవి నియోగియైనను వేదాధ్యయనసంపన్నుఁడయి యజ్ఞమొనరించిన వాఁడు. ఈకవి, సమకాలికుఁడగు కేతనచే దశకుమారచరితమును గృతినందెను. ఈమహాకవివలన భారతము సంపూర్ణముగ నాంధ్రీకృతమయ్యెను. కాని కొలఁదికాలమైన తరువాత నాదికవిచే రచింపఁబడిన భారతారణ్య పర్వమునఁ గొంతశిథిలమైపోయినది. అందువలనఁబూర్తి కాలేదు.

ఈతిక్కనకుఁ దరువాత హూ॥ శ॥ 14వ శతాబ్దమందున 'నెఱ్ఱాప్రగ్గడ' యను మహాకవి శిథిలమైన యాయరణ్యపర్వశేషమును నన్నయకృతముగానె పూర్తిఁ జేసెను. ఈకవి నియోగి, ఈతనితల్లి పోతమ్మ, తండ్రి సూరన్న, ఈతనిది శ్రీవత్సనగోత్రము, ఇతఁడు సంస్కృతాంధ్ర పండితుఁడు. ఈతని కవిత్వము నన్నయతిక్కనల కవనముపలెనుండును. ఈతఁడు శివభక్తుఁడగుటవలన శంభుదాసుఁడనియుఁ, బ్రబంధశైలిని భారతమున నరణ్యపర్వశేషమును బూర్తిఁజేసెను. కానఁబ్రబంధపరమేశ్వరుఁడనియు నామాంతరములు కలవాఁడు. ఈకవి, హరివంశము, రామా[illegible], నృసింహపురాణమును నాంధ్రీకరించెను. ఈము[illegible]నృసింహపురాణ మహోబలస్వామికంకితముసేసియున్నవాఁడు. శ్రీమదాంధ్రభారతమీపైమువ్వురు రచించుటంబట్టి వీరికిఁ గవిత్రయమని పేరిడిరి. వీరి

యాంధ్రీకరణము. "మక్కికిమక్కి" గా లేదు. కాని చక్కఁగా సంస్కృతభారతాను సారముగానున్నది. మనకీముప్పురాయాంధ్రభాషయందుఁ బ్రబలప్రామాణికులు. వీరి ప్రయోగములె మనకు శరణ్యములు. మన తెలుఁగు బాసలోనికి భారతమె మొదటి పాత్రము. ఈభారతముతో సమానమగు గ్రంథమింతవఱకును బుట్టలేదు. సద్గుణనికరోపేతంబగు నీకవిత్రియంబును, సులక్షణలక్షితంబగు నీభారతంబును, నటులుంచి యీయాంధ్రభాషయందున నుండుముఖ్యకవులను గైకొని యింకను దెలుఁగును గుఱించి తెలిసి కొందము.

ఈపదునాలుగవ శతాబ్దమందె హుళక్కిభాస్కరమహాకవియుండెను. అతఁడు వాల్మీకి కృతరామాయణమును దెనిఁగించెను. ఈతఁడీరామాయణమందున నారణ్యకాండమును యుద్ధకాండములోఁ గొంతభాగమును, మాత్రమురచించెను. తక్కినభాగములో బాల, కిష్కింధా, సుందరకాండములను దత్పుత్రుఁడగు మల్లికార్జునభట్టును, అయోధ్యాకాండమును శిష్యుఁడగు కుమారరుద్రదేవుఁడును, యుద్ధకాండములోని తుదిభాగమును నతనిమిత్రుఁడగు నయ్యలార్యుఁడును వ్రాసిరి. ఈముప్పురు, తామురచించినను మొదటఁ బ్రారంభించి కొంతవఱకుఁజేసిన యాహుళక్కిభాస్కరునె గ్రంథకర్తగానేర్పాటుఁజేసిరి. కాఁబట్టియె దానికి భాస్కరరామాయణమని పేరు వచ్చినది. ఈతనికవిత్వమతి పటువై యానందమునింపుచుండును.

ఈ 14వ శతాబ్దమందే భారద్వాజసగోత్రజుఁడును, నాపస్తంబసూత్రుఁడును, మారయ్యపుత్త్రుఁడును నగు శ్రీనాథుఁడు మహాకవియై మరుత్తరాజ చరిత్రము, పండితారాధ్యచరిత్రము, శాలివాహన సప్తశతి, నైషధము, భీమపురాణము కాశీఖండము, వీథినాటకము, హరవిలాసము, పల్నాటివీరచరిత్రమను ద్విపదకావ్యమును మున్నగు గ్రంథములను రచించి యాంధ్రభాషా పోషితుఁడాయెను. ఈకవి కవిత్వము నిర్దుష్టమై సంస్కృతపద వ్యాప్తమై దీర్ఘసమాసములు కలదై యనేకాలంకారరమణీయమై రమ్యముగానుండును.

ఈకవికి సమకాలికుఁడును, బావమఱఁదియునగు బమ్మెర పోతన కౌండిన్యగోత్రజ కేతనపుత్త్రుఁడై మహాకవియై యుండెను. ఈకవి సంస్కృతభాగవతమును దెనిఁగించెను. ఈతనికవనము శబ్దాలంకార విరాజితమై పదలాలిత్యము కలదియై భక్తిరస ప్రధానమై యొప్పుచుండును. ఇతఁడు భగవంతునియందవ్యాజ భక్తి కలవాఁడు. ఈకవి వీరభద్రవిజయమను మఱియొక గ్రంథమును రచించెను. ఈకవి తానురచించిన గ్రంథమును శ్రీరామస్వామికంకితముఁ జేసెను. ఈభాగవతమునఁ గారణాంతరమునఁ గొన్ని భాగములుత్సన్నములై పోయెను. ఆభాగములను గంగన, సింగన, నారయ, యనువారలు పూరితిఁ జేసిరి. ఈభాగవత గ్రంథము నందక్కడక్కడ రేఫశకటరేఫములకుఁ బ్రాసాదులు చెల్లించుటవలనఁ బూర్వలాక్షణికులు దీనిని లక్షణగ్రంథముగాఁ బరిగణించరైరి.

ఇతనికిఁ దరువాత 15వ శతాబ్దమందున చొక్కన కుమారుఁడును, నియోగిబ్రాహ్మణుఁడును నగునల్లసాని పెద్దన శ్రీకృష్ణదేవరాయాస్థాన ప్రధానపండితుఁడై హరికథాసారము, స్వారోచిషమను చరిత్రములను రచించెను. ఈకవి రచించినవానిలోనికి మనుచరితమె మిక్కిలివన్నెకెక్కినది. ఈతనికిఁబూర్వమం దున్నకవులు సంస్కృతగ్రంథముల నాంధ్రీకరించుటయె కాని విపులీకరణముగా నొక గ్రంథమైననురచించియుండలేదు. కాని యితఁడు మార్కండేయ పురాణమునందికథను గైకొని పెంచి మనుచరిత్రప్రబంధమును రచించెను. కాఁబట్టియె యాంధ్రకవితాపితామహుఁడను బిరుదమునందెను. ఈకవి కవనము శ్రోత్రపేయమై శృంగారాది రససమన్వితమై యుండును.

ఇతనికి సమకాలికుఁడగు పింగళిసూరన యుభయభాషాకోవిదచూడామణియై రాఘవపాండవీయమును, కళాపూర్ణోదయమును, గరుడపురాణమును, ప్రభావతీ ప్రద్యుమ్నమునింకనుగొన్ని గ్రంథముల రచించెను. ఈతనిరాఘవపాండవీయము శ్లేషకావ్యమైనను క్లిష్టాన్వయములు లేక సులభశైలిలో బహుసరసముగా నుండును.

ఈకవికించుమించు సమకాలికుఁడగు రామరాజభూషణుఁడు వసుచరిత్రయను శ్లేషకావ్యమును మనుచరిత్ర ననుకరించి తిరుమలదేవరాయలను కృతినాయకునిగా నొనరించి రచించెను. ఈతని కవనము గాంభీర్యము కలదియై యమకా

ష్యాలంకారభూషితమైకల్పనాచమత్కారము కలదియై యొప్పు చుండును.

ఇతనితరువాత 17వ శతాబ్దమందున గంగనసుతుఁ డును, నియోగిబ్రాహ్మణుఁడును నగుకూచిమంచి తిమ్మకవి రాజశేఖరచరిత్రమును, కలభల్లాణచరిత్రము, రుక్మిణీపరిణయ ము సింహాచలమాహాత్మ్యంబును, సర్వలక్షణ సారసంగ్ర హంబును, *నీలాసుందరీ పరిణయము,* అచ్చతెనుఁగు రా మాయణము,(* ఈ రెండును శుద్ధాంధ్రములు) సారంగధరచ రిత్రము, సాగర సంగమాహాత్మ్యంబును, సర్పపురమాహా త్మ్యంబును, రసికజనమనోభిరామమును శివలీలావిలాసము మొదలగు గ్రంథములను రచించెను. అంతఁదానభినవవాగ నుశాసనుఁడని బిరుదమునందెను. ఉభయభాషలయందీతనికవ నము మృదుమధురశైలిలోనుండి వినువారికిని, జదువువారికిని నానందముఁ గూర్చుచుండును.

ఇతనితరువాత 18వ శతాబ్దమందున్న నృసింహాచా ర్యతనూభవుండును, నైధ్రువకాశ్యపాన్వయుండును నగు మండభూషి వేంకటాచార్యులు సంస్కృతాంధ్రభాషలయంద సమానపండితుఁడై నూజివీడుసంస్థాన పండితుఁడుగా బహు కాలముండెను. ఈతఁడు శతావధానాష్టావధానవిధానములం దుఁగడు నేర్పరి. ఇతఁడు నాలుగాశ్వాసములు గల భరతాభ్యుద యకావ్యమొకటి రచించెను. ఈతనికవనము సలక్షణమై

మనోజ్ఞముగానుండెను. ఈతఁడభినవ "పండితరాయ"యని బిరుదమునంది యున్నవాఁడు.

ఇతనితరువాత వైదికబ్రాహ్మణుఁడును, లక్ష్మీపురగ్రామవాసియునగు గోపీనాథము వేంకటకవి వేంకటగిరిసంస్థానమందాస్థానకవి వరుఁడై వాల్మీకి రచితరామాయణమును, మాఘకవికృత శిశుపాలవధ మహాకావ్యంబును, బ్రహ్మకైవర్తపురాణస్థ కృష్ణజన్మఖండమును, భగవద్గీతను నాంధ్రీకరించెను. అంతట నాసంస్థానాధీశు లీతనికవనమునకు మెచ్చియగ్రహారమొసంగిరి. ఈతనికవనము పండితపామరబోధకంబగు మనోహరశైలి కలదై లలితముగా నుండును.

ఈ తెలుఁగు బాసయందు సుప్రసిద్ధకవులింకను చాలమంది కలరు. కానిగ్రంథవిస్తరభీతిచే వారినివిడిచిపెట్టి వ్రాసితిని.

మనపూర్వకవులకుఁ బద్యకవనమందున్నంత ప్రేమ గద్యకవనమందుఁ గన్పడదు. కాని యిటీవలబాలవ్యాకరణప్రణేతయగు పరవస్తుచిన్నయసూరి మనోహరశైలిని వచనరచనఁజేసెను. ఈతనినీతిచంద్రిక కడుసొగసుగా నుండును. ఇతనిబాలవ్యాకరణమాధునికకవులకుఁ గొందఱ కుపకారమొనర్చుచున్నది. ఈచిన్నయసూరిని వచనరచన చతురుఁడని పలుకనగు.

ఇటుల హృద్యంబగునీ తెనుఁగుబాసను మనమెక్కువగా గౌరవించవలెను. మనమాతృభాష యెప్పుడభివృద్ధిబొం

దునో యప్పుడె మనమభివృద్ధికి రాఁగలము. రాజకీయభాషల మనమభ్యసించు చుండినను మనభాషవిడనాడక యభిమాన ముగా దానియందుండవలెను. దానిని బూజించుట మనతల్లి నిఁబూజించుటయె యనినమ్ముఁడు. మనము మొదట తెలుఁగు పండితులను గౌరవించవలెను. వారిచే గ్రంథములఁ జేయించ వలెను. అటుల మనబాసనభివృద్ధిఁజేయ సమకట్టిన మనముఁ గూడ విద్వాంసులము కాఁగలము.అంతట గ్రంథములరచించి కీర్తివంతులము కాఁగలము.

ఇటులవృద్ధిఁజేసి కీర్తిఁజెందిన వారలలో నొకనిని జెప్పెద.

క్రీ. శ. 11 వ శతాబ్దమున రాజరాజనరేంద్రుని వేఁడికోలుమీఁద నన్నయచే సృజింపఁబడిన యాంధ్రకవి తను 15 వ శతాబ్దమందున్న కృష్ణదేవరాయలుచేకొని తన యాస్థానమందున్న కవులచేఁ బోషణఁజేయించుచు రమా రమి నూటికంటె నధికముగా గ్రంథములరచింపఁజేసి యా గ్రంథకర్తలను సత్కరించుచుండెను. అటుపై నాశ్రీకృష్ణ దేవరాయలు విద్వాంసుఁడై యాముక్తమాల్యదయను గ్రం థరాజమును రచించెను.తదుపరి కీర్తనీయుఁడాయెను.

చూచితిరా? ఆకృష్ణదేవరాయలు తాను మహారాజు నని యీ తెలుఁగుబాసను నిర్లక్ష్యముచేయక చేరఁదీసి యాంధ్రపండితుల నెక్కువగా గౌరవించుచుండెను. అందు వలననెకదా యనర్ఘంబులగు నూఱుగ్రంథములు బయలు

వెడలినవి. దానసనేకదా తెలుఁగుబాసకదియె వర్ధమానదశ యని వాకొనుచుండిరి. మఱియు నామహారాజాముక్తమాల్యదయను గ్రంథరత్నమునురచించి బైలుదేఱఁదీయుటవలనసే కదా యితరులకుఁగూడ నాంధ్రగ్రంథములం దభిరుచికల్గుచున్నది. ఇటులనసేకవిధములఁ దెలుఁగునభివృద్ధిఁజేయుటవలననెకదా యాకృష్ణదేవరాయలను గీర్తించుచున్నారు. కాన మనమందఱము మనమాతృభాషయగు తెలుఁగునందభిమానముకలిగి యుండవలెను. మనమాంధ్రమును జక్కఁగాఁ జదివి విద్వాంసులముకావలయును. అటుతరువాత నిస్సారమగు గ్రామ్యభాషను గ్రంథములరచించక హృదయంగమమగు గ్రాంథికభాషయందె మంచికబ్బముల రచించి యాంధ్రలోకసన్నుతికిఁ బాత్రులమగుటకుఁ బ్రయత్నింతము.

క. ఆయాదేశమువారికి
నాయాదేశంబుభాషనమరినకావ్యం
బాయతపురుషార్థంబులఁ
బాయక సమకూర్చు దేవభాషయుఁ బోలెన్.

(అప్పకవీయము.)

ఓం తత్సత్

శ్రీ చిలుకుల అప్పయ్యశాస్త్రి ప్రణీతంబగు
బాలనీతియను గ్రంథము సమాప్తము.

శ్రీ. శ్రీ. శ్రీ.

10406